సూర్య 19వ వసంతంలోకి ...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com
ఆదివారం | 23 నవంబర్ 2025 | హైదరాబాద్
సంపుటి 19 | సంచిక 33
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


☞ APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, మార్గశిర మాసం శుక్ల పక్షం తదియ సా.4.32, మూల సా.5.44, వర్జ్యం మ.3.59 నుంచి 5.44 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.3.54 నుంచి 4.40 వరకు

## ప్రపంచ అభివృద్ధిపై
# పునరాలోచన అవశ్యం

● జీ20 సమావేశాల్లో ప్రధాని మోడీ ● గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపోజిటరీ ఏర్పాటుకు జీ20లో పిలుపు ● మూడు కీలక ప్రతిపాదలను వివరించిన మోడీ ● భారతీయ సాంప్రదాయ విలువలు సుస్థిర అభివృద్ధికి మార్గం ● మాదక ద్రవ్య- ఉగ్రవాద ఆర్థిక వ్యవస్థను బలహీనపర్చాలి'



6 లో

ప్రపంచ అభివృద్ధి పారామితులపై పునరాలోచన అవసరమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రధాని మోదీ ముఖ్యంగా మూడు చొరవలను ప్రతిపాదించారు. డ్రగ్స్ ముఠాలను కట్టడి చేయడానికి, అంతర్జాతీయ ఆరోగ్య ప్రతిస్పందన బృందం, గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపోజిటరీ ఏర్పాటుకు జీ20లోని సభ్య దేశాలు చొరవ తీసుకోవాలని కోరారు. దక్షిణాఫ్రికాలోని జొహన్నెస్ బర్గ్‌లో జరుగుతున్న జీ20 శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్న ప్రధాని ప్రసంగిస్తూ ఈ మేరకు మాట్లాడారు.

## గడీలను కూల్చుతాని
# అందె శ్రీ నిరూపించారు

● తెలంగాణలో ప్రజా పాలన రావాలని గద్దర్, అందె శ్రీ కోరుకున్నారు ● అలాంటి అందె శ్రీపైనా కొందరు కుట్ర చేశారు ● అందె శ్రీ కుటుంబాన్ని ఆదుకోవడం నా బాధ్యత ● రవీంద్రభారతిలో అందే శ్రీ సంస్మరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి


2 లో

తెలంగాణలో ప్రజా పాలన రావాలని, గడీలను కూల్చుతాని అందె శ్రీ నిరూపించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గద్దర్, అందె శ్రీ కోరుకున్న పాలనను తీసుకువస్తామన్నారు. అందె శ్రీపైనా కొందరు కుట్ర చేశారని సీఎం మండిపడ్డారు. అందెశ్రీ కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు.రవీంద్రభారతిలో అందే శ్రీ సంస్మరణ సభలో ముఖ్య అతిథిగా హాజరై సీఎం రేవంత్ రెడ్డి శనివారం నాడు ప్రసంగించారు.

## స్థానిక ఎన్నికలకు
# ఎస్ఈసీ సన్నద్ధం



2 లో

# 'గంఛా'తో ప్రధాని మోడీ రాజకీయం

● 'టవల్' రాజకీయంతో బీహారీల మనసులు గెల్చుకున్న ప్రధాని ● దేశ రాజకీయాలలో - గంఛాతో గ్రాఫ్ అప్ చేసుకున్న మోడీ ● ఇప్పుడు దేశ మంతటా ఫ్యాషన్‌గా మారుతున్న గంఛా

6 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## దమ్ముంటే ఆధారాలతో
# నిరూపించు

● లేదంటే క్షమాపణ చెప్పు ● మీ ఫ్రీహోల్డ్ జీవోల వెనుకున్న 'రూ. లక్షల కోట్ల మతలబు' ఏంటి...? ● 9292 ఎకరాల ఇండస్ట్రియల్ పార్కుల్లో... పరిశ్రమలకు ప్లాటింగ్ చేసింది 4740 ఎకరాలే ● రాష్ట్రానికి కొత్తగా పెట్టుబడులు రావద్దనేదే మీ అజెండా... అర్థమవుతుంది ● హరీష్ రావు 'అవాస్తవాల'పై మంత్రి శ్రీధర్ బాబు


3 లో

'ఆరోపణలు చేయడం, అబద్ధాలు ప్రచారం చేయడం బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య' అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మండిపడ్డారు. తిమ్మిని బమ్మిని చేయడంలో వారిని మించిన వారు మరొకరు లేరని మరోసారి నిరూపించుకున్నారంటూ శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఎద్దేశా చేశారు. వారు పదేపదే ప్రస్తావిస్తున్న రూ.5 లక్షల కోట్ల స్కాం ఆరోపణ పూర్తిగా నిరాధారం, అవాస్తవమని మరోసారి స్పష్టం చేశారు.

## డీజీపీ ఎదుట లొంగిపోయిన
# మావోయిస్టులు



2 లో

● 35 మందిలో 25 మంది మహిళా మావోయిస్టులు ● మావోయిస్టుల నుంచి భారీగా ఆయుధాలు స్వాధీనం ● 303 రైఫిల్స్, జీ-3 రైఫిల్స్, ఎకే 47లు, ఎస్ఎల్ఆర్, భారీగా బుల్లెట్స్ స్వాధీనం ● లొంగిపోయిన మావోయిస్టులను స్వాగతిస్తున్నాం ● డిజిపి శివధర్ రెడ్డి

## అందె శ్రీ పాటలు
# స్ఫూర్తిదాయకం

● ప్రభుత్వం ఆయనకు సముచిత గౌరవాన్ని ఇచింది ● ఆయన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చడం ● రచించిన జయ జయ హే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించాం ● మంత్రి పొన్నం ప్రభాకర్


2 లో

ప్రముఖ రచయిత అందేశ్రీ పాటలు స్ఫూర్తిదాయకం అని,ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం వారి స్మారక స్తూపాన్ని హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రిగా వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం అని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. రవీంద్ర భారతిలో ప్రముఖ అందే శ్రీ సంతాప సభలో మంత్రి పొన్నం మాట్లాడారు.

## అంతా ఇంతే!




ఐ బొమ్మ రవి మనకే సినిమా చూపిస్తున్నాడు సార్

# బీసీలకు పచ్చి దగా

● జీవో నెం.46ను వెంటనే విరమించుకోవాలి ● 50 శాతం సీలింగ్‌తో ఎన్నికలు నిర్వహించాలనుకోవడం మోసం ● హైకోర్ట్ వాదనలు వినిపించడానికి గడువు ఉన్నప్పటికి ఆ దిశగా నిబద్ధతతో చర్యలకు ఉపక్రమిందాలసిన ప్రభుత్వం ముందుగానే చేతులు ఎత్తేసింది ● క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకోవడం ప్రభుత్వ బీసీ వ్యతిరేక చర్యలకు నిదర్శనం ● తెలంగాణ బీసీ జేఏసీ ఛైర్మన్, ఎంపీ ఆర్. కృష్ణయ్య


7 లో

# ఏ-1గా కేటీఆర్

### ఫార్ములా - ఈ కార్ రేసులో ఏసీబీ తుది నివేదిక


2 లో

ఫార్ములా-ఈ కారు రేస్ కేసులో అవినీతి నిరోధక శాఖ తుది నివేదిక ప్రభుత్వానికి సమర్పించింది. 2025 సెప్టెంబర్ 9న ప్రభుత్వానికి తొలి నివేదిక ఏసీబీ పంపింది. . 2024 డిసెంబర్ 19న నమోద్కైన ఫార్ములా-ఈ కార్ రేస్ కేసుపై నివేదిక ఇచ్చింది. ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డి, ఏ4, ఏ5గా ఎఫ్.ఈ.ఓ ప్రతినిధులును చేర్చింది. తుది నివేదికలో కీలక అంశాలను ఏసీబీ అధికారులు ప్రస్తావించారు. ఫార్ములా ఈ-రేస్ నిర్వహించాలన్నది కేటీఆర్ సొంత నిర్ణయమని, ప్రభుత్వ అనుమతులు లేకుండానే రేస్ నిర్వహించారనింది.

# మళ్లీ ఆట మొదలయ్యింది


7 లో

● తెరపైకి దానం, కడియం కేసులు ● స్పీకర్ గడ్డం ప్రసాద్ మరోసారి జారీ చేసిన నోటీసులు ● నవంబర్ 23వ తేదీలోపు అఫిడవిట్ రూపంలో సమాధానం ఇవ్వాలని ఆదేశం

తెలంగాణ రాజకీయాల్లో ఫిరాయింపు ఆరోపణలు, అనర్హత నోటీసులు, ఉపఎన్నికల ఊసులు.. ఇవన్నీ కలిసి రాజకీయాన్ని మరింత వేడిక్కించాయి. ముఖ్యంగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ , స్టేషన్ గణపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మీద వచ్చిన తాజా పరిణామాలు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి.

## ఘనంగా ముగిసిన తొలి దశ
# తెలంగాణ-నార్త్ ఈస్ట్ కనెక్ట్

● ముఖ్య అతిథిగా పాల్గొన్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ● తొలి దశ విజయంగా మార్చడంలో ప్రతి ఒక్కరు కృషి చేశారని ప్రశంస


3 లో

తెలంగాణ-నార్త్ ఈస్ట్ కనెక్ట్ అనే ఒక ప్రత్యేకమైన సాంకేతిక-సాంస్కృతిక ఉత్సవం తొలి దశ శనివారం హైటెక్స్‌లో ఉత్సాహంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మహాజరయ్యారు. ఈ ఉత్సవాన్ని సాంస్కృతిక మరియు మానవ బంధాలను బలోపేతం చేసే, సద్భావనను పెంపొందించే లా ముందుకు తీసుకువెళ్లాలని గవర్నర్ ఆకాంక్షించారు.

# గడీలను కూల్చుతాని అందె శ్రీ నిరూపించారు

● తెలంగాణలో ప్రజా పాలన రావాలని గద్దర్, అందె శ్రీ కోరుకున్నారు ● అలాంటి అందె శ్రీపైనా కొందరు కుట్ర చేశారు

● అందెశ్రీ కుటుంబాన్ని ఆదుకోవడం నా బాధ్యత ● రవీంద్రభారతిలో అందే శ్రీ సంస్మరణ సభలో సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలో ప్రజా పాలన రావాలని, గడీలను కూల్చుతాని అందె శ్రీ నిరూపించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గద్దర్, అందె శ్రీ కోరుకున్న పాలనను తీసుకువస్తామన్నారు. అందె శ్రీపైనా కొందరు కుట్ర చేశారని సీఎం మండిపడ్డారు. అందెశ్రీ కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. రవీంద్రభారతిలో అందే శ్రీ సంస్మరణ సభలో ముఖ్య అతిథిగా హాజరై సీఎం రేవంత్ రెడ్డి శనివారం నాడు ప్రసంగించారు. తెలంగాణ సమాజం చైతన్యవంతమైన సమాజం అని అన్నారు. తెలంగాణ ప్రజలు అమాయకంగా కనిపిస్తారు కానీ.. అమాయకులు కాదని చెప్పారు. ఈ గడ్డ మీద పుట్టిన ఎవరూ ఆధిపత్యాన్ని, అహంకారాన్ని సహించరు అని అన్నారు. నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ ఎంతోమంది కవులు, కళాకారులు తమ ఆట, పాటలతో ప్రజల్లో చైతన్యం కలిగించారని చెప్పుకొచ్చారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులదే కీలక పాత్ర అని కొనియాడారు. వాళ్లు తీసుకొచ్చిన ఊపుతోనే తెలంగాణ కల సాకారమైందని అన్నారు. ఎన్నడూ బడికి వెళ్లని అందెశ్రీ తెలంగాణ 'అద్భుతమైన జయజయహే తెలంగాణ' గీతాన్ని అందించారని స్మరించుకున్నారు. ముఖ్యంగా అందెశ్రీ లేని తెలంగాణ ఉద్యమన్నా ఊహించుకోలేమని అన్నారు. ఆయన పాటలు తెలంగాణ ప్రజలను ఎంతో ఉత్తేజపరిచాయని వెల్లడించారు. ఉద్యమ సమయంలో ఆయన పాటలు మార్మోగాయని.. అదే సమయంలో ఉద్యమంలో ఆయన పాత్ర లేకుండా చేయాలని కూడా కొందరు కుట్ర చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు రెండు కళ్ల లాంటి వారైన అందెశ్రీ, గద్దర్ కుటుంబాలకు ప్రజాప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తాము అధికారంలోకి రాగానే జయజయహే గీతాన్ని రాష్ట్రగీతంగా ప్రకటించాం.. ప్రతీ పాఠ్యపుస్తకంలో గీతాన్ని చేర్చామని చెప్పారు. కవులు, కళాకారులు, దళితులు అందరినీ ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రం తెలంగాణే అని ఈ సందర్భంగా గుర్తుచేశారు. చదువుల్లోనే కాదు.. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లోనూ ఎస్సీల



ప్రాతినిధ్యం పెరగాలని.. అందుకు ప్రజాప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది.. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. మంత్రివర్గంలోనూ ఎస్సీలకు సముచిత స్థానం ఇచ్చినట్లు గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ఉద్యమం గురించి ఎక్కడ చర్చ వచ్చినా.. కోహినూర్ వజ్రంలా అందెశ్రీ గురించి చర్చ జరుగుతుందని తాను విశ్వసిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# విద్యా వ్యవస్థలో 'మార్పు' తేవాలన్నదే మా సంకల్పం

● కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్‌లో 'అగ్రగామి'గా తెలంగాణ ● యువతకు స్కిల్లింగ్, రీ- స్కిల్లింగ్, అప్ - స్కిల్లింగ్ పై ఫోకస్

● 'జేఎన్టీయూహెచ్ గ్లోబల్ అల్యూమ్ని మీట్'లో మంత్రి శ్రీధర్ బాబు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : విద్యా వ్యవస్థలో సమూల మార్పు తేవాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. నేటి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా తెలంగాణ యువతను అత్యుత్తమ నైపుణ్యమున్న మానవ వనరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్కిల్లింగ్, రీ- స్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్‌పై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. కూకట్ పల్లి జేఎన్టీయూ హెచ్ ఆడిటోరియంలో శనివారం నిర్వహించిన 'జేఎన్టీయూహెచ్ గ్లోబల్ అల్యూమ్ని మీట్ – 2025'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... తమ ప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యమిస్తోందని వివరించారు. క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఏఐ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను అగ్రగామిగా నిలిపేలా 'ఎకో సిస్టం'ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. 'ఏఐ'లో బెంచ్ మార్క్ ను సెట్ చేసేలా అంతర్జాతీయ నిపుణుల భాగస్వామ్యంతో త్వరలోనే 'తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్'ను అందుబాటులోకి తెస్తున్నామన్నారు. మనం జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాలను మరిచిపోవద్దని, సమాజానికి తిరిగి ఇవ్వడం కృతజ్ఞతతో కూడిన బాధ్యత అని అన్నారు. మనం మన విధులను సక్రమంగా నిర్వర్తించినప్పుడే ప్రశ్నించే అవకాశాన్ని పొందగలమన్నారు. జేఎన్టీయూహెచ్ లో ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్, ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్ ఫండింగ్, రీసెర్చ్ క్లస్టర్స్, ఇంటర్నేషనల్ మెంటార్ షిప్ నెట్ వర్క్, గ్లోబల్ అల్యూమ్ని కౌన్సిల్ ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని పూర్వ విద్యార్థులను కోరారు. ఈ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. యువ ఇంజనీర్ల ఆలోచన విధానం మారాలని, ఉద్యోగార్థిగా కాకుండా పది మందికి ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని మార్గనిర్దేశం చేశారు. కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా ప్రాక్టికల్, ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్ ను పెంపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టా రెడ్డి, జేఎన్టీయూహెచ్ వీసీ ప్రొఫెసర్ టి.కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వెంకటేశ్వర రావు, రెక్టార్ డా.కె.విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టులు

● 35 మందిలో 25 మంది మహిళా మావోయిస్టులు

● మావోయిస్టుల నుంచి పోలీసులు భారీగా ఆయుధాలు స్వాధీనం ● 303 రైఫిల్స్, జీ-3 రైఫిల్స్, ఎకే 47లు, ఎస్సెల్లార్, భారీగా బుల్లెట్స్ స్వాధీనం ● లొంగిపోయిన మావోయిస్టులను స్వాగతిస్తున్నాం ● డిజిపి శివధర్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధి: మావోయిస్టు పార్టీకి మరో భారీ షాక్ తగిలింది. తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 25 మంది మహిళా మావోలు ఉండగా.. 12 మంది పురుషులు ఉన్నారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు వంటి పలువురు అగ్రనేతలు ఉన్నారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టుల నుంచి పోలీసులు భారీగా ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. 303 రైఫిల్స్, జీ-3 రైఫిల్స్, ఎకె 47లు, ఎస్సెల్లార్ లు, భారీగా బుల్లెట్స్ స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. కాగా..పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన కారణంగానే మావోయిస్టులు బయటికి వచ్చారని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి చెప్పారు. మావోల లొంగుబాటు సందర్భంగా ఆయన పలు అంశాలు వివరించారు. ఏ రకంగా బయటికి వచ్చినా.. మావోయిస్టులను అన్ని విధాలుగా ప్రభుత్వం చూసుకుంటుందని డీజీపీ అన్నారు. మీడియా ద్వారా వచ్చినా, ప్రభుత్వ ఉద్యోగులు ద్వారా వచ్చినా, రాజకీయ నాయకుల ద్వారా వచ్చినా తాము స్వాగతిస్తామని డీజీపీ పేర్కొన్నారు.
మావోయిస్టులు పార్టీ పరంగా విబేధాలు, ఆరోగ్య కారణాలు, ఇలా అనేక కారణాలతో బయటికి వస్తున్నారని డీజీపీ తెలిపారు. 'తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడుగా ఉన్న ఆజాద్ 30 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్నాడు. ములుగు జిల్లాకు చెందిన ఆజాద్ మీద రూ.20లక్షల రివార్డ్ ఉంది. అప్పాసి నారాయణ మీద రూ.20లక్షలు రివార్డ్ ఉంది.



మిగతా వారికి రూ.25 వేలు చొప్పున ఇస్తున్నామని డీజీపీ తెలిపారు. 11 నెలల్లో 465మంది మావోయిస్టులు లొంగిపోయారని, వీరిలో 59మంది తెలంగాణకు చెందిన వారని డీజీపీ వెల్లడించారు. మావోయిస్టు నేతలు దేవ్ జీ, గణపతి లొంగుబాటుకి ప్రయత్నం చేస్తున్నామని కూడా డీజీపీ చెప్పారు. గణపతి, రాజిరెడ్డి, దేవ్‌జీ , గణేష్, విశ్వనాథ్ తెలంగాణకి చెందిన సెంట్రల్ కమిటీ సభ్యులని.. వీళ్లు ఇంకా అజ్ఞాతంలోనే ఉన్నారని డీజీపీ చెప్పారు. వారు కూడా త్వరలో పోలీసులు ముందుకు లొంగిపోవాలని డీజీపీ శివధర్ రెడ్డి పిలుపునిచ్చారు

# డిసెంబర్ 1న సీఎంతో పలు శంకుస్థాపనలు

● 4500 కోట్ల బడ్జెట్ తో మక్తల్- నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకం ..

● యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాలు.. ● మక్తల్- నారాయణపేట 4 లేన్ రోడ్లకు శంకుస్థాపన

● రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి వెల్లడి ● మక్తల్, ఆత్మకూరులో ఇందిరమ్మ చీరల పంపిణీ లో పాల్గొన్న మంత్రి శ్రీహరి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : డిసెంబర్ ఒకటవ తారీఖున 4500 కోట్ల బడ్జెట్ తో మక్తల్- నారాయణపేట- కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేస్తున్నారని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలియజేశారు. అలాగే మక్తల్- నారాయణపేట 4 లేన్ ల రహదారికి, నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవనాలకు సీఎం శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ పర్యటనను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. శనివారం నాడు ల ఇందిరా మహిళా శక్తిలో భాగంగా నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణం లోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్ లో మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ డిసెంబర్ 1 న నియోజకవర్గం లో సీఎం చేతుల మీదుగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ చీరలను అందుకుంటున్న అక్కా చెల్లెల్లకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర మహిళలందరికి ఒక అన్నగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన కోటి మంది ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను పంచుతున్నాడన్నారు. మీకు ఇచ్చే నాణ్యమైన చీరలతో మాకు గౌరవం పెరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో బతుకమ్మ పేరుతో నాసిరకం చీరలు ఇచ్చారని విమర్శించారు. కాని మన సీఎం మాత్రం అలాంటి చీరలను కాకుండా మంచి నాణ్యమైన చీరలనే ఇస్తున్నాడన్నారు. మహిళలపై నిజమైన ప్రేమ ఎవరికి ఉన్నదో మీరే గుర్తెరగాలని హితవు పలికారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల రాజ్యమని, ప్రధానమంత్రిగా ఇందిరమ్మ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు. ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకొని మన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు రాష్ట్రంలో మహిళల కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదలకు 200 యూనిట్ల వరకు కరంటు రేవంత్ సారథ్యం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉచితంగా ఇస్తుందని తెలియజేశారు. మక్తల్ నియోజకవర్గంలో 3600 ఇందిరమ్మ ఇళ్లను కూడా మహిళల పేరు మీదనే మంజూరు చేస్తున్నామని గుర్తు చేశారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఏ పండుగలకో సన్న బియ్యం తినకూడదనే ఉద్దేశంతో ప్రతి పేదవాడికి ప్రతి నెల 6 కిలోల సన్నబియ్యం రేషన్ షాపుల ద్వారా ఇస్తున్నామని తెలిపారు. హాస్టల్ పిల్లలకు డైట్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు ఇప్పించడం, పెట్రోల్ పంపుల నిర్వాహణ,, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లుల ఏర్పాటు వంటి అనేక వ్యాపారాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఇందిరా శక్తి క్యాంటీన్ల ఏర్పాటు, పాఠశాలల్లో బాలికల కు స్కూళ్లు తెరిచిన వెంటనే స్కూల్ డ్రెస్సులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మంత్రితోపాటు నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తపట్నాయక్, అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు పట్టణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ

వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళల ఉన్నతి –తెలంగాణ ప్రగతి అనే నినాదంతో ముందుకెళు_న్నామన్నారు. ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగ శనివారం అమర్చింత, ఆత్మకూరు మండలాలకు సంబంధించిన మహిళా సంఘాల సభ్యులకు చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఇంతకుముందు ప్రభుత్వములో మహిళలకు ప్రాధాన్యత ఎలా ఉన్నది ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో ఎలా ఉందో మార్పును గమనించాలని కోరారు. గత పది సంవత్సరాల్లో మహిళా సంఘాల్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. మళ్లీ ప్రజా ప్రభుత్వం వచ్చాక మహిళా సంఘాలను బలోపేతం చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో దురదృష్టవశాత్తు మహిళా సంఘం సభ్యురాలు చనిపోతే వారు తీసుకున్న రుణాన్ని తిరిగి వసూలు చేసే వారని, కానీ ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వంలో మహిళ ప్రమాద వశాత్తు చనిపోతే తీసుకున్న రుణము మాఫీ చేయడంతో పాటుగా 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. పావలా వడ్డీ రుణాలు,మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, మహిళలు ఆర్థికంగా ఎదిగి కోటీశ్వరులను చేయడానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి లు ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాల కల్పన ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా పెట్రోల్ పంపులు, వడ్డీ లేని రుణాలు, అద్దె ఆర్టీసీ బస్సుల నిర్వహన, మహిళా శక్తి క్యాంటీన్ లు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, పేదలకు తెల్ల రేషన్ కార్డులు , సన్న బియ్యం, వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళలు కుటుంబ బాధ్యతలు తీసుకుంటారని ఇందిరమ్మ ఇళ్లు, కళ్యాణ లక్ష్మి చెక్కులు మహిళలకే ఇస్తున్నట్లు చెప్పారు. 18 సంవత్సరాలు వయస్సు దాటిన ప్రతి మహిళా సంఘం సభ్యులకు ఉచితంగా ఒక చీర ఇవ్వనున్నట్లు చెప్పారు. మహిళకు ఇస్తున్న చీరలు చాలా నాణ్యమైనవని తెలిపారు. కృష్ణా నది పై హై లెవల్ వంతెన నిర్మించి రాకపోకలు సాగించాలనే 60 ఏళ్ల కల త్వరలో సాకారం కాబోతుందన్నారు. 123 కోట్ల వ్యయంతో డిసెంబర్ 1న రాష్ట్ర ముఖ్యమంత్రి చే బ్రిడ్జి కి శంకుస్థాపన చేయబోతున్నారని మంత్రి తెలియజేశారు. రూ. 90 కోట్ల వ్యయంతో ఒక ఆక్వా కల్చర్ నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఆత్మకూరు, అమర్చింత మండలాలకు కలిపి 1400 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందని, అందరూ త్వరగా ఇళ్లు కట్టుకోవాలని సూచించారు. ఆత్మకూరు లో డయాలసిస్ వ్యాధిగ్రస్తులు ఇతర ప్రాంతాలకు వెళ్లి అవస్తలు పడకుండా నేడు ఆత్మకూరులోనే నూతన డయాలసిస్ సెంటర్ ప్రారంభించామని తెలిపారు. డయాలసిస్ సెంటరు కు జనరేటర్, కంటైనర్ ఇచ్చినందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే రెండేళ్లలో ప్రతి మండలానికి బిటి రోడ్లు వేయించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. మస్తిపూర్ గ్రామంలో సీసీ రోడ్లు వేయించినట్లు తెలిపారు. ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో రూ. 10 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరితో పాటు శాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, ఆత్మకూర్ మార్కెట్ కమిటి చైర్మన్ రాహమతుల్లా, గీత కార్మికుల సంఘం రాష్ట్ర చైర్మన్ నాగరాజు, అడిషనల్ డి ఆర్ డి ఓ సరోజ, తహసిల్దార్ చాంద్ పాషా, ఎంపీడీఓ శ్రీపాద్, మండల ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రధాని

● మంత్రివర్గంలో ఓబీసీలకు సముచిత స్థానం ● త్వరలోనే కేంద్ర ప్రభుత్వం దేశంలో బీసీ ఘనంగా చేపడుతుంది

● దేశంలో ఎన్డీఏ పాలన భేష్ ● రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు మోసం చేస్తుంది ● రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: న్యూ ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియాలో ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అదర్ బ్యాక్‌వర్డ్ క్లాస్ ఆఫీసర్ అండ్ అవార్డు స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షిక మహాసభ ఘనంగా జరిగింది.
ఈ యాన్యువల్ జనరల్ బాడీ మీటింగ్‌లో దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీ సంఘాల ప్రతినిధులు పాల్గొని, తమ సమస్యలు, సంక్షేమ అంశాలను చర్చించారు.
ఈ సందర్భంగా ఓబీసీ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి జాతీయ స్థాయిలో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ, కేంద్ర మంత్రివర్గంలో ఓబీసీలకు కీలక స్థానం కల్పించింది. అదేవిధంగా జాతీయ స్థాయిలో బ్యాక్‌వర్డ్ క్లాస్ కమిషన్‌కు రాజ్యాంగ హోదా ఇచ్చి, వారి హక్కులను రక్షించే చర్యలు చేపట్టింది. దేశంలో మొదటిసారిగా జాతీయ స్థాయిలో కులగణన చేపడుతోంది కూడా మోదీ ప్రభుత్వమే. భవిష్యత్తు తరాలకు న్యాయం జరిగేలా ఉపయోగపడే ఈ నిర్ణయం ద్వారా కులాలవారీగా ఖచ్చితమైన గణాంకాలు లభిస్తాయి. ఆ గణాంకాల ఆధారంగా ప్రభుత్వం సమగ్రమైన విధానాలు రూపొందించే అవకాశం ఉంటుంది. ప్రధాని నరేంద్ర మోదీ ఎల్లప్పుడూ బడుగు, బలహీన, పేద ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తున్నారు. బ్యాంకింగ్ రంగంలో కూడా రిజర్వేషన్ల అమలు, ప్రమోషన్లు, హక్కుల పరిరక్షణ వంటి అంశాల్లో బీసీలకు న్యాయం జరగడానికి ఈ వేదిక ఎంతో ముఖ్యం. దేశవ్యాప్తంగా ఉన్న బీసీ సంఘాలు ఒకే వేదికపైకి రావడం శుభపరిణామం అని అన్నారు. తెలంగాణలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల అదే పాత మోసపూరిత వైఖరిని కొనసాగిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చినా అందుకు అవసరమైన సరైన గణాంకాలు సిద్ధం చేయకపోవడం వారి వైఫల్యం. కోర్టు తీర్పులకు అనుగుణంగా డేటా లేకపోవడం దీనికి నిదర్శనం. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీల వారీగా 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం ప్రజల్లో నవ్వులపాలు అవుతోంది. కాంగ్రెస్ మోసానికి ఇదే పరాకాష్ట అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీల పట్ల ఎప్పుడూ మోసపూరిత వైఖరినే అనుసరించింది. నెహ్రూ కాలం నుంచి



అప్పట్లోని కాకా కలేల్కర్ కమిషన్, తర్వాత మండల కమిషన్ నివేదికలను బుట్టదాఖలు చేయడం ఇవన్నీ కాంగ్రెస్ బీసీలను ఎలా మోసం చేసిందనే దానికి ప్రత్యక్ష సాక్ష్యాలు. ఇప్పుడు తెలంగాణలో కూడా అదే దారిలో బీసీ రిజర్వేషన్ల అంశాన్ని వదిలించుకోవడానికి ప్రయత్నిస్తోంది. అయితే దేశంలోని బ్యాంకుల్లో ఉన్న బీసీ సంఘాలు ఇవాళ ఒకే వేదికపైకి వచ్చి భవిష్యత్తు తరాలకు న్యాయం జరిగే దిశగా సంఘటితంగా ముందడుగు వేయడం అభినందనీయం. రాజ్యసభ సభ్యుడిగా, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడిగా బీసీల హక్కుల కోసం, వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని, అందుకు కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు.

# అందేశ్రీ పాటలు స్ఫూర్తిదాయకం

● ప్రభుత్వం ఆయనకు సముచిత గౌరవాన్ని ఇచింది

● ఆయన చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చడం

● రచించిన జయ జయ హే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర గీతంగా ప్రకటించాం ● మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రముఖ రచయిత అందేశ్రీ పాటలు స్ఫూర్తిదాయకం అని,ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం వారి స్మారక స్తూపాన్ని హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రిగా వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం అని హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. రవీంద్ర భారతిలో ప్రముఖ అందే శ్రీ సంతాప సభలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ప్రముఖ రచయిత అందే శ్రీ కి నివాళులు అర్పిస్తున్న. 2009 లో 15 వ లోక్ సభలో తెలంగాణ ఉద్యమం సందర్భంగా మాలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన పాటలు అందించి తెలంగాణ సాధనకు మూల కారకులుగా ఆయన జీవితాన్ని కొనసాగించారు.. తెలంగాణ ఉద్యమంలో అయన పాటలు మన అందరికీ స్ఫూర్తిదాయకం అందే శ్రీ కి సముచిత గౌరవాన్ని ఇస్తూ ముఖ్యమంత్రి వారి చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చడంతో పాటు వారు రచించిన జయ జయ హే తెలంగాణ గీతాన్ని శాశ్వతంగా తెలంగాణ ప్రజలు ఆచరించేలా రాష్ట్ర గీతంగా ప్రకటించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం వారి స్మారక స్తూపాన్ని హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రిగా వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం.. తెలంగాణ కళాకారులు అందే శ్రీ స్ఫూర్తినీ భవిషత్ తరాలకు తెలిసే విధంగా తెలంగాణ ఐక్యతకు ప్రజా పాలన ప్రభుత్వంకు నిండు ఆశీర్వాదం ఇవ్వాలని కోరుకుంటున్న అని మంత్రి పొన్నం తెలిపారు.

# ఏ-1గా కేటీఆర్

ఫార్ములా - ఈ కార్ రేసులో ఏసీబీ తుది నివేదిక




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఫార్ములా–ఈ కారు రేస్ కేసులో అవినీతి నిరోధక శాఖ తుది నివేదిక ప్రభుత్వానికి సమర్పించింది. 2025 సెప్టెంబర్ 9న ప్రభుత్వానికి తొలి నివేదిక ఏసీబీ పంపింది. . 2024 డిసెంబర్ 19న నమోద్కైన ఫార్ములా–ఈ కార్ రేస్ కేసుపై నివేదిక ఇచ్చింది. ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్‌కుమార్, ఏ3గా బీఎల్ఎన్ రెడ్డి, ఏ4, ఏ5గా ఎఫ్.ఈ.ఓ ప్రతినిధులను చేర్చింది. తుది నివేదికలో కీలక అంశాలను ఏసీబీ అధికారులు ప్రస్తావించారు. ఫార్ములా ఈ–రేస్ నిర్వహించాలన్నది కేటీఆర్ సొంత నిర్ణయమని, ప్రభుత్వ అనుమతులు లేకుండానే రేస్ నిర్వహించారనింది.
క్విడ్ ప్రోకో జరిగిందని...
ఇందులో క్విడ్ ప్రో కో జరిగిందని నివేదికలో ఏసీబీ పేర్కొంది. బీఆర్ఎస్ పార్టీకి రూ.44 కోట్ల ఎలక్టోరల్ బాండ్లు అందాయని, ట్రైపార్టీ అగ్రిమెంట్‌కు ముందే బీఆర్ఎస్ కి ఈ–బాండ్లు చెల్లించారని ఏసీబీ నివేదికలో చెప్పింది. గవర్నర్ సంతకం లేకుండానే అగ్రిమెంట్లకు ఐఏఎస్ అరవింద్ అనుమతులు మంజూరు చేసిందని, రెండు అగ్రిమెంట్లు కూడా గవర్నర్ నోటీసులో లేవని పేర్కొంది. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలెప్ మెంట్ అథారిటీ నుంచి కూడా ఎలాంటి అనుమతులు పొందలేదని నివేదికలో పేర్కొంది. ముఖ్యమంత్రి, చీఫ్ సెక్రటరీ, ఆర్థిక మంత్రికి ముందస్తు సమాచారం ఇవ్వలేదని, చెల్లింపులు, అగ్రిమెంట్లు చేసి ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని తుది నివేదికలో ఏసీబీ పేర్కొంది.

# స్థానిక ఎన్నికలకు ఎస్ఈసీ సన్నద్ధం

● వచ్చే వారంలో ఎన్నికల షెడ్యూల్ విడుదల

● జిల్లా అబ్జర్వర్లతో కీలక సమీక్షా సమావేశం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో శనివారం జిల్లా వారీ అబ్జర్వర్లతో కీలక సమీక్ష సమావేశం నిర్వహించింది. వచ్చే వారంలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. జిల్లా స్థాయిలో ఎన్నికల ఏర్పాట్లు, అధికారులు చేపట్టాల్సిన బాధ్యతలు, భద్రతా చర్యలు, పోలింగ్ ఏర్పాట్లపై ఈ సమావేశంలో స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో, ఈసీ చర్యలు అధికార యంత్రాంగాన్ని ఉత్సాహపరుస్తున్నాయి. మరోవైపు.. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన సన్నాహాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇటీవల వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ రాణి కుముదిని, చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్లు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ.. గత ఎన్నికల నిర్వహణలో ఎదురైన అనుభవాలను పరిగణనలోకి తీసుకుని, శాంతిభద్రతల నిర్వహణ సులభతరం చేయడానికి ప్రతి జిల్లాలో ఎన్నికలను మూడు దఫాలుగా నిర్వహించాలని ప్రతిపాదించారు. అంతేకాకుండా ఒక ప్రాంతంలోని ఎన్నికలు పూర్తయిన తర్వాత, మరొక ప్రాంతంలో ఎన్నికలకు మధ్యలో రెండు రోజుల విరామం ఉండాలని డీజీపీ అభిప్రాయపడ్డారు. ఈ విరామం వలన సిబ్బందికి, భద్రతా బలగాలకు తగిన సమయం లభిస్తుందని, బందోబస్తు నిర్వహణ మరింత సమర్థవంతంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ ఎన్నికలు పూర్తయిన రోజు ఫలితాలు సాయంత్రం ప్రకటిస్తున్న నేపథ్యంలో ర్యాలీలు నిర్వహించే అవకాశం ఉన్నందున రెండు రోజుల విరామం అవసరమని స్పష్టం చేశారు.

# బీసీలకు 23 శాతం రిజర్వేషన్లు

● స్థానిక ఎన్నికల రిజర్వేషన్లపై జీవో నెం.46 విడుదల

● సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు

● 50 శాతం రిజర్వేషన్లు మించకుండా ఎన్నికలు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై జరుగుతున్న చర్చకు రేవంత్ సర్కార్ తెర దింపింది. తాజాగా ఇందుకు సంబంధించిన జీవో నెం.46ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఖరారు చేసింది. ఈ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా మార్గదర్శకాలు జారీ చేసింది. రిజర్వేషన్ల ఖరారు కోసం పంచాయతీ రాజ్ శాఖ జీవో విడుదల చేసింది. పంచాయతీరాజ్ జీవో ప్రకారం రిజర్వేషన్లను జిల్లా కలెక్టర్లు ఖరారు చేయనున్నారు. 50శాతం రిజర్వేషన్లు దాటకుండా ఎస్సీ , ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజాగా ప్రభుత్వం విడుదల చేసిన ఈ జీవో ప్రకారం బీసీలకు సర్పంచ్, వార్డు స్థానాల్లో 23 శాతం రిజర్వేషన్లు దక్కనున్నాయి.



"కందుకుంద దిక్కులన్నియు
కలతొ చూపులు."
-శ్రీనాథుడు



"పలికెదెందు ప్రళయంబుగొంది
భువనభూషణుడుగానె."
-పోతన



బ్రహ్మ కదలిక బ్రహ్మం అయ్యే
వేంకటేశా! నీ దివ్యనామం
నేనెల్లప్పుడూ జపింతునయ్యా"
-అన్నమయ్య

# అంతర్జాతీయ స్థాయిలో ఉత్సవం

● తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు భారీ ఏర్పాట్లు ● ఫ్యూచర్ సిటీలో సువిశాల ప్రాంగణం.. భారీ వేదిక ● తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్‌కు తుది మెరుగులు ● 25వ తేదీ నుంచి విభాగాల వారీగా సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశాలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : డిసెంబర్ 8, 9 తేదీల్లో నిర్వహించే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ను ఘనంగా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్ సిటీ ఏరియాలో నిర్వహించే రెండు రోజుల వేడుకలను రెండేండ్ల విజయోత్సవాలుగా జరపాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై శనివారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్తో సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రితో పాటు సీఎంవో అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.
ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయినందున, రెండేండ్ల విజయోత్సవాలను ప్రతిబింబించేలా ఫ్యూచర్ సిటీలో విశాలమైన ప్రాంగణంలో భారీ వేదిక ఏర్పాటు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్ అందరినీ ఆకట్టుకునే అంతర్జాతీయ స్థాయి ఉత్సవాన్ని తలపించాలని అన్నారు. డిసెంబర్ 8వ తేదీ, తొలి రోజున ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విజయాన్ని చాటి చెప్పాలన్నారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా ఏర్పాట్లు జరగాలన్నారు. 9వ తేదీన రెండో రోజున తెలంగాణ భవిష్యత్తు దార్శనికతను, భవిష్యత్తు ప్రణాళికలను పొందుపరిచిన తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ను ఆవిష్కరించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఇదే ప్రాంగణంలో తెలంగాణలో పారిశ్రామిక విధానాన్ని, పెట్టుబడులకు ఇస్తున్న ప్రాధాన్యతను ప్రపంచానికి చాటిచెప్పేలా రౌండ్ టేబుల్ మీటింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. అన్ని విభాగాలు తమ భవిష్యత్తు లక్ష్యాలన్ని కళ్లకు కట్టించే ఆడియో వీడియో ప్రదర్శనలు, ప్రజంటేషన్లు తయారు చేసుకోవాలని సీఎం సూచించారు.
దేశ విదేశాలకు చెందిన ప్రముఖులు, అన్ని రంగాల్లో పేరొందిన పారిశ్రామికవేత్తలను ప్రత్యేకంగా ఆహ్వానించాలని అధికారులను ఆదేశించారు. వేడుకలకు వచ్చిన అతిథులకు తగిన వసతి సదుపాయాలతో పాటు అత్యున్నత భద్రత కల్పించాలని సీఎం ఆదేశించారు. ఏర్పాట్లలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూడాలని, అన్ని విభాగాలు సమన్వయంతో ఈ వేడుకలను విజయవంతం చేయాలని అన్నారు.
2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దటంతో క్రియాశీల పాత్ర పోషించాల్సిన అన్ని విభాగాలు గ్లోబల్ సమ్మిట్లో కీలకంగా పాలుపంచుకోవాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకోవటం, రైజింగ్ డాక్యుమెంట్లో పొందుపరిచే ప్రతి అంశంపై లోతైన అధ్యయనం చేసుకోవాలని అధికారులను సీఎం అప్రమత్తం చేశారు.
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలను దిశానిర్దేశం చేసే ఈ డాక్యుమెంట్లో పొందుపరిచిన అంశాలపై సంబంధిత విభాగాలతో ఈనెల 25 నుంచి వరుసగా సమీక్షలు నిర్వహించనున్నట్లు సీఎం తెలిపారు. అభివృద్ధిలో కీలకమైన రంగాలు, అందులో పాలుపంచుకునే అనుసంధాన విభాగాలన్నింటితో ఒక్కో సమీక్ష సమావేశం నిర్వహిస్తామన్నారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ ఏర్పాట్లతో పాటు రెండేండ్ల ప్రగతి, తెలంగాణ రైజింగ్ 2047లో ఆయా విభాగాల పాత్రపై ప్రధానంగా సమీక్ష జరుపుతామన్నారు.
ఇప్పటికే ప్రజల అభిప్రాయాలు, సలహాలు సూచనలతో పాటు అన్ని రంగాల్లోని నిపుణుల దూరదృష్టితో తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ 2047 రూపకల్పన జరిగిందని సీఎం తెలిపారు. వివిధ విభాగాల అధికారులతో నిర్వహించే సమీక్షల్లో వచ్చే విలువైన సలహాలు, నిర్దిష్టమైన సూచనలను పొందుపరిచి డాక్యుమెంట్ కు తుదిరూపం ఇస్తామని అభిప్రాయపడ్డారు.

## ఘనంగా ముగిసిన తొలి దశ తెలంగాణ-నార్త్ ఈస్ట్ కనెక్ట్

● ముఖ్య అతిథిగా పాల్గొన్న గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ● తొలి దశ విజయంగా మార్చడంలో ప్రతి ఒక్కరు కృషి చేశారని ప్రశంస



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ-నార్త్ ఈస్ట్ కనెక్ట్ అనే ఒక ప్రత్యేకమైన సాంకేతిక-సాంస్కృతిక ఉత్సవం తొలి దశ శనివారం హైటెక్స్‌లో ఉత్సాహంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మహాజరయ్యారు. ఈ ఉత్సవాన్ని సాంస్కృతిక మరియు మానవ బంధాలను బలోపేతం చేసే, సద్భావనను పెంపొందించే లా ముందుకు తీసుకువెళ్లాలని గవర్నర్ ఆకాంక్షించారు. అదే వికసిత్ భారత్ జాతీయ దృక్పథాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, క్రీడాకారులు, చిత్రనిర్మాతలు, రచయితలు, ఆవిష్కర్తలు, మహిళా ప్రతినిధులు మరియు కార్యకర్తల భాగస్వామ్యాన్ని ప్రశంసిస్తూ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడారు. వారి




ఉల్లాసభరితమైన ఉనికి ఈ ఉత్సవంలో జీవితాన్ని నింపిందని, దీనిని భారతదేశ వైవిధ్యం మరియు ఐక్యతకు ఒక డైనమిక్ వేడుకగా మార్చిందని పేర్కొన్నారు. మూడు రోజుల సాంకేతిక-సాంస్కృతిక సమావేశం దేశం యొక్క సమిష్టి స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచిందని గవర్నర్ పేర్కొన్నారు. నిరంతర సహకారం, సహకారం మరియు దేశ నిర్మాణం పట్ల నిబద్ధత ద్వారా ఐక్యత సందేశాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలంగాణ మరియు ఈశాన్య ప్రాంతాల ప్రజలను కోరారు. ఉత్సవం యొక్క మొదటి దశలో ఫ్యాషన్ షోలు, సంగీత సాయంత్రాలు, కళా ప్రదర్శనలు, థియేటర్ మరియు సాహిత్య సంభాషణలు వంటి ఆకర్షణీయమైన ప్రదర్శనలు ఉన్నాయి, ఇవి రెండు ప్రాంతాల గొప్ప కళాత్మక సంప్రదాయాలు మరియు సమకాలీన వ్యక్తీకరణలను ప్రదర్శిస్తాయి. తెలంగాణ మరియు ఈశాన్య ప్రాంతాలను ఉమ్మడి వేడుకలో కలిపిన సంగీతం, కళ మరియు సంస్కృతి సంగమాన్ని వీక్షించడానికి వేలాది మంది వేదికలకు తరలివచ్చారు. ఈ ఉత్సవం యొక్క మొదటి దశను అద్భుతమైన విజయంగా మార్చడంలో రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు అంకితభావంతో కృషి చేశాయని గవర్నర్ ప్రశంసించారు.

# భారత వ్యవస్థలను నిర్మితం చేసేది అధ్యాపకులు.. విద్యావంతులే

● ఏ ఇంట్లో అయితే విద్యా బాగుంటుందో..ఆ ఇల్లు అన్ని విధాలుగా అభివృద్ధి చెంది ఉంది ● పోటీ ప్రపంచంలో కాలానికి అనుగుణంగా విద్యా బోధన ఉండాలి ● విద్యార్థి భవిషత్ తరాలకు సిద్ధమయ్యేలా విద్యావంతులు తయారు చేయాలి ● మీ దగ్గర శిక్షణ పొందుతున్న విద్యార్థులకు విద్యతో పాటు సమాజంలో తీర్చిదిద్దాలి ● మాతృదేవో భవ, పితృదేవో భవ, ఆచార్యా దేవోభవ ● 130 దేశాల్లో బ్రహ్మకుమరీస్ తమ ఆధ్యాత్మిక కార్యకలాపాలు ● మానవీయ సంబంధాలు విలువలు , వ్యక్తిత్వ నిర్మాణం, సంస్కారం పై నడుస్తుంది ● మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః భారత వ్యవస్థలను నిర్మితం చేసేది అధ్యాపకులు.. విద్యావంతులే అని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఏ ఇంట్లో అయితే విద్యా బాగుంటుందో ఆ ఇల్లు అన్ని విధాలుగా అభివృద్ధి చెంది ఉంది అని పేర్కొన్నారు. గచ్చిబౌలి శాంతి సరోవర్ లో బ్రమమహరీస్ ఆధ్వర్యంలో విద్యావేత్తలు రేపటి భవిష్యత్ తరానికి నిర్మాతలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకాగా..కార్యక్రమంలో వేలాదిగా బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులకు రేపటి భవిష్యత్ నిర్మాణానికి విద్యావేత్తలు వాటిని బోధించే విలువలు ,నైపుణ్యాలు, ఆర్టిఫిసియల్ ఇంటలిజెన్స్ తదితర వాటిపై ఉపాధ్యాయులకు బ్రహ్మకుమారీస్ అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. బ్రహ్మ కుమారీస్ డాటర్ ఆఫ్ బ్రహ్మస్ ఇది ఆధ్యాత్మిక ఉద్యమం. 1930 లో సింధ్ లో స్థాపించి 1950 లో రాజస్థాన్ లోని మౌంట్ అబూ కి వెళ్ళింది. బ్రహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో విద్యావంతులు ,మేధావులు విద్యార్థుల్లో సానుకూల ఆలోచన ,స్వీయ నిర్వహణ నాయకత్వం ,జీవన విలువలు పెంపొందించాలి. విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లోకి వచ్చాం..
ఎడ్యుకేషన్ సిస్టమ్ దగ్గరి నుండి చూస్తూ వచ్చా మాతృదేవో భవ, పితృదేవో భవ, ఆచార్యా దేవోభవ..తల్లిదండ్రుల తో సమానంగా గౌరవించుకుంటాం. ప్రపంచమంతా ఉరుకులు పరుగులు ఉన్న వ్యవస్థలో 130 దేశాల్లో బ్రహ్మకుమరీస్ తమ ఆధ్యాత్మిక కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. మానవీయ సంబంధాలు విలువలు , వ్యక్తిత్వ నిర్మాణం , సంస్కారం పై నడుస్తుంది. ఇటీవల చేసిన కుల సర్వే లో ప్రధానంగా వచ్చిన అంశాల్లో కుల వృత్తులు ,మతం ,ప్రాంతం తో సంబంధం లేదు.. ఏ ఇంట్లో అయితే విద్యా బాగుంటుందో ఆ ఇల్లు అన్ని విధాలుగా అభివృద్ధి చెంది ఉంది. పోటీ ప్రపంచంలో మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యా బోధన ఉండాలి..విద్యార్థి భవిషత్ తరాలకు సిద్ధమయ్యేలా విద్యావంతులు తయారు చేయాలి. 320 గురుకులాల్లు ,700 కి పైగా హాస్టల్ లతో బీసీ సంక్షేమ శాఖ లో విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. మీరంతా ఉన్నత శిఖరాల్లో ఉన్నారు మీ దగ్గర శిక్షణ పొందుతున్న విద్యార్థులకు విద్యతో పాటు సమాజంలో తీర్చిదిద్దాలి.. ఉమ్మడి కుటుంబంలో ఉన్న వారు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. మాది ఉమ్మడి కుటుంబం. ఉమ్మడి కుటుంబం లేని ప్రాంతాల్లో ఒంటరిగా ఉండడం , మానసిక సమస్యలు , తదితర ఇబ్బందులు వస్తున్నాయి.
నేను విద్యార్థి నాయకుడిగా ఉన్నప్పటి నుండి బ్రహ్మ కుమారీస్ కార్యక్రమాల్లో పాల్గొంటున్న మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఇక్కడ ఓరియంటేషన్ క్లాస్ లు పాల్గొంటున్నారు. విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉండేలా మన బోధన ఉండాలి. తల్లిదండ్రులు విశ్వసించి వారి పిల్లలను గురుకులాలకు పంపుతున్నారు..మీరే తల్లిదండ్రులు.. వారిని తీర్చిదిద్దాలి.. విద్యార్థులు రేపు ఉన్నత శిఖరాలకు చేరినప్పుడు వారు మిమ్మల్ని గుర్తు చేసుకోవాలి. గురుకులాల్లో విద్యార్థుల మానసిక ఒత్తడి తో కొన్ని సంఘటనలు జరుగుతున్నాయి .. అని జీరో స్థాయికి రావాలి. భవిష్యత్ లో విద్యావిధానం ఎలా ఉండాలి అని బ్రహ్మ కుమారీస్ మంచి కార్యక్రమాలు చేస్తున్నారు వారికి అభినందనలు మంత్రి పొన్నం ప్రభాకర్ తన ప్రసంగాన్ని ముగించారు.

## భారత్‌లో ఆటిజం బాధితులు రెండు కోట్ల పైమాటే..

● ఆటిజం కేసులు క్రమేణా పెరుగుతున్నాయి ● ప్రతి 65 మంది పిల్లల్లో ఒకరికి నిర్ధారణ ● అర్నాజ్ సప్నా అష్రఫ్ వెల్లడి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారతదేశంలో ఆటిజం బాధితులు రెండు కోట్ల పైగానే ఉన్నారని బిల్డింగ్ బ్యాలెన్స్ అడ్వైజరీ వ్యవస్థాపకురాలు అర్నాజ్ సప్నా అష్రఫ్ తెలిపారు. ఆటిజంపై అవగాహన కోసం బిల్డింగ్ బ్యాలెన్స్ అడ్వైజరీ ఆధ్వర్యంలో బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో 'లిమిట్లెస్ – ది ఆటిజం సమ్మిట్' నిర్వహించారు. ఈ సందర్భంగా అర్నాజ్ సప్నా అష్రఫ్ మాట్లాడుతూ భారతదేశంలో ఆటిజం కేసులు క్రమేణా పెరుగుతున్నాయన్నారు. ప్రస్తుత నివేదికల ప్రకారం.. ప్రతి 68 మంది పిల్లల్లో ఒకరికి ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ (ఏఎస్డీ) నిర్ధారణ అవుతుందన్నారు. ఇది 2 నుంచి 9 ఏళ్ల పిల్లల్లో 1.5 శాతం పైగా ప్రబలతను సూచిస్తోందన్నారు. కేసులు పెరుగుతున్న నేపథ్యంలో అవగాహన, ప్రారంభ దశలో జోక్యం, అత్యవసర జాతీయ ప్రాధాన్యాలుగా మారాయన్నారు. లింగ వ్యత్యాసం కూడా గణనీయంగానే ఉందన్నారు. అబ్బాయిల్లో కేసులు అమ్మాయిల కంటే దాదాపు మూడు రెట్లు అధికంగా ఉన్నాయన్నారు. గత దశాబ్దంలో నిర్ధారిత కేసుల సంఖ్య పెరిగినా, ఇంకా చాలా కేసులు గుర్తించబడకుండా మిగిలిపోతున్నాయని చెప్పారు. దీనికి ప్రధాన కారణాలు.. పరిమిత స్క్రీనింగ్, అవగాహన లోపం, సామాజిక భయం అన్నారు. ఈ కారణంతో అనేక మంది పిల్లలు సామాజిక కమ్యూనికేషన్‌లో ఇబ్బందులు, విద్యా సంస్థల్లో వివక్ష వంటి సవాళ్లు ఎదుర్కొంటూ ఉన్నారన్నారు. ఆటిజం ఉన్న వ్యక్తుల్లో కనిపించే విభిన్న ప్రతిభలు, అసాధారణ ఏకాగ్రత, విశ్వసనీయత, సృజనాత్మక సమస్యల పరిష్కారం, కళాత్మక వ్యక్తీకరణ వంటి బలాలను వెలుగులోకి తెస్తోందన్నారు.

# 29న 'దీక్షా దివాస్' ఘనంగా నిర్వహించాలి

● తెలంగాణ చరిత్రలో గొప్ప ఘట్టానికి గుర్తుగా 'దీక్షా దివాస్' ● నాయకులకు దిశానిర్దేశం చేసిన కేటీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారు ఈ నెల 29న 'దీక్షా దివాస్'ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. దశాబ్దంన్నర క్రితం, పార్టీ అధినేత కె.సి.ఆర్ గారు 'తెలంగాణ వచ్చుడో.. కెసిఆర్ సచ్చుడో' అనే గొప్ప త్యాగ నిరతితో దీక్షను చేపట్టి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నారు. తెలంగాణ చరిత్రలో ఘనమైన ఈ ఘట్టాన్ని పురస్కరించుకొని దీక్షా దివాస్‌ను పెద్దఎత్తున నిర్వహించాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దీనికి సంబంధించి ఆయన ఈరోజు పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జిల్లా అధ్యక్షులు మరియు పార్టీ జనరల్ బాడీ సభ్యులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, దీక్షా దివాస్ నిర్వహణకు సంబంధించిన మార్గదర్శనం చేశారు.
దీక్షా దివాస్ నిర్వహణకు ముందుగా, ఈ నెల 26వ తేదీన అన్ని జిల్లాల పార్టీ కేంద్రాల్లో ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశాలు నిర్వహించుకోవాలని కేటీఆర్ సూచించారు. ఈ సమావేశాలకు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు సహా ఇతర కీలక నాయకులందరినీ ఆహ్వానించాలని ఆయన ఆదేశించారు. ఈ సన్నాహక సమావేశాల ముఖ్య ఉద్దేశం, నవంబర్ 29న పార్టీ ఘనంగా నిర్వహించే దీక్షా దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కార్యాచరణ ప్రణాళికను రూపొందించడమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. నవంబర్ 29న జరిగే దీక్షా దివాస్ కార్యక్రమాన్ని అన్ని జిల్లా కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల్లోనే నిర్వహించాలి. ఈ సందర్భంగా ఒక రోజు ముందుగా, అంటే 28వ తేదీ సాయంత్రంలోగా జిల్లా కేంద్రాలు, పట్టణాలను బ్యానర్లు, ఫ్లెక్సీలతో అలంకరణ పూర్తి చేయాలి. పార్టీ కార్యాలయం ప్రాంగణాన్ని కూడా సుందరంగా అలంకరించాలి. జిల్లాలోని ముఖ్య నాయకులందరికీ ప్రత్యేకంగా సమాచారం అందించి, కనీసం 1000 మంది కీలక పార్టీ నేతలతో ఈ సమావేశాన్ని నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకోవాలి. మొదటగా తెలంగాణ తల్లికి, అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించిన తర్వాత, కార్యక్రమం ప్రారంభానికి గుర్తుగా కెసిఆర్ గారి భారీ కటౌట్‌కు పాలాభిషేకం చేయాలి.
దీక్షా దివాస్ సందర్భంగా జరిగిన అనేక కీలక సంఘటనలు, వార్తలు, పరిణామాల సమాహారంతో కూడిన ఫోటో ప్రదర్శనను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. ఈ ఫోటోలను పార్టీ కేంద్ర కార్యాలయం జిల్లాకు పంపిస్తుంది. వీటితో పాటు, స్థానిక జిల్లాల్లో దీక్షా దివాస్ సందర్భంగా జరిగిన సంఘటనల ఫోటోలు, వార్తా కవరేజ్ క్లిప్పింగ్‌లతో మరొక ఉప విభాగాన్ని కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. కేవలం రాజకీయ ఉపన్యాసాలు కాకుండా, ఆనాటి ఉద్యమ స్మృతులను, ముఖ్యంగా దీక్షా దివాస్ వివరాలను అందించేలా మాట్లాడే వక్తలను ఆహ్వానించాలని, వారి సమయాన్ని ఇప్పుడే నిర్ధారించుకోవాలని కేటీఆర్ సూచించారు. దీక్షా దివాస్ రోజున పండ్ల పంపిణీ, వీలుంటే అన్నదానం లాంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టవచ్చు. హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో ప్రత్యేకంగా పండ్ల పంపిణీ చేయనున్నారు. అలాగే, పార్టీ యూత్ మరియు విద్యార్థి విభాగం తరపున ప్రతి యూనివర్సిటీలో దీక్షా దివాస్ కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ సందర్భంగా వారు దీక్షా దివాస్ పేరుతో, కెసిఆర్ గారి చిత్రంతో కూడిన ప్రత్యేక టీ-షర్టులను ధరించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# అనర్హత నోటీసు

## మరికొంత సమయం కోరనున్న దానం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః పార్టీ ఫిరాయింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబును కలిశారు. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. అనంతరం ఆయన స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను కలిసే అవకాశం ఉంది. స్పీకర్ ఇచ్చిన అనర్హత నోటీసుకు సమాధానం ఇచ్చేందుకు మరికొంత సమయం కోరనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ విషయంపై ఏఐసీసీ పెద్దలతో దానం సంప్రదింపులు చేశారు. ఎమ్మెల్యేగా రాజీనామా, ఇతర అంశాలపై చర్చించినట్లు సమాచారం. తాను రాజీనామా చేస్తే.. తిరిగి తనకే టికెట్ ఇవ్వాలని అధిష్ఠానాన్ని కోరినట్లు తెలుస్తోంది. అనర్హత వేటు వేసేందుకు అవకాశం ఉంటే రాజీనామా చేస్తానని సన్నిహితులకు దానం చెప్పినట్లు సమాచారం. పార్టీ ఫిరాయింపు ఫిర్యాదులకు సమాధానాలు ఇవ్వాల్సిందిగా ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ మరోసారి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 23వ తేదీలోగా సమాధానాలను అఫిడవిట్ రూపంలో స్పీకర్ కార్యాలయంలో అందజేయాలని వాటిలో సూచించారు.

## ఉప ఎన్నికలు వస్తే.. మళ్లీ పోటీ చేస్తా : కడియం శ్రీహరి

తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై ఈ నెల 23వ తేదీలోపు సమాధానం ఇవ్వాలని స్పీకర్ నోటీసు ఇచ్చినట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఈ నోటీసులపై మరింత సమయం కావాలని స్పీకర్‌ను కోరినట్లు పేర్కొన్నారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. స్పీకర్ ఇచ్చిన సమయంలోగా వివరణ ఇస్తానని వెల్లడించారు. స్పీకర్ నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పారు. "నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్నాను. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి పెద్దఎత్తున అభివృద్ధి ఫలాలు అందుతున్నాయి. ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను. కడియం శ్రీహరి భయపడడు. ఉప ఎన్నికలు వచ్చిన పక్షంలో కచ్చితంగా మళ్లీ పోటీ చేస్తా. ప్రజలు ఆశీర్వదిస్తారన్న నమ్మకం నాకు ఉంది" అని కడియం అన్నారు.

# దమ్ముంటే ఆధారాలతో నిరూపించు... లేదంటే క్షమాపణ చెప్పు

● మీ ఫ్రీహోల్డ్ జీవోల వెనుకున్న 'రూ. లక్షల కోట్ల మతలబు' ఏంటి...? ● ఏ ప్రభుత్వ భూమిని అమ్మకానికి పెట్టలేదు... ముందు వాస్తవాలు తెలుసుకో ● 9292 ఎకరాల ఇండస్ట్రియల్ పార్కుల్లో... పరిశ్రమలకు ప్లాటింగ్ చేసింది 4740 ఎకరాలే ● రాష్ట్రానికి కొత్తగా పెట్టుబడులు రావద్దనేదే మీ అజెండా... అర్థమవుతుంది... ● హరీష్ రావు 'అవాస్తవాల'పై మంత్రి శ్రీధర్ బాబు స్ట్రాంగ్ కౌంటర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : 'ఆరోపణలు చేయడం, అబద్ధాలు ప్రచారం చేయడం బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య' అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మండిపడ్డారు. తిమ్మిని బమ్మిని చేయడంలో వారిని మించిన వారు మరొకరు లేరని మరోసారి నిరూపించుకున్నారంటూ శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో ఎద్దేశా చేశారు. వారు పదేపదే ప్రస్తావిస్తున్న రూ.5 లక్షల కోట్ల స్కాం ఆరోపణ పూర్తిగా నిరాధారం, అవాస్తవమని మరోసారి స్పష్టం చేశారు. దమ్ముంటే ఆధారాలను బయటపెట్టి మాట్లాడాలని సవాలు విసిరారు. లేదంటే.. మీరు పదే పదే చేస్తున్న ప్రచారం కేవలం పచ్చి అబద్ధం, రాజకీయ దురుద్దేశం అని ఒప్పుకుని రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 'మీరు అధికారం కోల్పోయారనే బాధతో రూ. 5 లక్షల కోట్ల స్కాం అంటూ పాత రికార్డును పదే పదే వాయించే బదులు... మీరు ఆగస్టు 2023లో తెచ్చిన ఫ్రీహోల్డ్ జీవోల (19, 20, 21) వెనుక ఉన్న 'రూ. లక్షల కోట్ల మతలబు' గురించి ముందు రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి' అని ఆయన డిమాండ్ చేశారు. గతంలో మంత్రిగా సుదీర్ఘ అనుభవమున్న హరీష్ రావు తమ ప్రభుత్వంపై ఇలాంటి చౌకబారు ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. పారదర్శకంగా రాష్ట్ర ఖజానాకు రూ. 4వేల కోట్ల నుంచి రూ.5 వేల కోట్ల వరకు ఆదాయాన్ని సమకూర్చేందుకు తాము ప్రయత్నిస్తుంటే... స్కాంలు చేసి చేసి అలవాటైన బీఆర్ఎస్ నేతలకు మాత్రం ఇది మింగుడు పడటం లేదన్నారు. సరిగ్గా అసెంబ్లీ ఎన్నికలకు నాలుగు నెలల ముందు ప్రభుత్వ లీజ్ ల్యాండ్స్ కు ఫ్రీహోల్డ్ రైట్స్ ఇచ్చి, 100 శాతం, 200 శాతం ఛార్జీలు విధించి మీరు వసూలు చేద్దామనుకున్న రూ.లక్షల కోట్ల సంగతేంటంటూ ప్రశ్నించారు. అసలు ప్రభుత్వంతో సంబంధం లేని సీఎం రేవంత్ రెడ్డి సోదరులపై ఆరోపణలు చేస్తే రాష్ట్ర ప్రజలు నమ్ముతారనే భ్రమ నుంచి బయటకు రావాలని బీఆర్ఎస్ నేతలకు సూచించారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా యువతకు ఉద్యోగాలు దక్కకుండా ఎందుకు అడ్డుకుంటున్నారో సమాధానం చెప్పాలని నిలదీశారు.
వాస్తవాలను దాచిపెట్టి తమ ప్రభుత్వం 9292 ఎకరాలు అమ్మకానికి పెట్టిందంటూ తమపై దుష్ప్రచారం చేస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఈ భూముల్లో పరిశ్రమలకు ప్లాటింగ్ చేసిన ఏరియా లేదా ఫ్రీ హోల్డ్ ప్రాపర్టీస్ కేవలం 4,740 ఎకరాలేనని, ఇవి పూర్తిగా ప్రైవేట్ వ్యక్తులకు చెందిన భూములని స్పష్టం చేశారు. మిగిలిన భూములు రోడ్లు, డ్రైయినేజీ లాంటి మౌలిక సదుపాయాల కల్పనకు వినియోగించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా నిజనిజాలు తెలుసుకుని మాట్లాడాలని హితవు పలికారు.

# చెరుకు రైతుల సమస్యలపై ఉన్నతాధికారుల కమిటీ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసి పరిష్కారాలు సూచించేందుకు ఉన్నతాధికారులతో ఒక కమిటీని ఏర్పాటు చేస్తున్నట్టు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. శనివారం నాడు సచివాలయంలో ఆయన చెరుకు రైతులు, పరిశ్రమల ప్రతినిధులు, చెరుకు అభివృద్ధి మండళ్ల (సిడిసి) ఛైర్మన్లతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. తెలంగాణలో ఏటా చెరుకు సాగు విస్తీర్ణం తగ్గుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందని ఆయన అన్నారు. అదే సమయంలో రాష్ట్రంలోని చక్కెర పరిశ్రమల సమస్యలు కూడా పరిష్కరించాలన్న సంకల్పంతో సిఎం రేవంత్ రెడ్డి ఉన్నారని శ్రీధర్ బాబు తెలిపారు. సమావేశంలో ప్రస్తావనకు వచ్చిన ప్రధాన అంశాలపై అందరితో చర్చించి నివేదిక రూపొందించేందుకు ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక కమిటీని నియమిస్తున్నట్టు ఆయన వెల్లడించారు. ఇందులో సంబంధిత శాఖల అధికారులు, చక్కెర పరిశ్రమల ప్రతినిధులు కూడా ఉంటారని చెప్పారు. ఈ కమిటీ ఇతర రాష్ట్రాల్లో చెరుకు రైతులకు అందుతున్న ప్రయోజనాలు, రాయితీలపై అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరలో నివేదిక అందిస్తుందని శ్రీధర్ బాబు తెలిపారు. ప్రతి క్వింటాలు సన్న ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.500 బోనస్ ను చెరుకు పంటకు కూడా వర్తింపచేయాలని రైతులు కోరుతున్న విషయం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని శ్రీధర్ బాబు అన్నారు. చెరుకు హార్వెస్టర్ యంత్రాలపై గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం 50 శాతం సబ్సిడీని ఇవ్వగా ఆ తర్వాత వచ్చిన బిఆరెస్ ప్రభుత్వం ఆ రాయితీని తొలగించిన విషయం రైతులు చెబ్తున్నారని ఆయన వెల్లడించారు. కూలీల సమస్య వల్ల చెరుకు నరకడం రైతులకు సమస్యగా మారిందని అన్నారు. తన నియోజకవర్గం మంథనిలో పత్తి తీసే కూలీల కొరత వల్ల ఛత్తీస్ గఢ్, మహారాష్ట్ర నుంచి లేబర్ వస్తున్న విషయం తనకు తెలుసునని శ్రీధర్ బాబు వివరించారు. డ్రిప్ ఇరిగేషన్ రాయితీని చెరుకు పంటకు కొనసాగించాలని రైతులు కోరుతున్న విషయంపై కూడా అధికారుల కమిటీ నివేదిక ఇస్తుందని తెలిపారు. డ్రిప్ పరికరాల వల్ల ప్రతి ఎకరానికి 8-9 టన్నుల దిగుబడి పెరుగుతుందని అధికారులు చెబ్తున్నారని అన్నారు. చెరుకు రవాణా ఛార్జీలను కొంత మేరకు భరించే అంశాన్ని కూడా కమిటీ అధ్యయనం చేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణలోని ప్రైవేటు రంగ చక్కెర పరిశ్రమలను కాపాడు కుంటామని తెలిపారు. నిజాం షుగర్స్ పునరుద్ధరణ విషయంలో వారి అనుభవాన్ని వినియోగించుకుంటామని తెలిపారు. కార్మికులు, రైతుల శ్రేయస్సుకు తమ ప్రభుత్వం అన్ని విధాలా కట్టుబడి ఉందని వివరించారు. ఏపీలో చక్కెర రికవరీ శాతం 9 శాతం ఉండగా, రాష్ట్రంలో 11 శాతం వరకు వస్తుండటం సంతోషం కలిగించే అంశమని చెప్పారు. చెరుకు విస్తీర్ణం పెరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని శ్రీధర్ బాబు వెల్లడించారు. సమావేశంలో తెలంగాణా పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ ఛైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేశ్ షెట్కార్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సంజయ్ కుమార్, చక్కెర పరిశ్రమల డైరెక్టర్ నర్సిరెడ్డి, పలువురు అధికారులు, పరిశ్రమల ప్రతినిధులు, సిడిసి ఛైర్మన్లు, రైతులు పాల్గొన్నారు.

## ప్రపంచ వేదికపై భారత్ ముద్ర!

దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్బర్గ్ వేదికగా జరుగుతున్న చారిత్రక జి20 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి పర్యటన కేవలం దౌత్యపరమైన పెద్యూల్లో భాగం కాదు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అత్యంత శక్తివంతమైన 20 దేశాల కూటమికి సంబంధించిన ఈ సదస్సు మొదటిసారిగా ఆఫ్రికా ఖండంలో జరుగుతుండటం దీని ప్రాముఖ్యతను రెట్టింపు చేసింది. ఆఫ్రికన్ యూనియన్, భారతదేశం, బ్రెజిల్ మరియు చైనా వంటి దేశాల మద్దతుతో, జి20 కేవలం అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల ప్రయోజనాలను మాత్రమే కాకుండా, ప్రపంచ దక్షిణ దేశాల ప్రయోజనాలను కూడా ముందుకు తీసుకువెళ్లేలా చూస్తుంది. భారతదేశం మరియు దక్షిణాఫ్రికా రెండు దక్షిణ దేశాల మధ్య సహకారం, ద్వైపాక్షిక కార్యక్రమాలు మరియు జి20, బ్రిక్స్ లో తమ పాత్రల ద్వారా ఆఫ్రికన్ యూనియన్ అజెండాను ముందుకు తీసుకెళ్లడంలో చురుకైన పాత్ర పోషిస్తున్నాయి. ఈ రెండు దేశాలు భాగస్వామ్య అభివృద్ధి లక్ష్యాలపై దృష్టి సారించాయి మరియు ఆర్థిక వృద్ధి, స్థిరత్వం, ఆఫ్రికా మరియు అభివృద్ధి చెందుతున్న ప్రపంచ ప్రయోజనాలను సంయుక్తంగా ప్రోత్సహిస్తున్నాయి. న్యూఢిల్లీ మరియు ప్రిటోరియా (దక్షిణాఫ్రికా రాజధాని) ఆఫ్రికన్ మరియు అభివృద్ధి చెందుతున్న దేశాలపై ఉన్న అధిక రుణ భారం వారి అభివృద్ధికి ఒక అడ్డంకిగా గుర్తించాయి, ఈ సమస్యను పరిష్కరించాలని అవి గట్టిగా వాదిస్తున్నాయి. జి20 శిఖరాగ్ర సమావేశాలు భారతదేశానికి కేవలం దౌత్యపరమైన వేదికలుగా మాత్రమే కాకుండా, ప్రపంచ వేదికపై తన ఆర్థిక, రాజకీయ, సాంకేతిక ఆకాంక్షలను సాధించుకోవడానికి శక్తివంతమైన సాధనాలుగా ఉపయోగపడుతున్నాయి. ప్రపంచ జీడీపీలో 85% వాటాను కలిగి ఉన్న ఈ కూటమిలో పాల్గొనడం వల్ల, భారతదేశం అంతర్జాతీయ ఆర్థిక సంస్థలైన ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్ వంటి వటిలో తన ప్రాతినిధ్యం మరియు వాటా పెంపులని నిరంతరం వాదించగలుగుతోంది. అభివృద్ధి చెందిన దేశాలపై ఈ వేదికపై ఒత్తిడి తీసుకురావడం ద్వారా, ప్రపంచ ఆర్థిక పాలనలో భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు పెద్ద పాత్ర లభించేలా ఇది కృషి చేస్తుంది. అంతే కాకుండా, రుణ ఉపశమనం వంటి కీలక అంశాలను జి20 లో ప్రస్తావించడం ద్వారా, భారత్ తన పొరుగు దేశాలతో సహా ప్రపంచ దక్షిణ దేశాల ఆర్థిక స్థిరత్వాన్ని అందించడంలో సహాయకారిగా నిలుస్తోంది.

జి20 అనేది కేవలం సంపన్న దేశాల క్లబ్ కాకుండా, ప్రపంచంలోని అన్ని ప్రాంతాల ఆకాంక్షలను ప్రతిబింబించాలని భారత్ బలంగా వాదిస్తుంది. దీనికి నిదర్శనంగా, 2023లో భారతదేశ అధ్యక్షతన జరిగిన ఢిల్లీ సదస్సులో ఆఫ్రికన్ యూనియన్ను జి20లో శాశ్వత సభ్యదేశంగా చేర్చడం ఒక చారిత్రక విజయం. ఈ చర్య ద్వారా, భారతదేశం ప్రపంచ దక్షిణ దేశాల బలమైన నాయకుడిగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. వాతావరణ మార్పులు, ఆహార భద్రత, ఇంధన మార్పు మరియు ఉగ్రవాదం వంటి ప్రపంచ సమస్యలపై చర్చలలో, భారతదేశం ఎల్లప్పుడూ అభివృద్ధి చెందుతున్న దేశాల దృక్పథాన్ని, నిధులు, సాంకేతిక అవసరాలను బలంగా వినిపించగలుగుతుంది.

సాంకేతిక రంగంలో భారతదేశం సాధించిన పురోగతిని ప్రపంచానికి తెలియజేయడానికి %+%20 సమావేశాలు గొప్ప అవకాశం కల్పిస్తాయి. 2023 సదస్సులో, భారతదేశం తన యూపీఐ, ఆధార్ వంటి డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ విజయాలను ప్రపంచ నాయకులకు ప్రదర్శించింది. ఈ వ్యవస్థలను ఇతర దేశాలు అనుసరించడానికి ఇది ప్రేరణగా నిలిచింది, తద్వారా భారత్ యొక్క సాంకేతిక ప్రామాణికత పెరుగుతోంది. అంతేకాక, భారతదేశం చొరవతో %+%20లో అంతర్జాతీయ జీవ ఇంధన కూటమి ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇది ఇంధన భద్రత, వాతావరణ మార్పులపై పోరాటంలో భారతదేశం నాయకత్వ సామర్థ్యాన్ని అంతర్జాతీయంగా ప్రదర్శించింది.

జి20 సదస్సుల సందర్భంగా ప్రపంచాధినేతలు ఒకేచోట ఉండటం వల్ల, ద్వైపాక్షిక సమావేశాలు ఏర్పాటు చేయడం చాలా సులభం. ముఖ్యమైన ఆర్థిక మరియు వ్యూహాత్మక ఒప్పందాలపై చర్చలు జరపడానికి, సామరస్య పూర్వక సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి ఇది ఉపకరిస్తుంది. ఈ విధంగా, జి20 సమావేశాలు భారతదేశానికి ఆర్థిక సంస్కరణల్లో భాగస్వామ్యం, అంతర్జాతీయ వేదిక నాయకత్వం, సాంకేతిక ఆవిష్కరణలను ప్రదర్శించడం, వ్యూహాత్మక దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి శక్తివంతమైన మార్గాన్ని అందిస్తాయి. ఈ జి20 సదస్సు ఆఫ్రికా గడ్డపై జరుగుతున్నందున, ఇది భారత్-ఆఫ్రికా సంబంధాలకు అపారమైన ప్రాధాన్యతనిస్తుంది. భారతదేశం ఆఫ్రికాను కేవలం ఒక వ్యాపార భాగస్వామిగా కాకుండా, సహజమైన మిత్రుడిగా పరిగణిస్తుంది. ఆఫ్రికన్ యూనియన్ జి20లో శాశ్వత సభ్యత్వం కల్పించడంలో భారత్ పోషించిన కీలక పాత్రతో, ఆఫ్రికా ఖండంలో భారత్ పట్ల విశ్వాసం, సంఘీభావం పెరిగాయి. ఈ పర్యటన ద్వారా మోదీ, ఆఫ్రికాలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్య, ఆరోగ్యం మరియు డిజిటల్ టెక్నాలజీ రంగాలలో భారత పెట్టుబడులను, సహకారాన్ని మరింత పెంచడానికి హామీ ఇవ్వనున్నారు. అలాగే, దక్షిణాఫ్రికాలో నివసిస్తున్న భారతీయ సంతతి ప్రజలతో సమావేశమై, వారిని భారతదేశ అభివృద్ధిలో చురుకుగా పాల్గొనమని కోరడం ద్వారా మానవ సంబంధాల ద్వారా భారతదేశం యొక్క స్థాన ప్రాముఖ్యత పెరుగుతుంది. అయితే, ఈ సదస్సు ఎంత కీలకమైనదైనా, కొన్ని సవాళ్లు భారత్కు మరియు జి20 కి కూడా ఎదురవుతున్నాయి. కొన్ని కీలక దేశాల అధినేతలు గైర్హాజరీ కావడం, మరియు ఉక్రెయిన్ యుద్ధం వంటి భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు కారణంగా, జి20 లో సమగ్ర ఏకాభిప్రాయం సాధించడం కష్టమవుతుంది. అంతేకాకుండా, అభివృద్ధి చెందుతున్న దేశాలకు వాతావరణ మార్పులపై పోరాడటానికి, రుణ భారాన్ని తగ్గించడానికి అవసరమైన నిధులు, సాంకేతికతను అభివృద్ధి చెందిన దేశాలు అందించే విషయంలో ఇప్పటికీ అంతరం ఉంది. ఈ అంతరాన్ని తగ్గించడానికి, గ్లోబల్ సౌత్ ప్రయోజనాలను బలంగా ముందుకు తీసుకువెళ్లడానికి భారత్ కృషి చేయవలసి ఉంది. ముగింపులో, జోహన్నెస్బర్గ్లో మోదీ పర్యటన కేవలం దౌత్యపరమైన ముగింపు కాదు. ఇది ప్రపంచ మార్పులకు, సమ్మిళిత అభివృద్ధికి భారత్ యొక్క నిబద్ధతను తెలియజేసే ఒక శక్తివంతమైన ప్రకటన. అభివృద్ధి చెందుతున్న దేశాల తరపున నాయకత్వం వహించడానికి భారతదేశానికి ఈ సదస్సు ఒక నిర్ణయాత్మక మలుపుగా ఉపయోగపడుతుంది. జి20 తొలి ఆఫ్రికా సదస్సులో భాగస్వామ్యం వహించడం ద్వారా, భారత్ తనను తాను అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య వారధిగా నిరూపించుకోవాలని చూసింది. ముఖ్యంగా, ఆఫ్రికన్ యూనియన్కు జి20లో శాశ్వత సభ్యత్వం కల్పించడంలో భారత్ కీలక పాత్ర పోషించడం, దక్షిణ దేశాల ఆకాంక్షలకు భారత్ నాయకత్వం వహిస్తుందని స్పష్టం చేసింది. ఆర్థిక సంస్కరణలు, వాతావరణ న్యాయం, రుణ ఉపశమనం మరియు డిజిటల్ టెక్నాలజీ భాగస్వామ్యం వంటి కీలక అంశాలపై భారతీయ దృక్పథాన్ని బలంగా వినిపించడానికి ఈ వేదిక దోహదపడింది. ఈ పర్యటన ద్వారా, మోదీ బహుళ వేదికలను సమర్థవంతంగా ఉపయోగించుకుని, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేసుకున్నారు. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు మరియు ఏకాభిప్రాయ సాధనలో సవాళ్లు ఉన్నప్పటికీ, ఈ సదస్సులో భారతదేశం యొక్క క్రియాశీల పాత్ర అంతర్జాతీయ వ్యవహారాలలో ఒక నిర్ణయాత్మక శక్తిగా దాని స్థానాన్ని సుస్థిరం చేస్తుంది. భారతదేశం యొక్క సాంకేతిక పరిష్కారాలు, సాంస్కృతిక దౌత్యం మరియు ప్రపంచ శ్రేయస్సు పట్ల నిబద్ధత ప్రపంచవ్యాప్తంగా సానుకూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. మొత్తం మీద, జోహన్నెస్బర్గ్లో మోదీ పర్యటన, అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రయోజనాలను నిలబెట్టడంలో, మరియు ప్రపంచ సమస్యలకు పరిష్కారాలను కనుగొనడంలో భారతదేశం యొక్క నాయకత్వ సామర్థ్యాన్ని ప్రదర్శించడానికి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. ఈ సదస్సు, ప్రపంచ భవిష్యత్తును రూపొందించడంలో భారత్ యొక్క పాత్ర ఇకపై నిర్ణయాత్మకంగా ఉంటుందని సందేశాన్ని కూడా ఇస్తుంది.

# మానవాళి దాహార్తి తీర్చిన మహనీయుడు!

- భౌతికంగా లేకపోయినా, మానవాళికి అందుతున్న దివ్యమైన ఆశీస్సులు
- అనంత త్రాగునీటి కష్టాలను కడతేర్చిన జల ప్రసాదం
- ప్రజల దాహార్తిని తీర్చిన అపురూప దైవ సంకల్పం
- విద్య, వైద్యం, ప్రకృతి వైపరీత్యాల సహాయంలో అమోఘం
- సమాజంలో మంచి నడవడిక , నిస్వార్థ సేవా భావాన్ని పెంచాలనేది బాబా ఆశయం



**తేజస్విని**
**హైదరాబాద్**

శ్రీ సత్యసాయిబాబా అద్భుతమైన జీవితాన్ని, ముఖ్యంగా వారు చేసిన నిస్వార్థ సేవను గుర్తుచేసుకుంటూ, వారి శతజయంతి ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నాయి. బాబా భౌతికంగా లేకపోయినా, వారి దివ్యమైన ఆశీస్సులు, మానవాళికి వారు అందించిన సేవలు నేటికీ కోట్లాది మంది జీవితాలలో వెలుగునిస్తున్నాయి. వారి జీవితం, ప్రతి అడుగు ఒక దైవీయ సందేశంగా, నిస్వార్థ సేవకు నిదర్శనంగా నిలిచింది. ఈ మహనీయుడు అందించిన సేవల్లోకెల్లా అత్యంత ముఖ్యమైనది మరియు అసాధారణమైనది త్రాగునీటి సరఫరా కార్యక్రమం. ఇది కేవలం ఒక సేవా కార్యక్రమం కాదు, లక్షలాది మంది ప్రజల దాహార్తిని తీర్చిన అపురూపమైన దైవ సంకల్పం.

బాబా జన్మించిన పుట్టపర్తి ఉన్న అనంతపురం జిల్లాలో, కొన్ని దశాబ్దాల క్రితం, త్రాగునీటి కొరత తీవ్రంగా ఉండేది. వేసవిలో ప్రజలు మైళ్ళ దూరం నడిచి ఒక కుండ నీటి కోసం కష్టపడేవారు. ఈ దయనీయ పరిస్థితిని చూసి చలించిన బాబా, వారికి నీటిని అందించాలని సంకల్పించారు. కేవలం పుట్టపర్తికే కాక, యావత్ అనంతపురం జిల్లాకు తాగునీరు అందించే బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించారు. పనులు ప్రారంభమై, వేలాది కిలోమీటర్ల పైపులైన్లు, పంపులు, పెద్ద ట్యాంకులు నిర్మించబడ్డాయి. అనేక గ్రామాలకు సురక్షితమైన త్రాగునీరు వారి ఇళ్ళ దగ్గరకే చేరింది. ప్రజలు కరువు నుండి విముక్తులయ్యారు.

తరువాత, ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్నగర్, మెదక్ జిల్లాలకు కూడా విస్తరించింది. అక్కడ కూడా వందలాది గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి ఉండేది. బాబా వారి ప్రేరణతో, ఈ ప్రాంతాలకు సైతం శుద్ధిచేసిన నీటిని సరఫరా చేసే భారీ ప్రాజెక్టులు పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా దాదాపు 730 గ్రామాలకు పైగా త్రాగునీరు అందించబడింది. బాబా వారు జీవించి ఉన్న కాలంలోనే, లక్షలాది మందికి శుభ్రమైన త్రాగునీరు అందించడం ద్వారా, కరువు పీడిత ప్రాంతాలలో జీవన ప్రమాణాలను పెంచడంలో కీలకపాత్ర పోషించారు. ఇది బాబా చేసిన అద్భుతాలలో ఒకటిగా ప్రజలు భావిస్తారు. భగవంతుడే స్వయంగా వచ్చి దాహార్తిని తీర్చినట్లుగా ప్రజలు ఆయనను పూజిస్తారు.

శ్రీ సత్యసాయిబాబా సేవలు కేవలం త్రాగునీటి సరఫరాకే పరిమితం కాలేదు. విద్య, వైద్యం, ప్రకృతి వైపరీత్యాల సహాయం, విలువలతో కూడిన జీవనం వంటి అనేక రంగాలలో వారు చేసిన కృషి అపారం. వారు మానవ సేవే మాధవ సేవ అనే సూత్రానికి నిజమైన రూపంగా నిలిచారు. బాబా అత్యంత ప్రాధాన్యతనిచ్చిన మరో రంగం విద్య. పుట్టపర్తిలో శ్రీ సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయర్ లెర్నింగ్ అనే ఉన్నత విద్యా సంస్థను స్థాపించారు. ఈ విశ్వవిద్యాలయం దేశంలోనే అగ్రశ్రేణి విద్యా సంస్థలలో ఒకటిగా గుర్తింపు పొందింది. ముఖ్యంగా ఇక్కడ కిండర్ గార్టెన్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు అన్ని కోర్సులను విద్యార్థులకు పూర్తి ఉచితంగా అందిస్తారు. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలే కాకుండా, సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే ఐదు మానవ విలువల ఆధారంగా వ్యక్తిత్వ వికాసాన్ని బోధిస్తారు. విద్య అనేది జ్ఞానంతో పాటు, మంచి నడవడికను, నిస్వార్థ సేవా భావాన్ని పెంచాలనేది బాబా ఆశయం. అనంతపురంలో మహిళల కోసం ప్రత్యేకంగా ఒక ఉన్నత విద్యా సంస్థను కూడా స్థాపించారు.

బాబా స్థాపించిన వైద్య సేవలు పేద ప్రజలకు వరం లాంటివి. పుట్టపర్తిలో మరియు బెంగళూరులో ఉన్న శ్రీ సత్యసాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైయర్ మెడికల్ సైన్సెస్ (సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు) ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందిస్తున్నాయి. ఈ ఆసుపత్రులలో గుండె, మూత్రపిండాలు, నరాలు, ఎముకలకు సంబంధించిన అత్యంత క్లిష్టమైన ఆపరేషన్లు మరియు చికిత్సలు కూడా పేద ప్రజలకు పూర్తిగా ఉచితంగా చేస్తారు. లక్షలాది మంది ప్రజలు ఈ ఉచిత వైద్య సేవలను అందుకుని కొత్త జీవితాలను పొందారు. పేదరికం కారణంగా వైద్యం అందక ఏ ఒక్కరూ బాధపడకూడదనేది బాబా సంకల్పం. దీనితో పాటు గ్రామీణ ప్రాంతాలలో లక్షలాది మందికి సాధారణ వైద్య సేవలు అందించడానికి కూడా చిన్న ఆసుపత్రులు, వైద్య శిబిరాలు నిర్వహించారు.

దేశంలో లేదా ప్రపంచంలో ఎక్కడ ప్రకృతి వైపరీత్యాలు వచ్చినా, శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, సేవాదళ్ సభ్యులు సహాయక చర్యల్లో ముందుండేవి. గుజరాత్లో భూకంపం వచ్చినప్పుడు, ఒడిశాలో తుఫాను వచ్చినప్పుడు, వరదలు సంభవించినప్పుడు బాబా ప్రేరణతో వేలాది మంది వాలంటీర్లు బాధితులకు ఆహారం, వస్త్రాలు, వైద్యం, తాత్కాలిక ఆశ్రయం వంటి సహాయాలను అందించారు. ఈ సేవలు మానవత్వానికి, దయకు నిదర్శనంగా నిలిచాయి. ఇవన్నీ బాబా బోధించిన ప్రేమ, సేవ అనే తత్వానికి ప్రతీకలు. ఈ విధంగా శ్రీ సత్యసాయి బాబా వారి జీవితం మరియు సేవలు కేవలం ఆధ్యాత్మికంగానే కాక, సమాజంలో విద్య, వైద్యం, త్రాగునీరు వంటి ప్రాథమిక అవసరాలను తీర్చడంలో దైవీయ మార్గదర్శకత్వం వహించాయి.శ్రీ సత్యసాయిబాబా బోధనల సారాంశం అంతా ప్రేమ, సేవ అనే రెండు మూల స్తంభాలపై ఆధారపడి ఉంటుంది. వారు మతాలకతీతంగా, విశ్వజనీనమైన ఆధ్యాత్మిక విలువలను మానవాళికి అందించారు. ఆయన ముఖ్యంగా ఐదు మానవ విలువల గురించి బోధించారు: సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస. ఈ ఐదు విలువలు ప్రతి మానవుని అంతరంగంలో ఉంటాయని, వాటిని ఆచరించడం ద్వారానే ఒక వ్యక్తి పరిపూర్ణతను పొందగలడని చెప్పారు. సత్యంగా మాట్లాడటం, ధర్మాన్ని పాటించడం, ఇతరులతో ప్రేమగా మెలగడం, మనస్సులో శాంతిని నెలకొల్పడం, ఎవరికీ హాని చేయకుండా ఉండటం అనేవి ఈ విలువల ముఖ్య ఉద్దేశాలు. ఈ విలువలను విద్యార్థులకు పాఠ్యాంశాలలో చేర్చాలని వారు నొక్కి చెప్పారు.

బాబా ప్రధాన బోధనలలో మరొకటి 'మానవ సేవే మాధవ సేవ'. అంటే, తోటి మానవులకు, ముఖ్యంగా పేదలకు, అవసరంలో ఉన్నవారికి చేసే సేవ సాక్షాత్తు దేవునికి చేసే సేవతో సమానమని చెప్పారు. నిస్వార్థ సేవ ద్వారానే మనలోని దైవత్వాన్ని మనం గుర్తించగలమని, మరియు అహంకారాన్ని తొలగించుకోగలమని బోధించారు. ఆయన స్థాపించిన అన్ని సంస్థలు (విద్య, వైద్యం, జల సరఫరా) ఈ సేవా తత్వానికి నిదర్శనాలు. 'దేవుడు ప్రేమ స్వరూపం, ప్రేమయే దేవుడు' అని పదే పదే చెప్పేవారు. మనం ఇతరుల పట్ల ద్వేషాన్ని, అసూయను పెంచుకోకుండా, అందరినీ సమానంగా ప్రేమించడమే నిజమైన ఆధ్యాత్మిక సాధన అని బోధించారు. ఈ ప్రేమ అనేది కుటుంబానికి మాత్రమే పరిమితం కాకుండా, విశ్వమంతా విస్తరించాలని, అది నిస్వార్థంగా ఉండాలని చెప్పారు.

శ్రీ సత్యసాయిబాబా అన్ని మతాల సారాంశం ఒకటేనని, దేవుడు ఒక్కడేనని గట్టిగా నమ్మేవారు. 'అన్ని మతాల లక్ష్యం ఒక్కటే, అది దేవుడిని చేరడం' అని చెప్పారు. ఆయన ఉపదేశాలు, ప్రార్థనా మందిరాలు అన్ని మతాల వారికి ఆతిథ్యం ఇచ్చేవిగా ఉండేవి. మత సామరస్యాన్ని, ఐక్యతను ఆయన ఎంతగానో ప్రోత్సహించారు. అలాగే, 'నేను మీలో ఉన్నాను, మీరు నాలో ఉన్నారు' అని బాబా తరచుగా చెప్పేవారు. ప్రతి జీవిలోనూ భగవంతుడు ఉన్నాడని, కాబట్టి మనం ఎవరినీ బాధపెట్టకూడదని, అందరినీ గౌరవించాలని బోధించారు. మనలోని దైవత్వాన్ని మేల్కొల్పుకోవడమే జీవిత లక్ష్యమని చెప్పారు. ఈ విధంగా, శ్రీ సత్యసాయిబాబా వారి బోధనలు ఒక వ్యక్తిని మంచి పౌరుడిగా, ప్రేమ, దయ కలిగిన మానవుడిగా తీర్చిదిద్దడానికి ఉద్దేశించబడ్డాయి.శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలలో దేశ విదేశాల నుండి అనేకమంది ప్రముఖులు, రాజకీయ నాయకులు, ఆధ్యాత్మిక వేత్తలు, సినీ ప్రముఖులు మరియు పారిశ్రామిక వేత్తలు పాల్గొని, బాబా సేవలను, ఆశయాలను స్మరించుకుంటున్నారు. ఈ ఉత్సవాలలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ , సినీ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ వంటి ప్రముఖులు పాల్గొనడం ద్వారా, బాబా వారి ఆదర్శాలు సమాజంలోని అన్ని వర్గాలపైనా ఎంతగా ప్రభావం చూపాయో స్పష్టమవుతోంది.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ బాబా అందించిన సేవలను, ముఖ్యంగా గుజరాత్లో భూకంపం వచ్చినప్పుడు మరియు దేశంలోని ఇతర ప్రాంతాలలో విపత్తులు సంభవించినప్పుడు సేవా సంస్థలు అందించిన సహాయాన్ని ప్రశంసించారు. నీరు, విద్య, వైద్యం వంటి ప్రాథమిక అవసరాలను నిస్వార్థంగా అందించడంలో బాబా చూపిన దార్శనికత అద్భుతమని ఆయన అన్నారు. సినీ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ వంటి ప్రముఖులు, బాబా స్థాపించిన విద్యా సంస్థల ద్వారా లక్షలాది మంది యువత ఉన్నత విలువలతో కూడిన విద్యను పొందడం ఒక గొప్ప సాంస్కృతిక వారసత్వంగా అభివర్ణించారు. వీరంతా తమ ప్రాంతాలకు బాబా అందించిన జలసేవ, వైద్యసేవల గురించి బహిరంగంగా ప్రశంసించారు. శ్రీ సత్యసాయిబాబా ఒక గొప్ప దైవీయ స్ఫూర్తిగా, అద్భుతమైన మహనీయుడిగా ఎప్పటికీ గుర్తుండిపోతారు. ఆయన భౌతికంగా లేకపోయినా, ఆయన స్ఫూర్తి నేటికీ కోట్లాది మందిలో జీవించి ఉంది. ఆయన కేవలం బోధించి ఊరుకోలేదు, తాను చెప్పిన ప్రతి మాటను ఆచరించి చూపించారు. 'ప్రేమ, సేవ' అనే రెండు పదాలను ఆయన తన జీవితంలో అద్భుతంగా ఆవిష్కరించారు. ఆయన ఉచితంగా అందించిన వైద్యం, విద్య, త్రాగునీరు వంటి సేవలు, ఒక దైవ సంకల్పంగా, నిస్వార్థ ప్రేమకు నిదర్శనంగా నిలిచాయి. అందుకే, నేటికీ ప్రపంచ వ్యాప్తంగా ఆయన భక్తులు, అభిమానులు ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ శతజయంతి ఉత్సవాలు, బాబా చూపిన 'ప్రేమ మార్గం'ను అనుసరించడానికి, మరియు ఆ గొప్ప స్ఫూర్తిని రాబోయే తరాలకు అందించడానికి ఒక గొప్ప అవకాశంగా నిలుస్తున్నాయి.

# ఎట్టకేలకు గ్రామ ప్రథమపౌరుడి రాక ఖరారైంది !

- డిసెంబర్ రెండవ వారంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ కు ఆస్కారం
- బిసి రిజర్వేషన్ పై న్యాయపరమైన చిక్కులు తలెత్తడంతో కాస్తా ఆలస్యం
- కులాల వాటా కుదరక ముందే ఎన్నికల ముంగిటకు ప్రభుత్వం
- పదవుల కోసం అప్పుడే సందడిగా మారిన రాష్ట్ర వాతావరణం
- తమ గుర్తులు లేకున్నా అన్ని పార్టీలకు ఈ ఎన్నికలు ప్రతిష్ఠాకరం



**డా.పోలం సైదులు,**
**9441930361**

గ్రామంలో ప్రజాస్వామ్యం వికసించి,అది స్వయం సమృద్ధి సాధించినప్పుడే జాతి అభివృద్ధి చెందుతుందన్నారు మహాత్మ గాంధీ.అందుకే గ్రామాలలో ప్రజల భాగస్వామ్యంతో స్వయం పాలనగావించడానికి పంచాయితీరాజ్ వ్యవస్థను ఏర్పాటుచేశారు.ఎప్పుడైతే గ్రామాలు అభివృద్ధి చెందుతాయో అప్పుడే రాష్ట్రం,దేశం అభివృద్ధి దిశగా పయనిస్తాయి.గ్రామాభివృద్ధి అనేది కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహాయ సహకారాలతో ముడిపడి గ్రామపాలనగావించే గ్రామ ప్రథమపౌరుడు (సర్పంచ్)పై ఆధారపడి ఉంటుంది. బీసీల 42 శాతం రిజర్వేషన్స్ కారణంగా న్యాయపరమైన చిక్కులు తలెత్తడంతో కాస్తా ఆలస్యమైన ఎన్నో అవాంతరాలను అధిగమించి ఎట్టకేలకు ప్రభుత్వం నవంబర్ 17న జరిగిన కేబినెట్ సమావేశంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు గడుస్తున్న నేపథ్యంలో..డిసెంబర్ 1నుండి 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించి, డిసెంబర్ రెండవ వారంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వేసి స్థానికసంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది.

గ్రామాలలో విభిన్న రాజకీయపార్టీలకు చెందిన నాయకత్వం రిజర్వేషన్ పరంగా అభ్యర్థులను ఖరారుచేసి ఇప్పటికే ఎవరికీవారు అంతర్గత ప్రచారకార్యకలాపాలలో నిమగ్నమై ఉండటం గమనించవచ్చు.ఈ ఎన్నికలలో ఎన్నో వింతలను అంటే ఒకే కుటుంబానికి చెందిన ఇరువురి వ్యక్తులను అన్నా తమ్ముడు,అన్న చెల్లి,తల్లి కొడుకు,అత్త కోడలు బరిలో నిల్చోవడం లాంటి సంఘటనలను చూడవచ్చు.అలాగే ఈ ఎన్నికలలో ఒకవైపు అధికారపార్టీ తమ స్థానాన్ని సుస్థిరం చేసుకోవడానికి,మరొకవైపు ప్రతిపక్షపార్టీ బలోపేతం కావడానికి ప్రయత్నంలో భాగంగా డబ్బు ఏరులై పారనుంది.ఓటర్లను ఆకర్షించడానికి చేయని ప్రయత్నం అంటూ ఉండదు.ఎన్నో నెరవేరలేని హామీలుస్తూ,బ్రతిమిలాడుతూ,భయపెడుతూ,బహుమతులనిస్తూ ప్రచారం చేస్తుంటారు.వాస్తవానికి గ్రామాలలో ఎన్నికయ్యే సర్పంచ్ పైననే గ్రామాభివృద్ధి ఆధారపడి ఉంటుంది.

గ్రామ ప్రథమపౌరుడంటే ఇంటికి పెద్దదిక్కువలే గ్రామానికి పెద్ద.గ్రామప్రజలను తమ కుటుంబసభ్యులుగా భావించి నిరంతరం వారి క్షేమం,సంక్షేమం,అభివృద్ధికి పాటుపడుతుండాలి.అంతేగానీ ఏదో హోదాకోసమో ఆర్థికపరమైన వ్యాపారంగా భావించి లక్షలలో ఖర్చుపెట్టి వడ్డీతో సహా సంపాదించుకోవాలనో ఎన్నికలలో పోటీచేయవద్దు. గ్రామప్రజలు సైతం పార్టీలు,కులాలు,మతాలకతీతంగా డబ్బుకు ఎలాంటి ప్రాధాన్యతనివ్వకుండా,సేవాదృక్పథం కలిగిండి గ్రామాభివృద్ధికి పాటుపడే నాయకున్ని ఎన్నుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.ఏది ఏమైనప్పటికి ఫిబ్రవరి మాసం నుండి యావత్తు తెలంగాణ రాష్ట్రమంతట నూతనంగా సర్పంచులు,ఉపసర్పంచులు మరియు వార్డుమెంబర్లు నియామకం కాబోతున్నారు.కావున వారి విధుల నిర్వహణ,అభివృద్ధిపై సరైన అవగాహన ఏర్పర్చుకొని,గతంలో చరిత్ర సృష్టించిన కొన్ని విషయాలను పరిశీలిస్తూ అవగతం చేసుకుంటూ,ఉదాహరణకు

రంగారెడ్డి జిల్లా హాజిపల్లి గ్రామపంచాయతీకి గ్రామ ప్రథమపౌరురాలిగా ఎన్నికై గ్రామంలోని వీధులన్నీ సిమెంట్ రోడ్లతో నిర్మించి,ప్రతివీధికి భూ అంతర్భాగము ద్వారా మురికి కాలువలను నిర్మించి,ప్రతి ఇంటికి మరుగుదొడ్లు కట్టించి,పిల్లలకు పాఠశాలలను,అంగన్వాడీకేంద్రాలను,గ్రామపంచాయితీ భవనాన్ని,గ్రందాలయాన్నీ నిర్మించి 2008లో అప్పటి దేశ ప్రథమపౌరురాలు (రాష్ట్రపతి ) శ్రీమతి ప్రతిభా పాటిల్ గారి చేతుల మీదుగా 'నిర్మల గ్రామ పురస్కారాన్నీ' అందుకున్నారు.అదే సంవత్సరం నవంబర్ మాసంలో రాష్ట్రప్రభుత్వం నుండి 'శుభ్రం' అవార్డు పొందడం అనేది మిగతా గ్రామ ప్రథమపౌరులకు ఆదర్శం.అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గంగదేవిపల్లి,కరీంనగర్ జిల్లాలోని రామచంద్రపురం ,నిజామాబాద్ జిల్లాలోని అంకాపూర్ గ్రామం మరియు మహారాష్ట్రంలోని అహ్మద నగర్ జిల్లాలోని హైవేర్ బజార్ లో కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలిస్తే...

?గ్రామ సభలను విజయవంతంగా జరిపి,పలు సమస్యలకు పరిష్కార మార్గాలను చూపుతూ,ఆ సభలలో గ్రామంలోని ప్రతి ఒక్కరిని హాజరయ్యేటట్లు చేసి,గ్రామాభివృద్ధికి కృషి చేశారు.? గంగాదేవిపల్లిలో 18రకాల వివిధ కమిటీలను గ్రామసభ ద్వారా శుద్ధమైన త్రాగునీరు కమిటీ,పారిశుద్ధ కమిటీ,ఆరోగ్యా కమిటీ,సమాచార కమిటీలు మొదలగు వాటిని ఏర్పాటుచేసి ఎవ్వరికి ఏ విషయంలో సమస్య వచ్చిన,తగిన కమిటీలను సంప్రదించి సులభంగా పరిష్కరించుకునే విదంగా యంత్రాంగాన్నీ ఏర్పాటుచేసి అభివృద్ధికి దోహదపడటం జరిగింది.

? పాఠశాలకువెళ్ళే వయసు వచ్చిన బాలబాలికలను పాఠశాలలలో చేర్పించేటట్లు యంత్రాంగాన్ని తయారుచేసి గ్రామంలో 100 శాతం అక్షరాస్యత సాధించేందుకు కృషిచేస్తూ విజయవంతం కావడం. ? ప్రతిఇంటికి పరిశుభ్రమైన త్రాగునీరు అందేటట్లు చూడటం.? జనాభా నియంత్రణలో భాగంగా దంపతులను ఒక్కరు లేదా ఇద్దరు పిల్లలతో చాలని ప్రోత్సహిస్తూ ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్స్ చేయించడం.? గ్రామంలోని ప్రతి పసిపిల్లలకు ప్రభుత్వం తరుపున అందించే పోలియో చుక్కలు,టీకాలు,వివిధ వ్యాక్సిన్లు సకాలంలో అందరికి అందేటట్లు చూడటం.? గ్రామంలోని ప్రతి కుటుంబానికి బ్యాంకులో ఖాతా తెరిచి నగదు నమోదు చేసుకోవడానికి ప్రోత్సహించడం. ? గ్రామంలో పారిశుద్ధానికి అధిక ప్రాముఖ్యతనిస్తూ,ఎవ్వరికి ఎలాంటి అంటూ రోగాలు రాకుండా జాగ్రత్తా పడటం. ? గ్రామంలో అందరి సమేతంగా మద్యపానాన్ని నిషేధించి అభివృద్ధిలో పరుగులు తీసేవిదంగా తీర్చిదిద్దడం అనేది యావత్తు రాష్ట్రానికి ఆదర్శప్రాయంగా నిలిచింది. ఇలాంటి కార్యక్రమాల గురించి సర్పంచ్ బరిలో ఉన్నటువంటి అభ్యర్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. మరీ ముఖ్యంగా గ్రామాలలో జరిగే ఈ పంచాయితీ ఎన్నికలలో స్నేహపూరిత పోటీని కలిగివుండాలే తప్పా,ఒకరిపై ఒకరు వ్యక్తిగతంగా ఛాలెంజ్ గా తీసుకోని అధికధనాన్ని ఖర్చుచేసి,మద్యాన్ని ఏరులై పారిస్తూ,తను నష్టపోయి,ఇతరులను ఇబ్బందులపాలు చేయకుండా చూసుకోవాల్సిన భాద్యత వారిపైనే ఉన్నది .

గ్రామంలోని ప్రజలంతా కలిసికట్టుగా వుండి అభివృద్ధిని కాంక్షిస్తూ,వీలైతే ఇనానామాస్ గా ఎలాంటి ఎన్నికలు లేకుండా నిస్వార్థపరుడిని,గ్రామ క్షేమం,సంక్షేమం,అభివృద్ధిని కాంక్షించే వ్యక్తులను ఎన్నుకోవడం ఎంతో మంచి పరిణామం.ఎలాంటి కక్ష్యలు,కుట్రలు లేకుండా,ఎన్నికల అధికారులతో సహకరిస్తూ,పంచాయితీ ఎలక్షన్ లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన భాద్యత ప్రతి పౌరుడిపై వున్నది.ప్రశాంత వాతావరణంలో,మరెంతో ప్రశాంతంగా ఎన్నికలలో పాల్గొంటూ ఒక మంచివ్యక్తిని గ్రామ ప్రథమపౌరుడిగా ఎన్నుకోని గ్రామాభివృద్ధికి దోహదపడాలని ఆశిద్దాం.

# దేశమంతా నమో మంత్రం... దక్షిణాదిలో సీన్ రివర్స్

నరేంద్ర మోడీ అంటే బీజేపీ అని బీజేపీ అంటేనే నరేంద్రమోడీ అన్నట్లుగా నేడు కమల వికాశం సాగుతోంది. కానీ దక్షిణాదిలో మరీ ముఖ్యంగా వికాసానికి అవకాశమున్న తెలంగాణలో మాత్రం సీన్ రివర్స్ లో కొనసాగుతోంది. తాజాగా జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీజేపీకి వచ్చిన ఫలితాలతో ఈ ఆసక్తికరమైన చర్చ మొదలైంది. దేశవ్యాప్తంగా ప్రధాని మోదీ నమో మంత్రంతో ఊగిపోతూ తిరుగులేని విజయాలను సాధిస్తోంది కమలదళం. కానీ దక్షిణాదిలో మరీ ముఖ్యంగా తెలంగాణలో పూర్తి రివర్స్ ఫలితాలను ఎదుర్కొంటుడటమే ఎవరికీ అంతుచిక్కడం లేదు. ఏపీలో కూటమి సర్కార్ లో ఉండటం మినహా స్వతహాగా బీజేపీ అక్కడ బలపడింది లేదు. ఇక తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వకముందు వరకు బీజేపీ దూకుడుగా ఉండేది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత కాషాయదళంలో మునుపటి స్పీడు కనిపించడం లేదు. జూబ్లీహిల్స్ ఫలితాల్లో బీజేపీకి వచ్చిన ఓట్ల లెక్కలు ఈ విషయాన్ని చాలా స్పష్టంగా తెలియజేస్తున్నాయి. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మూడు పార్టీల మధ్య హోరాహోరీ పోటీ జరుగుతుందని అంతా ఊహించారు. అయితే ప్రచారపర్వంలోనే బీజేపీ మిగిలిన పార్టీలకన్నా వెనకబడిందన్న అంచనాలు తొలినుంచే కనిపించాయి. పార్టీలోని రాష్ట్ర అగ్రనేతల మధ్య సమన్వయలోపం కూడా స్పష్టంగా కనిపించింది. గత 2023 ఎన్నికల్లో ఇదే జూబ్లీహిల్స్ స్థానం నుంచి బీజేపీ పార్టీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డికి పోటీ చేసిన దీపక్ రెడ్డి 25 వేల ఓట్లు సాధించారు. కానీ ఈ ఎన్నికల్లో కేవలం 18 వేల ఓట్లతోనే సరిపెట్టుకున్నారు. ఈ స్థానంలో బీజేపీ ఓట్లు దాదాపు 7 వేలు ఇతర పార్టీలకు మళ్లిపోయాయని ఈ లెక్కలు రుజువు చేస్తున్నాయి.

దేశవ్యాప్తంగా బీజేపీ చాలా బలమైన స్థితిలో ఉంది. 2014 తర్వాత ఒక్కో రాష్ట్రాన్ని కైవసం చేసుకుంటూ దేశం మొత్తం కాషాయ జెండా రెపరెపలాడిస్తోంది. సొంతంగా కొన్ని రాష్ట్రాల్లోనూ మిత్రపక్షాలతో మరికొన్ని రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉంది. బీజేపీ అడుగు పెట్టిన ఏ రాష్ట్రమైనా కమలం జెండా ఎగరాల్సిందే అన్నట్లే పనితీరు కనిపిస్తోంది. కానీ తెలంగాణలో బీజేపీ రివర్స్ లో పయనిస్తుందా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 2018-23 మధ్య రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా, ప్రధాన పోటీ బీజేపీతోనే ఉండేది. ఆ సమయంలో విపక్షంగా ఉన్న కాంగ్రెస్ మూడోస్థానంలో మాత్రమే సరిపెట్టుకునేది. కానీ ఇప్పుడు బీజేపీ మూడోస్థానానికి పడిపోవడంపైనే చర్చ జరుగుతోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 8 స్థానాలు సాధించిన బీజేపీ అంతకు ముందు ఐదేళ్ల పనిచేసిన అనుభవంతో తెలంగాణలో ప్రత్యామ్నాయం అవుతుందని అంతా భావించారు. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా చతికిలపడింది. ఇక ఆ తర్వాత ఆరు నెలలకు జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో 8 సీట్లను గెలుచుకుంది. ఈ విజయంతో దాదాపు 70-80 నియోజకవర్గాలలో బీజేపీ విస్తరించిందని భావించారు. ఈ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయంగా బీజేపీ తెలంగాణలో ఎదుగుతుందని లెక్కలు వేశారు. కానీ ఇప్పుడు ఎక్కడా ఆ పరిస్థితి కనిపించడం లేదు. జూబ్లీహిల్స్ లో గత పార్లమెంటు ఎన్నికల్లో 40 వేల ఓట్లు బీజేపీకి వచ్చాయి. కానీ ఇప్పుడు అందులో సగం కూడా పడలేదు. దీంతో బీజేపీ పరిస్థితి తెలంగాణలో ఎలావుందో ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ఇక ఏపీ విషయానికి వస్తే ఉమ్మడి ఏపీలోనూ ఆంధ్ర ప్రాంతంలో బీజేపీ ప్రభావం నామ మాత్రంగానే ఉంది. విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కూటమి సర్కార్ లో బీజేపీ భాగస్వామీ అయినా కేంద్రంలో బలమైన ప్రధానిగా నరేంద్ర మోడీ ఉన్నా ఏపీలో పొత్తులపై ఆధారపడటం తప్పా బీజేపీ స్వతహాగా ఎదుగుతున్న పరిస్థితులు కనిపించడంలేదు. దీనికి కారణం ఉత్తరాది మాధిరిగా తెలుగు రాష్ట్రాలలో మత అజెండాను ప్రజలు పూర్తిగా అంగీకరించకపోవడం ఒక్క ఎత్తయితే ప్రజల్లో చరిష్మా ఉన్న నేత లేకపోవడం బీజేపీకి ఓ మైనస్ గా మారుతోంది.

**సయ్యద్ నిసార్ అహ్మద్ - 780 101 9343**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి
మెయిల్ : suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# హైదరాబాద్ స్మాల్ బిజినెస్‌లు ఏఐ తో వృద్ధి దిశ

హైదరాబాద్‌లోని చిన్న మరియు మధ్యస్థ వ్యాపారాలు (ఎస్ఎంబి) ఈ పదవీ వర్గంలో అత్యంత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతున్నాయి. కొత్త లింక్డిన్ పరిశోధన ప్రకారం, 91% ఎస్ఎంబిలు ఇప్పటికే ఏఐ పరిష్కారాల్లో పెట్టుబడి పెట్టడం లేదా పెట్టుబడికి ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. తద్వారా వ్యాపార వృద్ధి ఆశలు కూడా 91% గా ఉంటాయని, స్మార్ట్ సిస్టమ్స్, నైపుణ్యపూర్వక ప్రతిభ, విశ్వసనీయ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల చుట్టూ మళ్లీ నిర్మాణం జరుగుతున్నట్లు సూచిస్తుంది. ఏఐ ఇప్పుడు వృద్ధికి మూలమైన సాధనంగా మారిపోయింది, మరియు 57% ఎస్ఎంబిలు ఏఐ మరియు ఆటోమేషన్ ను ప్రాధాన్యతగా చూస్తున్నాయి, 52% లు ఆపరేషనల్ సామర్థ్యాన్ని, 51% లు భవిష్యత్తుకు సిద్ధమైన ప్రతిభను కీలకంగా భావిస్తున్నారు.

హైదరాబాద్ ఎస్ఎంబిలు ఏఐని నియామకం, మార్కెటింగ్ మరియు వ్యాపార వృద్ధికి కేంద్ర యంత్రంగా ఉపయోగిస్తున్నాయి. 94% సంస్థలు ఉద్యోగుల నైపుణ్యాలను పెంపొందించడానికి, 93% వ్యాపార విశ్లేషణ మరియు బిజినెస్ ఇంటెలిజెన్స్ బలోపేతానికి, 92% పని ప్రక్రియలను ఆటోమేట్ చేయడానికి ఏఐని వినియోగిస్తున్నాయి. నియామకంలో సంప్రదాయ అర్హతల కంటే సమస్య పరిష్కారం (68%), డిజిటల్ సాక్షరత మరియు ఏఐ ప్రావీణ్యం (64%), డేటా విశ్లేషణ (53%) వంటి నైపుణ్యాలను ప్రాధాన్యం ఇస్తున్నారు. 52% ఎస్ఎంబిలు ఇప్పటికే ఏఐ ఆధారిత నియామక సాధనాలను ఉపయోగిస్తూ భవిష్యత్తు ప్రతిభను ఆకర్షిస్తున్నాయి.

మార్కెటింగ్, సేల్స్ విభాగాల్లో కూడా ఏఐ వినియోగం పెరుగుతోంది. 65% ఎస్ఎంబిలు ఏఐ మార్కెటింగ్ సాధనాలను ఉపయోగించి, అధిక సామర్థ్యం సాధిస్తున్నాయి, అలాగే 65% సేల్స్‌లో ఏఐ ద్వారా లక్ష్య నిర్ణయం, ఆటోమేటెడ్ ఫాలో-అప్‌లు చేపడుతున్నారు.

### మెట్‌లైఫ్ హాక్‌ఫర్‌జాబ్ ఇండియా ప్రతిభా ఉత్సవం విజయం పునర్‌నవీకరణ

మెట్‌లైఫ్ నిర్వహించిన హాక్‌ఫర్‌జాబ్ ఇండియా 2025 హ్యాకథాన్‌లు హైదరాబాద్ మరియు పుణేల్లో వేలాది మంది టెక్నాలజీ నిపుణులను ఆకర్షించి, అగ్రశ్రేణి ఇంజినీరింగ్ ప్రతిభను గుర్తించి నియామక అవకాశాలు కల్పించాయి. వేలాది నమోదుల్లోంచి ఎంపికైన శతాధిక టెక్నాలజిస్టులు ప్రత్యక్ష కోడింగ్ పోటీల్లో పాల్గొని వాస్తవ వ్యాపార సమస్యలకు క్రియాత్మక పరిష్కారాలు రూపొందించగా, విజేత బృందాలు కస్టమర్-ఉద్యోగ అనుభవాలను మెరుగుపరచే ఏఐ ఆధారిత విస్తృత పరిష్కారాలను అభివృద్ధి చేసి డేటా గోప్యతా ప్రమాణాలను పాటించాయి, ఈ సృజనాత్మకతపై మెట్‌లైఫ్ నాయకత్వం ప్రశంసలు తెలుపుతూ ప్రతిభావంతుల్ని సంస్థలోకి ఆహ్వానించింది. మొత్తం కార్యక్రమం సంస్థ డిజిటల్ రూపాంతరం, ఆవిష్కరణ ప్రోత్సాహం మరియు యువ టెక్నాలజిస్టుల ప్రభావవంతమైన పాత్రల ఇష్టే కట్టుబాటును ప్రతిబింబించింది.

### ఇఫ్ఫి 2025 ఘనారంభం - గోవా సినీ కేంద్రంగా అవతరణ




పణజిలో రంగుల ఊరేగింపుతో ప్రారంభమైన 56వ అంతర్జాతీయ భారత చలనచిత్రోత్సవం ఇఫ్ఫి 2025లో దేశవ్యాప్త సాంస్కృతిక ప్రదర్శనలు, సినీ ప్రముఖులు రూపొందించిన టేబుల్‌లు ఆకట్టుకోగా, సంప్రదాయానికి భిన్నంగా గవర్నర్ పుసపాటి అశోక్ గజపతి రాజు, ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ తులసి మొక్కకు నీరందించి పర్యావరణ శ్రేయస్సును ప్రతీకగా నిలిపారు. ఎన్ఎఫ్‌డీసీ అర్ధ శతాబ్ద ప్రయాణాన్ని ప్రతిబింబించిన టేబుల్‌తో, మహావతార్ నరసింహను అంకితమైన కళాత్మక ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గోవా అత్యంత ప్రాధాన్యమున్న చిత్రీకరణ గమ్యస్థానమని సావంత్ పేర్కొంటూ మౌలిక వసతులు, పర్యాటక బలం, చిత్రకారుల కోసం చేపట్టిన పరిపాలనా సంస్కరణలను వివరించారు, ఇఫ్ఫి భారత సృజనాత్మకతను ప్రపంచంతో అనుసంధానించే వేదికగా ఎదిగిందని అన్నారు. 84 దేశాల నుండి వచ్చిన 270 చిత్రాల భాగస్వామ్యంపై గవర్నర్ గర్వం వ్యక్తం చేసి, గోవాలో ఇఫ్ఫిని శాశ్వతం చేసిన మనోహర్ పారికర్ సేవలను స్మరించారు. ప్రారంభ చలనచిత్రంగా బ్రెజిల్ చలనచిత్రోత్సవం పురస్కారంతో 'ద బ్లూ ట్రైల్' ప్రదర్శించబడగా, నవంబర్ 28 వరకు ఉత్సవం కొనసాగి ఆదే రోజు ముగింపు వేడుకలు జరుగనున్నాయి, ఇప్పటికే ప్రారంభమైన వేవ్స్ ఫిల్మ్ బజార్ నవంబర్ 24న ముగియనుంది.

### ఐఎఫ్‌హెచ్‌ఈ హైదరాబాదు పట్టాభిషేకోత్సవం విద్యా ప్రతిభ గౌరవ వేడుక




హైదరాబాద్‌లో ఐఎఫ్‌హెచ్‌ఈ హైదరాబాదు 2023–2025 బ్యాచ్ పట్టాభిషేక వేడుక ఘనంగా నిర్వహించబడగా, ప్రొ. (డా) స్టీవెన్ రాజ్ పడకండ్ల నేతృత్వంలోని శోభాయాత్రకు వోల్వో గ్రూప్ ఇండియా అధినేత కమల్ బాలి ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. ఐఎఫ్‌హెచ్‌ఈ డైరెక్టర్ ప్రొ. (డా) కె.ఎల్. బహుర్ ఇస్రో, గవర్నింగ్ బోర్డు సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో దీపప్రజ్వలనతో ఆరంభమైన 'దాయిత్వ' అనే కొత్త సిహెచ్ఆర్ కార్యక్రమం లోగో ఆవిష్కరణ, స్మారక విడుదలతో కొనసాగించబడి వార్షిక నివేదికలో ప్లేస్‌మెంట్ విజయాలు, 120కు పైగా ప్రముఖ సంస్థల ప్రవేశం, నైతిక కోసం ప్రతిబింబ డైరీ, కమ్యూనికేషన్ బలోపేతానికి డిజిటల్ బీర్ వంటి ఆవిష్కరణలు డైరెక్టర్ వివరించగా, చీఫ్ మెంటర్ కమల్ నాథ్ గ్లోబల్ దృష్టి, స్థానిక అవగాహన, జిజ్ఞాస, వినయం, అనుబంధం, బాధ్యత వంటి విలువలను విద్యార్థులు నిలబెట్టాలి అని సూచించారు. ముఖ్య అతిథి కమల్ బాలి భవిష్యత్ సవాళ్లు, భారత అభివృద్ధి అవకాశాలు, సృజనాత్మకత-పారదర్శకత-సుస్థిరత వంటి మార్గదర్శకాలను ప్రస్తావిస్తూ యువతను ధైర్యంగా ముందుకు సాగమని ప్రేరేపించారు. ఉత్తమ ప్రతిభకు నాలుగు స్వర్ణ, మూడు రజత పతకాలు, విశిష్ట ప్రతిభ పురస్కారం ప్రదానం చేయగా, ముగింపులో అతిథికి సన్మానం, కృతజ్ఞతలు ప్రకటించి కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు, ఈ వేడుక సంస్థ నాయకత్వం, జ్ఞానం, సామాజిక బాధ్యత పట్ల ఉన్న నిబద్ధతను నిదర్శనంగా నిలిచింది.

### టీసీఎస్-ఎన్‌హెచ్ఎస్ సహకారం: ఆరోగ్య సేవల రూపాంతరం




ఎన్‌హెచ్ఎస్ సప్లై చైన్ తమ ప్రధాన వ్యాపార వ్యవస్థలు, క్లౌడ్ మౌలిక వసతులను నవీకరించేందుకు టీసీఎస్‌ను ఐదేళ్ల ఒప్పందంలో ఎంపిక చేసి, పాత సాఫ్ట్‌వేర్‌ను ఆధునిక క్లౌడ్-ఏఐ ఆధారిత ఎకోసిస్టమ్‌గా మార్చి వేగవంతమైన సేవలు, విస్తృత సేవా సామర్థ్యం, రోగి కేంద్రిత సేవల బలోపేతాన్ని లక్ష్యం పెట్టుకుంటుంది. ఈ రూపాంతరం వేలాదిమంది సరఫరాదారులు, లక్షలాది ఆర్డర్లు, వేలాది డిజిటల్ కేంద్రాలతో ఉన్న నెట్వర్క్‌ను మరింత వ్యూహాత్మకంగా పునర్నిర్మిస్తూ ఆరోగ్య సేవల ముందున ఉండే బృందాలకు అధునాతన ఐటి మద్దతు అందిస్తుంది. మార్పులు స్థిరంగా ఉండేందుకు టీసీఎస్ పాలన బలోపేతం, చురుకైన ఫ్రేమ్‌వర్క్‌లు, వ్యాపార ప్రభావం తగ్గించే పద్ధతులు ప్రవేశపెట్టనుంది. యుకెలో అనుభవం, దేశవ్యాప్తంగా ప్రముఖ వ్యాపారాలతో ఉన్న బలమైన భాగస్వామ్యంతో టీసీఎస్ ఈ ప్రాజెక్ట్‌ను ఆరోగ్య వ్యవస్థ ఆధునీకరణ దిశగా కీలక మైలురాయిగా మార్చనుంది.

### మహీంద్రా మానులైఫ్ ఇన్‌కమ్ ప్లస్ ఆర్బిట్రేజ్ ఎఫ్.ఓ.ఎఫ్. ప్రారంభం

మహీంద్రా మానులైఫ్ మ్యూచువల్ ఫండ్ కొత్త ఓపెన్-ఎండెడ్ ఫండ్ ఆఫ్ ఫండ్ (ఎఫ్.ఓ.ఎఫ్.) స్కీమ్ 'ఇన్‌కమ్ ప్లస్ ఆర్బిట్రేజ్ యాక్టివ్ ఎఫ్.ఓ.ఎఫ్.' ప్రారంభించగా, ఇది ప్రధానంగా యాక్టివ్‌గా నిర్వహించబడిన డెట్ మరియు ఆర్బిట్రేజ్ మ్యూచువల్ ఫండ్ యూనిట్లలో పెట్టుబడి పెట్టనుంది. ఈ ఎన్ఎఫ్ఓ నవంబర్ 21, 2025 నుండి డిసెంబర్ 1, 2025 వరకు ఉంటుంది మరియు డిసెంబర్ 8, 2025 నుండి నిరంతర విక్రయం, రీ పర్చేజ్‌కు తెరవబడుతుంది. స్కీమ్ దీర్ఘకాలంలో పెట్టుబడిదారులకు స్థిరమైన, 24 నెలల పైగా హోల్డింగ్‌తో ట్యాక్స్-ఎఫిషియంట్ రిటర్న్‌లను అందించడానికి రూపొందించబడింది. డెట్ మరియు ఆర్బిట్రేజ్ వ్యూహాల మిశ్రిత పెట్టుబడి ద్వారా మార్కెట్ మార్పులలో మెరుగైన నిర్వహణ సాధ్యమవుతుంది. మేనేజర్లు అమిత్ గర్గ్, రాహుల్ పాల్, మితుల్ దోశి, యాక్టివ్ డ్యూరేషన్, క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ మరియు ఆర్బిట్రేజ్ అవకాశాలలో టాక్టికల్ అలొకేషన్‌తో స్కీమ్‌ను నిర్వహిస్తారు. మార్పుకాలాలలో పెట్టుబడిదారులకు స్థిరమైన అనుభవాన్ని అందించడానికి. ఈ కలయిక అభివృద్ధి చెందుతున్న స్థూల పరిస్థితులకు ప్రతిస్పందించడానికి మాకు వీలు కల్పిస్తుంది మరియు మధ్యస్థ-కాలిక హొరిజాన్‌లో పెట్టుబడిదారులకు సాపేక్షంగా స్థిరమైన అనుభవాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకాన్ని శ్రీ అమిత్ గార్గ్, శ్రీ రాహుల్ పాల్ మరియు శ్రీ మితుల్ దోషి నిర్వహిస్తారు. ఇది మహీంద్రా మానులైఫ్ పెట్టుబడి ప్రక్రియను అనుసరిస్తుంది, క్రియాశీల వ్యవధి నిర్వహణ, క్రెడిట్ మూల్యాంకనం మరియు వ్యూహాత్మక కేటాయింపులను ఆర్బిట్రేజ్ అవకాశాలకు కలుపుతుంది.

## స్లాట్ 2026 చివరి అవకాశం: సింబయోసిస్ లా స్కూల్స్




సింబయోసిస్ లా అడ్మిషన్ టెస్ట్ (స్లాట్) 2026 కోసం దరఖాస్తులు నవంబర్ 30, 2025కి ముగుస్తున్నాయి. సింబయోసిస్ ఇంటర్నేషనల్ (డీమ్డ్ యూనివర్సిటీ) నిర్వహిస్తున్న ఈ పరీక్ష, పూణే, నోయిడా, హైదరాబాద్, నాగ్పూర్‌లోని లా స్కూల్స్‌లో అండర్‌గ్రాడ్యుయేట్ లా ప్రోగ్రామ్లకు ప్రవేశానికి మార్గం. అభ్యర్థులు పరీక్షను రెండు సార్లు ప్రయత్నించవచ్చు, అత్యుత్తమ స్కోరు లెక్కింపు కోసం తీసుకుంటారు. స్లాట్ 2026 మొత్తం 68 నగరాల్లో కంప్యూటర్-బేస్డ్ ఫార్మాట్‌లో జరుగుతుంది, 60 నిమిషాల్లో 60 ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలి. పరీక్షలో లాజికల్ రీజనింగ్, లీగల్ రీజనింగ్, అనాలిటికల్ రీజనింగ్, రీడింగ్ కాంప్రెహెన్షన్, జనరల్ నోలెజ్ అనే ఐదు విభాగాలు ఉంటాయి, ప్రతి విభాగంలో 12 ప్రశ్నలు ఉంటాయి, మరియు నెగటివ్ మార్కింగ్ లేదు.

అర్హత కోసం, అభ్యర్థులు 10+2 లేదా సమానమైన పరీక్షను కనీసం 45% మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి, ఎస్సీ/ఎస్టీ విద్యార్థుల కోసం కనీస 40% మార్కులు అవసరం. రిజిస్ట్రేషన్ కోసం అధికారిక పోర్టల్ (https://www.slat-test.org/) ద్వారా వ్యక్తిగత, అకాడమిక్ వివరాలు నమోదు చేసి, ఓటీపీ ధృవీకరణ, రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లింపు (రూ. 2250 ప్రతి పరీక్ష, అదనంగా ప్రతి ప్రోగ్రాం కోసం రూ. 1000) పూర్తి చేయాలి. ఫీజు చెల్లింపు లేకపోతే అభ్యర్థి ప్రోగ్రాం కోసం షార్ట్‌లిస్టింగ్‌లోకి పరిగణించండి చేయబడరు.

స్లాట్ 2026 అర్హులైన అభ్యర్థులు డిసెంబర్ 20 మరియు 28, 2025న పరీక్షలకు హాజరు అవుతారు. అడ్మిట్ కార్డులు స్లాట్ 01 కోసం డిసెంబర్ 11, 2025, స్లాట్ 02 కోసం డిసెంబర్ 18, 2025న విడుదల చేయబడతాయి. ఫలితాలు జనవరి 15, 2026న ప్రకటించబడతాయి. సింబయోసిస్ లా స్కూల్స్ పూణే, నోయిడా, హైదరాబాద్, నాగ్పూర్, నెషనల్ ర్యాంకింగ్ మరియు నెక్స్ట్-జెనరేషన్ లీగల్ విద్యను అందిస్తూ, నైతిక, భవిష్యత్తుకు సిద్ధమైన లా ప్రొఫెషనల్స్‌ను తయారుచేస్తాయి.

## ఫ్యాబిండియా యొక్క 2025 కలెక్షన్‌తో పెళ్లి వేడుకలను స్టైల్‌గా జరుపుకోండి



వివాహం కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు‌ బీ అది ఒక మధురమైన భావోద్వేగం. ఫ్యాబిండియా తన అద్భుతమైన 'వెడ్డింగ్ కలెక్షన్ 2025 తో ఆ వేడుకలోని ప్రతి క్షణాన్ని ఆస్వాదించమని మిమ్మల్ని ఆహ్వానిస్తోంది. ఈ ప్రత్యేకమైన కలెక్షన్ ప్రకాశవంతమైన రంగులు, సున్నితమైన పనితనం మరియు చక్కగా సరిపోయే సిల్హౌట్‌లతో రూపొందించబడింది, ఇది ప్రతి వివాహ అతిథికి పరిపూర్ణంగా ఉంటుంది. ప్రతి సందర్భంలోనూ మీ సొగసును ఇనుమడింపజేయడానికి ఇది దోహదపడుతుంది, కాబట్టి ఇకపై ఏ పెళ్లి వేడుకకూ హాజరుకాకుండా ఉండలేరు. మీరు సాంప్రదాయ దక్షిణ భారత వివాహానికి వెళ్లినా, ఉల్లాసభరితమైన ఉత్తర భారత సంగీత్ లో పాల్గొన్నా లేదా సాయంత్రం రిసెప్షన్‌కు హాజరైనా – ఈ కలెక్షన్ పురుషులు, మహిళలు మరియు పిల్లలందరికీ ఆకర్షణీయమైన దుస్తులను అందిస్తుంది.

ప్రతి వస్త్రంపై ఉన్న సున్నితమైన ఎంబ్రాయిడరీ, నాణ్యమైన నేత మరియు హ్యాండ్ బ్లాక్ ప్రింటింగ్ భారతదేశపు విభిన్న హస్తకళా నైపుణ్యాలను ప్రతిబింబిస్తాయి.

మీరు మునుపెన్నడూ చూడని విధంగా సహజమైన, శక్తివంతమైన రంగులలో వస్త్రాలను ఇక్కడ కనుగొనవచ్చు. మీరు పూర్తి విశ్వాసంతో వేడుకల్లో మెరిసిపోవడానికి ఇవి రూపొందించబడ్డాయి. మీ 'లుక్' ను సంపూర్ణం చేయడానికి, ఫ్యాబిండియా అందమైన పాదరక్షలు, బ్యాగులు మరియు ఆభరణాలను కూడా అందుబాటులో ఉంచింది.

మనసుకు దగ్గరయ్యే బహుమతి కోసం చూస్తున్నారా? 'ఫ్యాబ్ హోమ్' శ్రేణిలోని వస్తువులు సాధారణ బహుమతుల కంటే ఎంతో ప్రత్యేకమైనవి. ఇవి ఆత్మీయతను, శాశ్వత అనుబంధాన్ని గుర్తుచేసే నిధుల వంటివి. ఇక్కడ అందంగా రూపొందించిన ఇంటి అలంకరణ వస్తువులు, మనోహరమైన సర్వింగ్ డిషెష్ మరియు పండుగలకు అవసరమైన ఇతర వస్తువులను కనుగొనండి – ప్రతి వస్తువు అత్యుత్తమ నాణ్యతకు మరియు పనితనానికి ప్రతీక. 'ఫ్యాబ్ హోమ్'ను ఎంచుకోవడం అంటే ఆలోచనతో కూడిన, అర్థవంతమైన మరియు ఏదైనా వివాహం లేదా కుటుంబ మైలురాయిని అందంగా వేడుక జరుపుకోవడానికి తోడ్పడే బహుమతిని అందించడం. ఫ్యాబిండియా వెడ్డింగ్ కలెక్షన్ 2025 అన్ని ఫ్యాబిండియా స్టోర్లలో మరియు ఆన్‌లైన్‌లో www.fabindia.com లో అందుబాటులో ఉంది.

## ఈచర్ ప్రో ఎక్స్ డీజిల్ కొత్త పరిధి ప్రారంభం




ఈచర్ ట్రక్స్ అండ్ బస్సెస్, వైఇ కామర్షియల్ వాహనాల విభాగం, 2-3.5 టన్ స్మాల్ కమర్షియల్ వాహనాల (ఎస్.సి.వి.) విభాగంలో కొత్త ఈచర్ ప్రో ఎక్స్ డీజిల్ పరిధిని ప్రవేశపెట్టింది. ఈ పరిధి ప్రధానంగా ఈ-కామర్స్, ఎఫ్ఎంసిజి, కోల్డ్ చైన్, పండ్ల-కూరగాయల, పార్సెల్ కరియర్ విభాగాలకు ప్రత్యేకంగా రూపకల్పన చేయబడింది. కస్టమర్లతో సహ-ఆవిష్కరణలో రూపొందించిన ఈ డీజిల్ వాహనం, చిన్న వ్యాపారాలు, ఫ్లీట్ ఆపరేటర్లు, మరియు కొత్త కస్టమర్ల కోసం అత్యుత్తమ పనితీరు, విశ్వసనీయత మరియు సులభమైన యజమానత్వం అందిస్తుంది.

ఈ వాహనం "E449-ఎక్స్ ఫాక్టర్" ఇంజిన్ తో శక్తివంతమైన, ఇంధనదక్షత గల మరియు డ్రైవర్ సౌలభ్యం కలిగిన పరిష్కారం అందిస్తుంది. 10 అడుగుల 8 అంగుళాల సరుకు డెక్, 30,000 కి.మీ. సేవా ఇంటర్వల్ వంటి సౌకర్యాలతో, ప్రతి ట్రిప్‌లో ఎక్కువ సరుకు తేవడం, ఆపరేటింగ్ ఖర్చులు తగ్గించడం, లాభం పెంపొందించడం సులభమవుతుంది. ఫార్మ్-టు-మార్కెట్ రన్స్, కిరాణా డెలివరీలు, ఎఫ్ఎంసిజి, ఈ-కామర్స్, పండ్లు & కూరగాయలు మరియు ప్రాంతీయ లాజిస్టిక్స్ వంటి అనేక విభాగాలకు ఈ వాహనం అనుకూలంగా రూపొందించబడింది.

డ్రైవర్ సౌకర్యం, భద్రత మరియు సమర్థతపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఈచర్ ప్రో ఎక్స్ డీజిల్ మెటాలిక్ కేబిన్, ఎర్గోనామిక్ డి+2 సీటింగ్, డ్రైవర్ స్టేట్ మానిటరింగ్ సిస్టమ్ (డిఎస్ఎంఎస్), డే టైమ్ రన్నింగ్ ల్యాంప్స్ (డిఆర్ఎల్) వంటి సౌకర్యాలను కలిగిస్తుంది. నా ఐషర్ యాప్ ద్వారా రియల్ టైం మానిటరింగ్, ప్రెడిక్టివ్ డయాగ్నోస్టిక్స్, రిమోట్ ఇమ్మొబిలైజర్ వంటి ఫీచర్లు యజమానులకు పూర్తి కార్యాచరణ నియంత్రణ మరియు భద్రత అందిస్తాయి. భోపాల్ ఫ్యాక్టరీలో పరిశ్రమ 4.0 ప్రమాణాల ప్రకారం ఉత్పత్తి, మహిళా సిబ్బంది లైన్‌లో అసెంబుల్ చేయబడిన ఈ వాహనం, "మేక్ ఇన్ ఇండియా" మరియు భారతదేశం లోని లాజిస్టిక్స్ వృద్ధి పట్ల ఈచర్ నిబద్ధతను సూచిస్తుంది.

## హెచ్‌సీఎల్‌టెక్: భారత టాప్ 10లో వేగవంతమైన బ్రాండ్

హెచ్‌సీఎల్‌టెక్, గ్లోబల్ టెక్నాలజీ దిగ్గజం, కాంటర్ బ్రాండ్జ్ 2025 రిపోర్ట్ ప్రకారం భారత్‌లో వేగంగా పెరుగుతున్న టెక్ సర్వీసెస్ బ్రాండ్‌గా గుర్తింపు పొందింది. మొత్తం టాప్ 10లో 9వ స్థానంలో నిలిచిన హెచ్‌సీఎల్‌టెక్ బ్రాండ్ విలువ $11.8 బిలియన్ నుండి $12.8 బిలియన్‌కి 9% పెరిగింది. ఈ విజయం సంస్థ యొక్క నూతనత, కస్టమర్-కేంద్రీకృత పరిష్కారాలు, మరియు ఏఐ రంగంలో ముందస్తు నాయకత్వాన్ని ప్రతిబింబిస్తోంది.

హెచ్‌సీఎల్‌టెక్ తక్కువ వృద్ధి కలిగిన పరిశ్రమలో కూడా 9% వార్షిక వృద్ధిని సాధించింది. బ్రాండ్‌ను మైనింగ్, భవిష్యత్ దృష్టితో నిలుపుకోవడంలో, ఏఐ ఆధారిత నవచింతనపై దృష్టి పెట్టడం ద్వారా సంస్థ తన వినియోగదారుల నమ్మకాన్ని పెంచింది. కంపెనీ యొక్క సాంకేతికత మరియు మానవ నైపుణ్యం కలిపి, పరిశ్రమలు మరియు సమాజంలో విశ్వాసాన్ని నిర్మించడం మరియు పురోగతిని వేగవంతం చేయడం ప్రధాన లక్ష్యం.

ఈ గుర్తింపు సంస్థ యొక్క గ్లోబల్ మార్కెట్ లో ప్రబల బ్రాండ్ స్థానాన్ని మరింత బలపరుస్తుంది. హెచ్‌సీఎల్‌టెక్ వినియోగదారుల అభిప్రాయాలను అంచనా వేయడం, డిజిటల్, ఉద్యోగి, క్లయింట్ అనుభవాలలో మార్పును చేపట్టడం, మరియు వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా బ్రాండ్ గుర్తింపును విస్తరించడం వంటి చర్యల ద్వారా దృఢమైన వృద్ధిని సాధించింది.




## ష్నైడర్, అవేవా, ఇటిఎపి డిజిటల్ ట్విన్స్‌లో భాగస్వామ్యం




ష్నైడర్ ఎలక్ట్రిక్, అవేవా మరియు ఇటిఎపి కంపెనీలు ఓపెన్‌యుఎస్‌డి ఆలయన్స్‌లో చేరాయి, పరిశ్రమల కోసం డిజిటల్ ట్విన్స్, 3డి మోడలింగ్ మరియు ఏఐ సిస్టమ్‌లను అభివృద్ధి చేయడానికి. ఈ భాగస్వామ్యం ద్వారా, సాఫ్ట్వేర్ ఇంటరాపరబిలిటీని మెరుగుపరచడం, విభిన్న పరిశ్రమలలో భవనాలు, పవర్ గ్రిడ్‌లు, ఫ్యాక్టరీలు మరియు ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లకు సంబంధించిన మోడల్స్‌లో సమర్థవంతమైన డిజిటల్ ట్విన్స్ సృష్టించడం సాధ్యమవుతుంది.

కంపనీలు ఎన్విడియా యొక్క సిమ్‌రెడీ లైబ్రరీస్‌తో పనిచేయడం ద్వారా, భవనాలు, డేటా సెంటర్‌లు, ఫ్యాక్టరీలు మరియు ఏఐ ఫ్యాక్టరీల యొక్క వాస్తవిక ప్రపంచం మోడలింగ్ కోసం సాంకేతికతను ముందుకు తీసుకువస్తాయి. ఓపెన్‌యుఎస్‌డి ద్వారా, పరిశ్రమల మధ్య డిజిటల్ ట్విన్స్ మరియు సిమ్యులేషన్-రెడ్డి 3డి అసెట్స్ సృష్టించటం, కూలింగ్, పవర్ డిస్ట్రిబ్యూషన్, వాయు ప్రవాహం వంటి వ్యవస్థలను కచ్చితంగా మోడల్ చేయడం సులభం అవుతుంది.

ఈ భాగస్వామ్యం ద్వారా పరిశ్రమలలో ఏఐ ఆధారిత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వేగవంతం అవుతుంది, సమయాన్ని తగ్గిస్తుంది, మరియు ఎనర్జీ సామర్థ్యం, సస్టెయినబిలిటీ మరియు విశ్వసనీయతను మెరుగుపరుస్తుంది. డిజిటల్ ట్విన్స్ సాంకేతికత వలన తయారీ, డేటా సెంటర్, పవర్ మరియు భవన వ్యవస్థలు సమగ్రంగా మోడల్ అవుతాయి, తద్వారా వినియోగదారులు అత్యుత్తమ నిర్ణయాలు తీసుకోగలుగుతారు.

## హెచ్‌సీఎల్‌టెక్ కల్గరీలో కొత్త కార్యాలయం ప్రారంభం

హెచ్‌సీఎల్‌టెక్ కెనడాలో తన ప్రాధాన్యతను విస్తరించడానికి, ఆల్బెర్టా రాష్ట్రంలో కల్గరీలో కొత్త కార్యాలయాన్ని ప్రారంభించింది. ఆల్బెర్టాలో పెట్టుబడి పెట్టండి తో చేసిన అవగాహనా లేఖ ద్వారా, ప్రాంతీయ సాంకేతికత మద్దతును పెంపొందించడం, పరిశ్రమలలో నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఉంది. ఈ కార్యాలయం కస్టమర్ కో-ఇన్నోవేషన్ మరియు డెలివరీ కేంద్రంగా పనిచేస్తూ, వినియోగదారుల అవసరాలను నేరుగా అర్థం చేసుకుని సాంకేతిక పరిష్కారాలను అందిస్తుంది.

కొత్త కార్యాలయం "ది అంపైర్సాండ్"లో, కల్గరీ డౌన్‌టౌన్‌లోని ప్రీమియం ఆఫీస్ కాంప్లెక్స్‌లో స్థాపించబడింది. హెచ్‌సీఎల్‌టెక్ ఇప్పటికే మిస్సిస్సాగా, మోన్టన్, వాంకూవర్ లో డెలివరీ మరియు ఇన్నోవేషన్ కేంద్రాలను నిర్వహిస్తూ, 50 కంటే ఎక్కువ కెనడా సంస్థలకు సేవలు అందిస్తోంది. ఈ కార్యాలయం ప్రాంతీయ ఉద్యోగాలను సృష్టించడం, ఆల్బెర్టా ఆర్థిక వ్యవస్థకు సహకరించడం, మరియు కెనడా సాంకేతికత పరిసరాలను బలోపేతం చేయడం లక్ష్యంగా ఉంది.

హెచ్‌సీఎల్‌టెక్ ఆల్బెర్టాలో పెట్టుబడి పెట్టండి తో భాగస్వామ్యాన్ని ప్రగాఢం చేసుకుని, స్థానిక వ్యాపారాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వం తో కలిసి నూతన సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయనుంది. కంపెనీ ఏఐ, సైబర్‌సెక్యూరిటీ, డేటా ఫీల్డ్స్‌లో తన దృష్టిని పెంచి, ప్రాంతీయ సాంకేతిక సమూహంతో కలసి కలెక్టివ్ ఇన్నోవేషన్‌కి అవకాశాలను సృష్టిస్తోంది.




## పీఎన్బీ హౌసింగ్ క్రెడిట్ రేటింగ్ 'ఐఎన్డి ఎఎఎ'

పీఎన్బీ హౌసింగ్ ఫైనాన్స్ తన ఆర్థిక బలాన్ని మరింత కుదింపుగా సాక్ష్యపరచుతూ, ఇండియా రేటింగ్స్ ద్వారా ఎన్‌సిడిలు మరియు బ్యాంక్ లోన్స్ రేటింగ్‌ను 'ఐఎన్డి ఎఎ+' నుండి 'ఐఎన్డి ఎఎఎ' స్థాయికి పెంచించుకుంది. ఈ రేటింగ్ పెంపు కంపెనీ యొక్క నిరంతర లాభదాయకత, ఆస్తుల నాణ్యత, రుణపుస్తకం విభజన ద్వారా ఒకే రకమైన ఏకాగ్రత ప్రమాదాలను తగ్గించడం, అలాగే పంజాబ్ నేషనల్ బ్యాంక్ యొక్క వ్యూహాత్మక వాటా మరియు పూర్వీకృత నమ్మకాన్ని గుర్తిస్తుంది. 30 సెప్టెంబర్ 2025 వరకు రిటైల్ లోన్ ఆస్తులు 17% పెరిగి ₹79,439 కోట్లకు చేరగా, గ్రాస్ ఎన్‌పిఎ 1.04% మరియు రిటర్న్ ఆన్ అసెట్ 2.65% (ఏన్యువలైజ్డ్)గా ఉన్నాయి. కాపిటల్ రిస్క్ అడిక్వసీ రేషియో 29.80%గా, మరియు బ్యాంక్ లోన్ ల ధర 7.74%గా ఉంది.

### మార్కోలైన్స్ పెవ్‌మెంట్ టెక్నాలజీస్: స్థిర క్యూ2, హెచ్1 ప్రదర్శన




ఇంటిగ్రేటెడ్ హైవే మెయింటనెన్స్ సొల్యూషన్ కంపెనీ మార్కొలైన్స్ పేవ్మెంట్ టెక్నాలజీస్ క్యూ2 & హెచ్1 ఆర్థిక సంవత్సరం26 ఫైనాన్షియల్ రిజల్ట్స్ ప్రకటనలో, ఆపరేషనల్ ఎక్సిక్యూషన్, స్థిరమైన పెర్ఫార్మెన్స్ మరియు 39.95% రెవెన్యూ పెరుగుదలతో రూ. 77.67 కోట్లు ఆపరేషన్‌ల ద్వారా పొందినట్లు వెల్లడించింది. ఇబిఐటిడిఎ 27.27% పెరిగి రూ. 9.10 కోట్లు, పిఎటి 69.29% పెరిగి రూ. 4.08 కోట్లు,ఇపిఎస్ 73.47% పెరిగి రూ. 1.70కు చేరింది. సెప్టెంబర్ 30, 2025న కంపెనీ వద్ద రూ. 396o కోట్లు ఎక్సిక్యూట్ కాని ఆర్డర్ బుక్ మరియు రూ. 600o కోట్లు పైప్‌లైన్‌లో ఉన్నాయి, తద్వారా 12%-%24 నెలల రెవెన్యూ దృశ్యత ఉంటుంది. ఫౌండర్ చైర్మన్ సంజయ్ పటిల్ న్యూస్‌లో, మార్కొలైన్స్ క్వాలిటీ, ఇన్నోవేషన్, రైలబిలిటీతో హైవే ఓ అండ్ ఎం లీడర్‌గా ఎదుగుతున్నట్లు, భవిష్యత్తులో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విస్తరణలో అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. సిఎఫ్ఓ విజయ్ ఆర్. ఓస్వాల్, మార్జిన్-యాక్రిటివ్ ప్రాజెక్ట్‌లపై దృష్టి, సమయపూర్వక ప్రాజెక్ట్ మోబిలైజేషన్, సమర్థవంతమైన మెటీరియల్ మేనేజ్‌మెంట్‌తో స్థిరమైన లాభదాయకత మరియు కాష్ ఫ్లో సాధ్యమవుతుందని తెలిపారు, ప్రభుత్వ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వ్యయం పెరుగుతోందని, సస్టెయిన్డ్ గ్రోత్ కొనసాగుతుందని, అలాగే సాంకేతిక నైపుణ్యానికి అనుగుణంగా డైవర్సిఫికేషన్ అవకాశాలను అన్వేషిస్తోందని తెలిపారు.

### మా హె 33వ పట్టాభిషేకోత్సవం: ఎఐ యుగంలో మానవ తీర్మానం ప్రధాన్యం



మణిపాల్ అకాడమీ ఆఫ్ హైర్ ఎడ్యుకేషన్ (మాహే) 33వ వట్టాభిషేకోత్సవం ఘనంగా జరగగా, మొదటి రోజున 1,648 మంది విద్యార్థులు డిగ్రీలు పొందగా, 64 మంది పీహెచ్‌డీ సాధించినట్లు, నాలుగు ప్రతిభావంతులైన విద్యార్థులు డా. టిఎంఎ పై గోల్డ్ మెడల్‌తో గౌరవించబడ్డారు. శివ్ నాదర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. డా. అనన్య ముకర్జీ మాట్లాడుతూ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) మారుతున్న ప్రపంచంలో మానవ తీర్మానం ప్రాముఖ్యతను వివరించి, ఎఐ ని నిర్ణయాల కోసం ఉపయోగించాలి కానీ నైతిక నిర్ణయాలు మానవ పరిజ్ఞానానికి కేటాయించాల్సిందని హైలైట్ చేశారు. మాహే వైస్ ఛాన్సలర్ లెఫ్టినెంట్ జనరల్ (డాక్టర్) ఎం. డి. వెంకటేష్,వి.ఎస్.ఎం. (రిటైర్డ్) ఆవిష్కరించిన ముందుందృష్టి, ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్షిప్, అకాడమిక్ ఎక్సలెన్స్‌పై కేంద్రీకరించి, సస్టెయినబిలిటీ, డిజిటల్ అవాండ్స్, ఎఐ విప్లవానికి సిద్ధతను ప్రతిబింబించింది. డా. రాందాస్ ఎం. పై 90వ పుట్టినరోజును పురస్కరించుకొని ప్రత్యేక పోస్టల్ కవర్ విడుదల చేయబడింది. గోల్డ్ మెడలిస్ట్‌లు పొనమ్మ ఎం.ఎం., నికితా మారినా సాల్డాన్హా, సిరిల్ బిజీ, వింధ్య ఎస్. బడల్ ప్రతిభను, పరిశ్రమ సిద్ధతను ప్రతిబింబిస్తూ, ఆరోగ్య, ఫార్మాస్యూటికల్, కమ్యూనిటీ న్యూట్రిషన్ రంగాలలో ప్రభావవంతమైన పని కొనసాగించడానికి ప్రేరణ పొందినట్లు తెలిపారు. 33వ పట్టాభిషేకోత్సవం మొదటి రోజు, సమాజానికి సామర్థ్యవంతమైన, నైపుణ్యసంపన్నమైన, ఇన్నోవేటివ్ ప్రొఫెషనల్స్‌ను మోసిన మాహే కట్టుబాటును ప్రతిబింబిస్తూ, శ్రద్ధ, గౌరవం, ప్రేరణతో ముగిసింది.

### హైదరాబాద్‌లో న్యూ ఇండియా-జిసిసి: సోల్ మిలీనియం విస్తరణ




హైదరాబాద్, భారతదేశం ౹ వైద్య పరికరాలు మరియు ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలలో ప్రపంచ అగ్రగామి అయిన సోల్-మిలీనియం, హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో తన కొత్త ఇండియా-జిసిసి (గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్) ప్రాంతీయ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించింది. ఈ ప్రారంభం కంపెనీ వ్యూహాత్మక విస్తరణలో మరియు ప్రపంచ కార్యాచరణ సామర్థ్యాలను బలోపేతం చేయడానికి దాని నిరంతర నిబద్ధతలో ఒక ప్రధాన మైలురాయిని సూచిస్తుంది. కొత్త కార్యాలయాన్ని చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ పియోటర్ మ్లోడెక్కిబీ చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ మైఖేల్ బెకిన్స్‌బీ మరియు చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అరవింద్ రాయ్ ప్రారంభించారు. హైదరాబాద్ హబ్ స్థాపన ఆవిష్కరణ, కార్యాచరణ శ్రేష్ఠత మరియు ప్రపంచ వృద్ధికి సోల్-మిలీనియం అంకితభావాన్ని బలోపేతం చేస్తుందని నాయకత్వ బృందం నొక్కి చెప్పింది. హైదరాబాద్‌లోని అత్యంత ప్రముఖ టెక్నాలజీ మరియు వాణిజ్య జిల్లాల్లో ఒకదానిలో ఉన్న ఈ కొత్త హబ్ ఈ ప్రాంతంలో సోల్-మిలీనియం ఉనికిని పెంచుతుంది మరియు భారతదేశంలో విస్తరణ కోసం కంపెనీ దీర్ఘకాలిక దృష్టిని సూచిస్తుంది. గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్‌గా, ఈ సౌకర్యం టెక్నాలజీ, కార్యకలాపాలు మరియు కార్పొరేట్ సేవల అంతటా ప్రధాన విధులకు మద్దతు ఇస్తుంది, సోల్-మిలీనియం యొక్క ప్రపంచ పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుంది."మా కొత్త ప్రాంతీయ కేంద్రం ప్రారంభం భారతదేశ సామర్థ్యంపై మా విశ్వాసాన్ని మరియు ప్రపంచ సామర్థ్యాలను పెంపొందించడంలో మా నిరంతర నిబద్ధతను నొక్కి చెబుతుంది" అని వేడుక సందర్భంగా నాయకత్వం పేర్కొంది.కంపెనీ తన ప్రపంచ పాదముద్రను విస్తరించడం మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినియోగదారులకు ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ పరిష్కారాలను అందించడం కొనసాగిస్తున్నందున హైదరాబాద్ కేంద్రం సోల్-మిలీనియం కోసం ఒక ఉత్తేజకరమైన కొత్త అధ్యాయానికి నాంది పలికింది.

### లెన్స్‌కార్ట్ బార్సెలోనా, పాప్‌మార్ట్‌తో క్రియేటివ్ భాగస్వామ్యం




న్యూఢిల్లీ: స్పెయిన్‌కి చెందిన మెల్లర్ బ్రాండ్‌ను భారత మార్కెట్లో ఆవిష్కరించినట్లు లెన్స్‌కార్ట్ వెల్లడించింది. అలాగే గ్లోబల్ పాప్-కల్చర్ బ్రాండ్ పాప్‌మార్ట్‌తో ఐవేర్ భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు తెలిపింది. ఆధునిక హౌస్ ఆఫ్ ఐవేర్ బ్రాండ్స్‌ను నిర్మించేందుకు, సమకాలీన ఐవేర్ డిజైన్‌కి లెన్స్‌కార్ట్‌ను కేంద్రంగా నిలబెట్టేందుకు ఇవి ఉపయోగపడనున్నట్లు సంస్థ వివరించింది. పాప్‌మార్ట్ %ఇ% లెన్స్‌కార్ట్ ఐవేర్ కలెక్షన్ డిసెంబర్ తొలి వారం నుంచి సింగపూర్‌లో ఆన్‌లైన్‌లోను, నిర్దిష్ట లెన్స్‌కార్ట్ స్టోర్స్‌లోనూ లభిస్తుంది. దేశీయంగా తమ రిటైల్ నెట్‌వర్క్‌తో పాటు లెన్స్‌కార్ట్ యాప్, వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా మెల్లర్ బ్రాండ్ ఉత్పత్తులు లభిస్తాయని సంస్థ తెలిపింది. జియోఐక్యూ ఇంటెలిజెన్స్‌ని ఉపయోగించి ఎంపిక చేసిన సుమారు 500 స్టోర్స్‌లో ఇవి ముందుగా లభిస్తాయని వివరించింది.బార్సెలోనాలో ప్రారంభమైన మెల్లర్, యూరప్‌లో అత్యంత పేరొందిన డీ2సీ యూత్ ఐవేర్ బ్రాండ్‌గా ఎదిగింది. 7,00,000కు పైగా ఫాలోయర్లు ఉన్నారు. "మేము తీసుకునే ప్రతి నిర్ణయం వెనుక మా కస్టమర్ల ప్రేరణ ఉంటుంది. వారు గ్లోబల్ డిజైన్, ఇండివిడ్యువాలిటీ, సాధికారత కలిగిన బ్రాండ్లను కోరుకుంటున్నారు. మెల్లర్ యొక్క అద్భుతమైన కమ్యూనిటీ మా హౌస్ ఆఫ్ బ్రాండ్స్‌కి ఒక చక్కని జోడింపు కాగలదు. పాప్ మార్ట్‌తో క్రియేటివ్ భాగస్వామ్యం ద్వారా ఐవేర్‌లోనూ మా కస్టమర్లకు ఆస్వాదించతగ్గ కలెక్టబిలిటీని, సృజనాత్మక క్షణాలను అందుబాటులోకి తేగలమని ఆశిస్తున్నాం". అని లెన్స్‌కార్ట్ సహ-వ్యవస్థాపకుడు, సీఈవో పీయుష్ బన్సల్ తెలిపారు.

## దుబాయ్ లో అత్యుత్తమ హొటళ్లు, రిసార్ట్స్ గైడ్



దుబాయ్ లో 819 హొటళ్లు, 1,52,000 పైగా రూమ్‌లతో ప్రతి రకాల పర్యాటకులకు అనుకూలంగా ఉంటాయి. కుటుంబాలు, జంటలు, ఏకైక పర్యాటకులు కావొచ్చు, నగరంలో, సముద్రతీరంలో లేదా ఎడారి మధ్యలో కూడా ఇక్కడ వివిధ ఇన్కమోడేషన్లు అందుబాటులో ఉన్నాయి. అట్లాంటిస్ ది రాయల్, జుమెరా మార్సా అల్ అరబ్, ద లానా వంటి లగ్జరీ రిసార్ట్స్ అత్యధిక సౌకర్యాలు, సౌందర్యం, విశేషమైన ఆహార అనుభవాలను అందిస్తాయి.కలుపు హొటళ్లు, బీచ్ రిసార్ట్స్, ఎడారి లోకేషన్స్, ఆల్-ఇన్‌క్లూసివ్ ఆఫర్‌లు, స్పా & వెల్నెస్ హొటళ్లు వంటి విభాగాల్లో విస్తృత ఎంపికలు ఉన్నాయి. సీల్ దుబాయి మారినా, మందరిన్ ఒరియంటల్ డౌన్‌టౌన్, జుమెరా బీచ్ హొటల్, బుల్గరి రిసార్ట్ దుబాయ్, ఆల మహా డిజర్ట్ రిసార్ట్, జే ఏది రిసార్ట్ వంటి హొటళ్లు విభిన్న అవసరాలకు అనుగుణంగా ఉన్నాయి.కుటుంబాలకు, జంటలకు, ఏకైక పర్యాటకులకు ప్రత్యేక ఎంపికలు ఉన్నాయి. అట్లాంటిస్, ది పామ్, లెగోలాండ్ హొటల్, అనాంతారా ది పామ్, అడ్రస్ బీచ్ రిసార్ట్, మామా షెల్టర్, హొటల్ గంటలు 25 దుబాయ్ వంటివి ప్రతీ కస్టమర్ అవసరానికి సరిపోయేలా రూపొందించబడ్డాయి.

# ప్రపంచ అభివృద్ధి పారామితులపై పునరాలోచన అవశ్యం

● జీ20 సమావేశాల్లో ప్రధాని మోడీ ● గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపోజిటరీ ఏర్పాటుకు జీ20 లో పిలుపు
● మూడు కీలక ప్రతిపాదలను వివరించిన మోదీ ● భారతీయ సాంప్రదాయ విలువలు సుస్థిర అభివృద్ధికి మార్గం
● మాదక ద్రవ్య- ఉగ్రవాద ఆర్థిక వ్యవస్థను బలహీనపర్చాలి'



జొహన్నెస్ బర్గ్ : ప్రపంచ అభివృద్ధి పారామితులపై పునరాలోచన అవసరమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ప్రధాని మోదీ ముఖ్యంగా మూడు చొరవలను ప్రతిపాదించారు. డ్రగ్స్ ముఠాలను కట్టడి చేయడానికి, అంతర్జాతీయ ఆరోగ్య ప్రతిస్పందన బృందం, గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపోజిటరీ ఏర్పాటుకు జీ20లోని సభ్య దేశాలు చొరవ తీసుకోవాలని కోరారు. దక్షిణాఫ్రికాలోని జొహన్నెస్ బర్గ్లో జరుగుతున్న జీ20 శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్న ప్రధాని ప్రసంగిస్తూ ఈ మేరకు మాట్లాడారు.'ప్రస్తుత సమయంలో మన అభివృద్ధి పారామితులను పునఃసమీక్షించాలి. సమ్మిళిత, స్థిరమైన వృద్ధిపై దృష్టి పెట్టాలి. సమగ్ర మానవతావాదం వంటి భారతీయ సాంప్రదాయ విలువలు సుస్థిర అభివృద్ధికి మార్గం చూపుతాయి. ఫెంటానిల్ వంటి ప్రమాదకరమైన మాదకద్రవ్యాలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించడం ఆందోళనకరం. డ్రగ్ రాకెట్లు, ఉగ్రవాద ఆర్థిక వ్యవస్థల సంబంధాన్ని విచ్ఛిన్నం చేసేందుకు జీ20 ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రతిపాదిస్తుంది. ఈ మాదక ద్రవ్య- ఉగ్రవాద ఆర్థిక వ్యవస్థను బలహీనపర్చాలి' అని ప్రధాని మోదీ తెలిపారు. గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపోజిటరీ ఏర్పాటుకు ప్రధాని మోదీ ప్రతిపాందించారు. మనందరి సమిష్టి జ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించడంలో ఇది కీలకంగా ఉపయోగపడుతుందని ఎక్స్లో పోస్ట్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న సాంప్రదాయ జ్ఞానం, పర్యావరణ అనుకూల జీవన విధానాలు, మానవ సమాజాన్ని బలపరిచే పద్ధతులను భద్రపరచడానికి ఈ నాలెడ్జ్ రిపోజిటరీని ఏర్పాటు చేయాలని సూచించారు.

**'హెల్త్కేర్ రెస్పాన్స్ టీమ్ అవసరం'**

ప్రస్తుతం ప్రపంచానికి సమ్మిళిత, స్థిరమైన అభివృద్ధి అవసరమని మోదీ ఉద్ఘాటించారు. అంతర్జాతీయ ఆరోగ్య ప్రతిస్పందన బృందాన్ని ఏర్పాటు చేస్తే మహమ్మారులను మరింత సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని పేర్కొన్నారు. అందుకోసం జీ20 సభ్య దేశాల్లోని వైద్య నిపుణులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకుందామని ప్రధాని పిలుపునిచ్చారు. ఏదైనా అత్యవసర పరిస్థితికి వెంటనే ప్రతిస్పందించగల గ్లోబల్ హెల్త్కేర్ రెస్పాన్స్ టీమ్ అవసరమని అన్నారు.



**ప్రపచం పురోగతికి ఆఫ్రికా అభివృద్ధి కీలకం**

ప్రపంచ పురోగతికి ఆఫ్రికా అభివృద్ధి కీలకమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్ ఎల్లప్పుడూ ఆఫ్రికాకు మద్దతుగానే ఉందని తెలిపారు. 2023లో దిల్లీలో జరిగిన శిఖరాగ్ర సదస్సులోనే ఆఫ్రికా సమాఖ్యకు జీ20లో శాశ్వత సభ్యత్వం లభించిందని గుర్తుచేశారు. వచ్చే దశాబ్ద కాలంలో ఆఫ్రికాలో 10 లక్షల మంది సర్టిఫైడ్ ట్రైనర్ను తయారు చేసేందుకు సంయుక్తంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు.సదస్సుకు ముందు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమఫోసా చేతులు జోడించి మోదీకి నమస్కరిస్తూ, స్వాగతం పలికారు. జీ7 సదస్సులో భాగంగా ప్రధాని మోదీ వరుస ద్వైపాక్షిక భేటీలతో బిజీబిజీగా గడిపారు. చైనా, ఇటలీ, బ్రిటన్, ఫ్రాన్స్, కెనడా, జర్మనీ, జపాన్, ఆస్ట్రేలియా సహా పలు దేశాల అధినేతలతో విడివిడిగా సమావేశమయ్యారు. మోదీ ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్తో రక్షణ, అణు ఇంధనం సహా పలు రంగాల్లో పరస్పర సహకారం పెంపుపై చర్చించినట్లు విదేశాంగ శాఖ వెల్లడించింది.

# దాయాదుల పోరులో చైనా ఆయుధ పరీక్షలు

● ఆపరేషన్ సింధూర్ను వాడేసుకుంటున్న చైనా
● అమెరికా రిపోర్ట్ వెల్లడి




వాషంగ్టన్ : చైనా అత్యాధునిక ఆయుధ పరీక్షలపై అమెరికా కీలక విషయాలను వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్ను చైనా తనకు అనుకులంగా వాడుకుందని పేర్కొంది. భారత్-పాక్ మధ్య జరిగిన సైనిక ఘర్షణను అవకాశంగా ఉపయోగించుకుని తమ అత్యాధునిక ఆయుధాలను చైనా పరీక్షించిందని తెలిపింది. రక్షణ సామర్థ్యాలను వాస్తవ పరిస్థితుల్లో పరీక్షించుకోవడానికి, ఆయుధాల అమ్మకాలను ప్రోత్సహించడానికి ఈ ఘర్షణను చైనా ఓ అవకాశంగా చూసిందని వెల్లడించింది.భారత్తో పోరులో పాకిస్థాన్ ఎక్కువగా చైనా ఆయుధాలనే వాడింది. తద్వారా చైనా తమ ఆయుధాలను వాస్తవ యుద్ధంలో పరీక్షించుకుంది. తమ ఆయుధ సామర్థ్యాన్ని ప్రపంచానికి తెలియజేసేందుకు కూడా ఈ ఘర్షణను చైనా ఉపయోగించుకుంది. భారత్-పాక్ ఘర్షణ సమయంలో తన ఆయుధ సంపత్తిలో ఉన్న హెచ్క్యూ-9 వాయు రక్షణ వ్యవస్థ, పీఎల్-15 గగనతల క్షిపణులు, జే-10 ఫైటర్ విమానాలను చైనా పరీక్షించిందని అమెరికా నివేదిక పేర్కొంది. భారత్-పాక్ మధ్య ఘర్షణలు ముగిసిన తర్వాత 40 జే-35 ఐదో తరం యుద్ధ విమానాలు, కేజే-500 విమానాలతో పాటు బాలిస్టిక్ క్షిపణులను పాక్కు విక్రయించడానికి చైనా ముందుకొచ్చినట్లు తెలిపింది. ఈ ఏడాది జూన్లో ఇరుదేశాల మధ్య దీనిపై ఒప్పందం కుదిరినట్లు వెల్లడించింది.

**ఆయుధాలు అమ్ముకోవడమే లక్ష్యంగా! :** భారత్, పాక్ సంక్షోభ సమయంలో వాడిన ఆయుధాలు విజయవంతమయ్యాయని చైనా రాయబార కార్యాలయాలు గొప్పగా ప్రచారం చేసుకున్నట్లు ఈ నివేదికలో అమెరికా స్పష్టం చేసింది. ఇదే సమయంలో ఫ్రాన్స్కు చెందిన రఫేల్ యుద్ధ విమానాల ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు చైనా ఓ తప్పుడు ప్రచార కార్యక్రమాన్ని నడిపిందని పేర్కొంది. రఫేల్ యుద్ధ విమానాల అమ్మకాలను తగ్గించేందుకు చైనా తమపై తప్పుడు ప్రచారం చేసిందని ఫ్రాన్స్ నిఘా వర్గాలు పేర్కొన్నట్లు తెలిపింది. తమ ఆయుధాలు రఫేల్ను కూల్చివేసినట్లు చైనా ఏఐ, వీడియో గేమ్ ఇమేజ్లను నకిలీ సోషల్ మీడియా ఖాతాల ద్వారా ప్రచారం చేసిందని వెల్లడించింది. జే-35 యుద్ధ విమానాలను అమ్ముకునేందుకు చైనా ఈ ప్రయత్నం చేసినట్లు తెలిపింది. ఈ ప్రచారంతో ఇండోనేషియాను సైతం రఫేల్ కొనుగోలు ఒప్పందం నుంచి వెనక్కి తగ్గేలా చైనా చేసిందని పేర్కొంది.

**ఖండించిన చైనా :** అయితే అమెరికా నివేదికలోని ఆరోపణలను చైనా తీవ్రంగా ఖండించింది. ఇవి పూర్తిగా అవాస్తవమని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి మావో నింగ్ తెలిపారు. ఈ కమిషన్కు ఎప్పుడూ చైనా పట్ల పక్షపాతం ఉందని, ఈ నివేదికకు ఎలాంటి విశ్వసనీయత లేదన్నారు.ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా, భారత్ మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్థాన్, పీఓకేల్లోని ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసి, అనేక మంది ఉగ్రవాదులను అంతం చేసింది. దీని తర్వాత పాకిస్థాన్ నేరుగా భారత్పై దాడులకు పాల్పడింది. ఈ సమయంలో పాకిస్థాన్కు చైనా అత్యాధునిక ఆయుధాలు, సాంకేతిక సహకారాన్ని అందించింది. అయితే భారత్ తన సొంత బలంతోనే పాకిస్థాన్ను మట్టికరిపించింది. దీనితో భయపడిన పాక్ కాళ్లబేరానికి వచ్చింది. పాకిస్తాన్ నుంచి వచ్చిన అభ్యర్థన మేరకు మే 10న ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది.

# 'మీరంతా 2 దేశాల నడుమ వారధులు

● భారత్తో అనుబంధాన్ని తమ ప్రజలతో సన్నిహితంగా పనిచేయాలి
● దక్షిణాఫ్రికా ప్రగతిలో 17 లక్షల మందికిపైగా భారతీయ వలసదారుల పాత్ర బేష్
● భారత సంతతికి చెందిన టెక్ వ్యాపారులతో ప్రధాని ● భారతీయ సంఘ ప్రతినిధులతో సమావేశం ఫలప్రదమైందన్న ప్రధాని నరేంద్ర మోదీ



దక్షిణాఫ్రికా : దక్షిణాఫ్రికాలోని భారత సంతతికి చెందిన టెక్ వ్యాపారులతో, భారతీయ సంఘ ప్రతినిధులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమావేశమయ్యారు. భారత్తో తమ అనుబంధాన్ని మరింతగా బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జీ 20 నేతల సదస్సులో పాల్గొనడాని కిజొహన్నెస్బర్గ్ వెళ్లిన మోదీ, భారత సంతతికి చెందిన వారితో జరిగిన సమావేశాన్ని ఫలప్రదమైనదని వర్ణించారు.టెక్ రంగాల్లో పనిచేస్తున్న భారత సంతతికి చెందిన వ్యక్తులతో జరిగిన చర్చల్లో ఫిన్టెక్, సోషల్ మీడియా ప్లాట్ఫామ్స్, వ్యవసాయం, విద్య, ఆరోగ్య రంగం, మెడికల్ పరికరాలు వంటి విభాగాల్లో వారు చేస్తున్న పనికి సంబంధించి మోదీ వివరాలు తెలుసుకున్నారు. భారత్తో అనుబంధాన్ని మరింతగా పెంచి, తమ ప్రజలతో సన్నిహితంగా పనిచేయండని ప్రధాన మంత్రి వారికి సూచించారు.

**ప్రజల్లో విస్తృతంగా పెంపొందించేందుకు కృషి! :** మోదీతో దక్షిణాఫ్రికా భారతీయ సంఘ సభ్యులు తమ అనుభవాలను పంచుకున్నారు. భారత్ వివిధ రంగాల్లో నమోదు చేస్తున్న పురోగతిని వారు అభినందించారని మోదీ వెల్లడించారు. ప్రజల అనుబంధాన్ని మరింతగా బలోపేతం చేసే ప్రయత్నాలను కొనసాగించాలని వారికి సూచించినట్లు తెలిపారు. అలాగే యోగా, ఆయుర్వేదం వంటి భారతీయ సంస్కృతిని దక్షిణాఫ్రికా ప్రజల్లో విస్తృతంగా పెంపొందించేందుకు కృషి చేయాలని మోదీ కోరారు. ఈ సందర్భంగా "రెండు దేశాల మధ్య మీరూ ఒక జీవవంతెన వంటివారు" అని మోదీ గుర్తుచేశారని, దక్షిణాఫ్రికాలోని 17 లక్షల మందికిపైగా ఉన్న భారతీయ వలసదారుల పాత్ర ప్రశంసనీయమని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ చెప్పారు. మహాత్మా గాంధీ, నెల్సన్ మండేలా వారసత్వాన్ని యువతతో అనుసంధానం చేసే కార్యక్రమాలకు వారు చేస్తున్న కృషిని కూడా మోదీ అభినందించారు.

**క్విజ్ ఎంతో ఉపయోగకరంగా! :** చిన్మయ మిషన్ ప్రతినిధులు ఈ సందర్భంగా మోదీకి భారత్, దక్షిణాఫ్రికాలో పండిన శ్రీఅన్నం (మిల్లెట్స్)తో కూడిన కలశంను అందించారు. ఈ కలశాన్ని డర్బన్లోని అన్నపూర్ణ దేవి ఆలయంలో ప్రతిష్ఠించనున్నట్లు మోదీ తెలిపారు. దక్షిణాఫ్రికాలో నిర్వహించిన భారత్ కో జానియే క్విజ్ విజేతలతో కూడా మోదీ భేటీ అయ్యారు. భారత చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలపై ప్రవాస భారతీయుల్లో అవగాహన పెంచేందుకు క్విజ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు.

**ఆస్ట్రేలియా ప్రధానితో మోదీ ద్వైపాక్షిక సమావేశం :** ఇక జీ20 సదస్సు పర్యటనలో భాగంగా ఆస్ట్రేలియా ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్తో మోదీ ద్వైపాక్షిక సమావేశం కూడా జరిగింది. రక్షణ భద్రత, కీలక ఖనిజాలు, వాణిజ్యం, పెట్టుబడులు, ప్రజల సంబంధాలు వంటి విభాగాల్లో ఇరుదేశాల సహకార పురోగతిని నేతలు సమీక్షించారు. జొహానెస్బర్గ్ చేరుకున్న కొన్ని గంటలకే ఈ సమావేశం జరిగింది. అదే విధంగా, నాస్పర్స్ చైర్మన్, సీఈవోతో కూడా మోదీ భేటీ అయ్యి భారత డిజిటల్ ఎకోసిస్టమ్లో అవకాశాలు, పెట్టుబడుల విస్తరణపై చర్చించారు.

**మోదీకి ఘన స్వాగతం :** జీ 20 సదస్సులో పాల్గొనడానికి గౌటెంగ్లోని వాటర్క్లూఫ్ ఎయిర్ ఫోర్స్ బేస్కు చేరుకున్న మోదీకి ఘనస్వాగతం లభించింది. ఆఫ్రికా ఖండంలో జరుగుతున్న ఇదే తొలి జీ 20 సదస్సు. 2023లో భారత్ అధ్యక్షత వహించినప్పుడు ఆఫ్రికన్ యూనియన్ జీ 20 శాశ్వత సభ్యత్వం పొందింది.

# 'గంఛా'తో ప్రధాని మోడీ రాజకీయం

● 'టవల్' రాజకీయంతో బిహారీల మనసులు గెల్చుకున్న ప్రధాని ● దేశ రాజకీయాలలో - గంఛాతో గ్రాఫ్ అప్ చేసుకున్న మోడీ
● ఇప్పుడు దేశ మంతటా ఫ్యాషన్గా మారుతున్న గంఛా



పట్నా : బిహార్ నుంచి అసోం దాకా, బంగాల్ నుంచి జార?ండ్ దాకా, ఒడిశా నుంచి తమిళనాడు దాకా ఎక్కడ ఎన్నికల ప్రచారం చేసినా ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్టైలే వేరు. పెద్ద సంఖ్యలో ఉండే మాస్ ఓటర్లను ఆయన ఇట్టే ఆకట్టుకుంటారు. తాజాగా బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభల నుంచి సీఎం నీతీశ్ ప్రమాణ స్వీకారోత్సవ సభ దాకా ప్రతీ వేదికపై మోదీ వ్యూహాత్మకంగా 'గంఛా' (టవల్)ను ఊపారు. తద్వారా దాన్ని నిత్యం ధరించి ఉండే కోట్లాది బిహారీలతో ఈజీగా కనెక్ట్ అయిపోయారు. గతంలో తమిళనాడు, అసోం, బంగాల్, ఒడిశా, జార?ండ్ ఎన్నికల ప్రచారాల్లోనూ గంఛాను మోదీ ఊపారు. ప్రధాని ప్రచార సరళి వల్ల 'గంఛా' రీబ్రాండింగ్ జరుగుతోందని పరిశీలకులు అంటున్నారు. ఈ ట్రెండ్ యూత్లో గంఛాకు క్రేజ్ను పెంచుతుందని అంచనా వేస్తున్నారు. ఇంతకీ గంఛా చరిత్ర ఏమిటి? దీనితో బిహారీలకు ఉన్న సామాజిక, సాంస్కృతిక సంబంధం ఏమిటి? బిహార్లో ఆర్థిక విప్లవానికి గంఛాతో లింకేమిటి? ఏయే రాష్ట్రాలు, ఏయే దేశాల ప్రజలు దాన్ని వినియోగిస్తున్నారు? దీనిపై ఓ సారి దృష్టి సారిస్తే...

**గంఛా మా జీవితం, మా గౌరవం :** బిహార్లోని సుపాల్ పట్టణంలో ఉన్న ఓ వీధిలో గంఛాను ధరించి నడిచి వెళ్తున్న ప్రశాంత్ కుమార్ను 'ఈటీవీ భారత్' పలకరించింది. "ప్రధాని మోదీ గంఛాను ఊపడం గురించి మీరేం చెబుతారు? చదువుకొని ఉద్యోగం చేస్తున్నప్పటికీ, తల చుట్టూ గంఛాను ఎందుకు చుట్టుకున్నారు?" అని అడగగా, "ఇది కేవలం గంఛా కాదు. ఇది మా జీవితం, మా గౌరవం, మాకు గర్వకారణం. బిహారీలకు ఇదొక వరం" అని ప్రశాంత్ బదులిచ్చారు.

**ఏ సీజన్లోనైనా గంఛా ఉండాల్సిందే! :** బిహార్లోని గోపాల్ గంజ్ పట్టణ ప్రధాన మార్కెట్లో అరుణ్ షా అనే దుకాణదారుడు చెవులకు గంఛా చుట్టుకొని టీ తాగుతుండగా ఈటీవీ భారత్ పలకరించింది. మీ గంఛా గురించి చెప్పండి అనగానే, ఠమేం చలిగా ఉన్నా, వేడిగా ఉన్నా గంఛాను వాడుతాం. వేడిలో దీనితో చెమటను తుడుచుకుంటాం. చలిలో మా చెవులను కప్పుకుంటాం" అని బదులిచ్చాడు. బిహార్లోని గయ పట్టణ వీధుల్లోకి ఈటీవీ భారత్ వెళ్లగా, కొందరు భుజాలపై గంఛాలు ధరించి కనిపించారు. మరికొందరు చెవులకు గంఛా కట్టుకున్నారు. పొలాల్లో పనిచేసే రైతుల నుంచి బస్సు, ట్రక్కులు నడిపే డ్రైవర్ల దాకా అందరూ గంఛాలతో కనిపించారు.

**'బ్రాండ్ బిహార్'ను ప్రమోట్ చేసిన ప్రధాని :** బిహారీలోని అన్ని వర్గాల ప్రజలు గంఛాను ధరించడాన్ని గౌరవపూర్వక అంశంగా భావిస్తారు. దాన్ని తమ ఆత్మగౌరవ చిహ్నంగా పరిగణిస్తారు. గంఛాను ఊపడం ఒక విజయ సంకేతం. అందుకే ఇటీవలె బిహార్ సీఎం నీతీశ్ ప్రమాణ స్వీకారం వేళ, వేదికపై ప్రధాని మోదీ ఆనందంగా గంఛాను ఊపారు. అది చూసి సభకు హాజరైన ప్రజలతో పాటు వేదికపై ఉన్న ముఖ్యులంతా నిలబడి చప్పట్లు కొట్టారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈనేపథ్యంలో తాజాగా నవంబరు 21న బిహార్ రాష్ట్ర బీజేపీ ఓ ట్వీట్ చేసింది. "బిహార్ గౌరవానికి ప్రతీక గంఛా. మోదీజీ ఎక్కడికి వెళ్లినా, గంఛాను సగర్వంగా ఊపారు. తద్వారా యావత్ దేశంలో 'బ్రాండ్ బిహార్'ను ప్రమోట్ చేశారు" అని అందులో రాసుకొచ్చారు. బిహార్తో పాటు వచ్చే సంవత్సరం ఎన్నికలు జరగనున్న తమిళనాడు, అసోం, బెంగాల్ రాష్ట్రాల్లో గతంలో జరిగిన సభల్లో గంఛాను మోదీ ఊపిన, భుజంపై ధరించిన వీడియో క్లిప్లను ఈ ట్వీట్కు జోడించారు.

**గంఛా రాజకీయాలతో మోదీ గ్రాఫ్ అప్ :** 'గంఛా రాజకీయాలు' బిహార్ సహా దేశంలోని చాలా రాష్ట్రాల్లో ప్రధాని మోదీ ప్రజాదరణను పెంచాయని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. బిహారీల సంస్కృతిపై తనకు ఉన్న గౌరవాన్ని వ్యక్తం చేయడానికి ఎన్నికల ప్రచార సభల్లో గంఛాను మోదీ ధరించారు. ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారానికి వెళ్లినప్పుడు కూడా అక్కడి సంస్కృతి, సంప్రదాయాలకు అనువైన గంఛాలను భుజంపై, మెడలో ప్రధాని మోదీ వేసుకున్నారు. విపక్ష ఇండియా కూటమి అగ్రనేతలు రాహుల్ గాంధీ, అఖిలేశ్ యాదవ్, తేజస్వి యాదవ్ కూడా గంఛాను ధరించి బిహార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. దీనివల్ల దేశవ్యాప్తంగా బిహారీ గంఛాకు డిమాండ్ పెరుగుతుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. స్టైలిష్ దుస్తులను ఇష్టపడే యువత కూడా గంఛాల కొనుగోలుకు మొగ్గు చూపే ఛాన్స్ ఉందని అంటున్నారు. ఇదే జరిగితే బిహార్లో గంఛాలు తయారుచేసే కుటీర పరిశ్రమకు ఆర్డర్లు వెల్లువెత్తుతాయి. వాటిలో పనిచేసే వేలాది కార్మికులకు మళ్లీ మంచిరోజులు వస్తాయి.

**గంఛా తయారీ పరిశ్రమ: బిహార్లో మినీ మాంచెస్టర్ :** బిహార్లో గంఛా వినియోగం ఎంత భారీగా ఉందో, దాని తయారీ పరిశ్రమ కూడా అంతపెద్దగా ఉంది. దీనిపై ఆధారపడి ఎంతోమంది నేత కార్మికుల కుటుంబాలు జీవిస్తున్నాయి. బిహార్ ప్రభుత్వం ప్రకారం ప్రస్తుతం గంఛా తయారీ పరిశ్రమలో 3.66 లక్షల మంది నేత కార్మికులు పనిచేస్తున్నారు. ఈ పరిశ్రమకు ప్రధాన కేంద్రం గయాజీ జిల్లా. ఈ జిల్లాలోని పట్వాటోలి పట్టణాన్ని మినీ మాంచెస్టర్ అంటారు. ఇక్కడ 12 వేల పవర్ లూమ్లతో, ప్రతిరోజు లక్షలాది గంఛాలను తయారు చేస్తున్నారు. ఈ పరిశ్రమ ద్వారా స్థానికంగా దాదాపు 15వేల కుటుంబాలు ఉపాధిని పొందుతున్నాయి.

**ఏయే రాష్ట్రాలు, దేశాల్లో వినియోగిస్తారు? ఎందుకు వినియోగిస్తారు? :** 'గంఛా'ను ముతక కాటన్ వస్త్రంతో తయారు చేస్తారు. ఇది దీర్ఘ చతురస్ర ఆకారంలో ఉంటుంది. బిహార్లో ఒక్కో రాజకీయ పార్టీ ఒక్కో రంగులో గంఛాను వాడుతోంది. గంఛాను బిహారీలు 'అంగూచా' అనే పేరుతోనూ పిలుస్తారు. గంఛాను అసోం, ఒడిశా, బంగాల్, జార?ండ్, పూర్వాంచల్ ప్రాంతాల్లోనూ ప్రజలు ధరిస్తారు. అసోంలో గంఛాను 'గమోసా' అంటారు. ఆయా రాష్ట్రాల ప్రజలు దీన్ని తమ కల్చర్లో ఒక భాగంగా భావిస్తారు. పండుగలు, పూజలు, శుభ కార్యాలు, వ్యవసాయ పనుల వేళ గంఛాను ధరిస్తారు. ఎండాకాలంలో తలపై, చలికాలంలో చెవులపై గంఛాను కప్పుకుంటారు. గంఛాతో చెమటను తుడుచుకుంటారు. ప్రజల దైనందిన జీవితంలో భాగం కావడం వల్ల, ఎన్నికల టైంలో గంఛాతో ఓటర్లు ఈజీగా కనెక్ట్ అయిపోతుంటారు. అందుకే ఇది ఎన్నికల ప్రచారంలో ఒక ప్రభావశీల అంశంగా మారింది. ఇక బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక, పాకిస్థాన్ సహా పలు దేశాల్లోనూ ప్రజలు గంఛాను ధరిస్తారు.

**బాలీవుడ్ నుంచి భోజ్పురి దాకా గంఛా :** బాలీవుడ్ నుంచి భోజ్పురి సినీ పరిశ్రమ దాకా ఎంతోమంది ప్రముఖ నటుల సినిమాల్లో గాంఛా స్పెషల్ అట్రాక్షన్గా నిలిచింది. హిందీ మూవీ 'కూలీ'లో అమితాబ్ బచ్చన్ గంఛా ధరించారు. 'కూలీ నంబర్ 1'లో యాక్టర్ గోవింద ధరించిన గంఛాను ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదు. రాజ్కుమార్, దిలీప్ కుమార్ వంటి నటులు కూడా గంఛాను ధరించి నటించారు. భోజ్పురి సినిమాల్లోనైతే హీరోలు గంఛా ధరించిన సినిమాలు హిట్ కొట్టాయి. బిహార్కు చిహ్నంగా ఉన్న ఈ గంచా, కొన్ని మూవీస్లో బందిపోట్ల పాత్ర పోషించే నటుల భుజాలపై కనిపించింది.

**'గంఛా' పదం ఎలా పుట్టింది ? :** ప్రాచీన భారతదేశంలో చేతితో నేసిన వస్త్రాన్ని గంఛాగా ఉపయోగించేవారు. 'గంఛా' అనేది బెంగాలీ పదం. దీని అర్థం 'తుడిచే వస్త్రం'.'అంగోంచన్' అనే సంస్కృత పదం నుంచి 'గంఛా' అనే పదం ఏర్పడిందని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రాలజీ డైరెక్టర్ డాక్టర్ రాజ్నాథ్ ఝా తెలిపారు. 'గం' అంటే 'గమనం'(నడవడం) అని, 'ఛ' అంటే 'వస్త్రం' అని అర్థాలు. అవధి - భోజ్పురి పదం 'గాంఛి' నుంచి 'గంఛా' ఉద్భవించి ఉండొచ్చని ఆయన చెప్పారు. ఈ



పదం మూలాలు ప్రాకృత భాషలోనూ ఉన్నాయన్నారు.

**వివాహ వేడుకల్లో తప్పనిసరి గంఛా :** "ప్రాచీన కాలం నుంచే బిహార్లో గంఛా వినియోగంలో ఉంది. ప్రత్యేకించి వివాహ సమయాల్లో దీన్ని తప్పక వాడుతుంటారు. వివాహాల వేళ వధువు చున్నీని, వరుడు గంఛాను వినియోగిస్తారు. వధువు చున్నీతో వరుడి గంఛాకు ముడివేస్తారు. గంఛాను రక్షణకు చిహ్నంగా పరిగణించి వరుడి తలపై కడతారు. వరుడి భుజంపై మరో గంఛా ఉంటుంది. కన్యాదాన వేడుకలో వధువు తండ్రి కూడా గంఛాను ఉపయోగిస్తాడు. పెళ్లి మండపంలో వధువు, వరుడిని ఎదురెదురుగా నిల్చోబెడతారు. అనంతరం వారిద్దరి మధ్య ఒక గంఛాను వధువు సోదరుడు పట్టుకుంటాడు. అనంతరం గంఛాను చూస్తూ మూడు నుంచి ఐదుసార్లు వధూవరులు ప్రదక్షిణలు చేస్తారు. ఇవి ముగిశాక, మీరిద్దరు ఇక వైవాహిక బంధంలోకి ప్రవేశిస్తున్నారని వధువు సోదరుడు చెబుతాడు. బిహార్లోని మిథిల ప్రాంతంలో నేటికీ ఈ సంప్రదాయాన్ని ఫాలో అవుతున్నారు" అని జ్యోతిష్కుడు డాక్టర్ ధీరజ్ కుమార్ ఝా తెలిపారు.

**గాంఛాలోనే సత్తును తింటారు :** "బిహార్లోని భోజ్పూర్ ప్రాంతానికి చెందిన రైతులు నేటికీ సత్తును గాంఛాలోనే తింటారు. తలను కప్పుకోవడానికి, ధోతీపై కప్పుకోవడానికి గంఛాను వాడుతుంటారు. ఇది ప్రజల జీవన విధానం, ఆచారాల్లో ఒక భాగంగా మారిపోయింది" అని భోజ్పురి సాహితీవేత్త సంజీవ్ సిన్హా తెలిపారు.

పత్తి నూలు ఉత్పత్తి యూనిట్ను ఏర్పాటు చేయాలి "పట్వాటోలిలో వేలాది కుటుంబాలకు ఆసరాగా గంఛా తయారీ పరిశ్రమ నిలుస్తోంది. వీటి తయారీకి అవసరమైన ముడి సరుకులను పంజాబ్ సహా పలు దక్షిణభారత రాష్ట్రాల నుంచి తెప్పించుకుంటారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి ఈ పట్టణంలో పత్తి నూలు ఉత్పత్తి యూనిట్ను ఏర్పాటు చేయాలి. దీనివల్ల ఉపాధి అవకాశాలు మరింతగా పెరుగుతాయి" అని పట్వాటోలికి చెందిన నేత కార్మికుడు గోపాల్ పట్వా తెలిపారు.

**మోదీ వల్ల బిహార్ గంఛాకు బ్రాండ్ ఇమేజ్ :** "ప్రధాని మోదీ వల్ల బిహార్ గంఛాకు బ్రాండ్ ఇమేజ్ వచ్చింది. దీనివల్ల రాబోయే రోజుల్లో సేల్స్ పెరిగే అవకాశాలు ఉన్నాయి. అదే జరిగితే పట్వాటోలీలో ఉన్న నేత కార్మికులకు చేతినిండా పని దొరుకుతుంది" అని నేత కార్మికుడు గోపాల్ ప్రసాద్ పట్వా తెలిపారు.

**వివాదం నుంచి ప్రచారం దాకా గంఛా :** "నాలుగైదు ఏళ్ల క్రితం దిల్లీలోని కనాట్ ప్లేస్లో ఒక ఆసక్తికర ఘటన జరిగింది. బిహార్కు చెందిన నీలోత్పల్ మృణాల్ అనే యువకుడు గంఛా ధరించి ఒక లగ్జరీ రెస్టారెంట్కు వెళ్లాడు. దీంతో అతడికి ఎంట్రీ ఇవ్వలేదు. చివరకు ఎలాగోలా నీలోత్పల్ గంఛా ధరించే ఆ రెస్టారెంటులోకి వెళ్లాడు. గంఛా అనేది బిహారీ సంస్కృతికి ప్రతీక అని చాటిచెప్పాడు. ప్రధాని మోదీ వల్ల గంఛా ఖ్యాతి మరింత పెరిగింది. దాని చరిత్ర గురించి చాలామంది ఆసక్తిగా తెలుసుకుంటున్నారు. రాజకీయ ప్రచారంలో కీలక భాగంగా గంఛా మారింది" అని సీనియర్ జర్నలిస్ట్ సునీల్ పాండే తెలిపారు.

**ప్రజల సెంటిమెంటును గెల్చుకున్న మోదీజీ :** "సాంస్కృతిక అంశాలతో ప్రజలు త్వరగా కనెక్ట్ అవుతారు. అందుకే ఇలాంటి టాపిక్స్ను ఎన్నికల ప్రచారం వేళ ప్రధాని మోదీ చాలా బాగా వినియోగించుకుంటున్నారు. ఈక్రమంలోనే ప్రచార సభలు, ర్యాలీలలో గంఛాను ధరిస్తున్నారు. బిహార్తో పాటు చాలా రాష్ట్రాల ఎన్నికల ప్రచార ర్యాలీలలో మోదీజీ గంఛాను ధరించారు. తద్వారా ఆయా రాష్ట్రాల ప్రజల సెంటిమెంటును గెల్చుకోగలిగారు. చాలా రాజకీయ పార్టీల అగ్రనేతలు కూడా గంఛాను ధరిస్తుంటారు" అని రాజకీయ విశ్లేషకుడు డాక్టర్ సంజయ్ కుమార్ విశ్లేషించారు.

# నోబెల్ గ్రహీతకు 'అవార్డు' చిక్కులు..

● మరియా పై కుట్రలు, విద్వేషాన్ని ప్రేరేపించడం, ఉగ్రవాదం వంటి ఆరోపణలు ● పలు కేసులు ఉండడంతో చర్యలు చేపట్టిన వెనుజులాసర్కార్ ● దేశం దాటి బయటకు వెళ్తే పరారీలో ఉన్న నేరస్థురాలిగా ప్రకటిస్తామని ప్రకటన
● అవార్డు అందుకుంటే 'నేరమేనంటున్న ప్రతినిధులు



ఓస్లో : ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి వెనెజువెలా విపక్ష నేత మరియా కొరీనా మచాడో ను వరించిన విషయం తెలిసిందే. డిసెంబర్ 10న నార్వే రాజధాని ఓస్లోలో నోబెల్ పురస్కారాల ప్రదానోత్సవం జరగనుంది. అయితే ఈ అవార్డును అందుకునే విషయంలో మరియానా చిక్కులు ఎదురవుతున్నాయి. అజ్ఞాతంలో ఉన్న ఆమె నోబెల్ బహుమతి స్వీకరించడానికి దేశం దాటి బయటకు వెళ్తే పరారీలో ఉన్న నేరస్థురాలిగా ప్రకటిస్తామని వెనెజువెలా అటార్నీ జనరల్ వెల్లడించారు. మరియాపై కుట్రలు, విద్వేషాన్ని ప్రేరేపించడం, ఉగ్రవాదం వంటి ఆరోపణలు, పలు కేసులు ఉండడంతో ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.కరేబియన్ సహా చుట్టుపక్కల ఉన్న సముద్రాలపై అమెరికా సైనిక దళాల మోహరింపునకు మద్దతు ఇచ్చినందుకు మరియాపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు అటార్నీ జనరల్ తన నివేదికలో తెలిపారు. అందుకే ఆమె దేశం దాటి వెళ్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. దీంతో వచ్చే నెలలో నోబెల్ పురస్కారాన్ని తీసుకునేందుకు మరియా వెళ్లకపోవచ్చని సమాచారం.

**మర్యాద పోగొట్టుకోవాలా? మిత్రుడ్ని కోల్పోవాలా?:** ట్రంప్ శాంతి ప్రణాళికపై జెలెన్స్కీ వెనెజువెలా ముఠాల నుంచి మాదకద్రవ్యాలు అమెరికాను ముంచెత్తుతున్నాయని ట్రంప్ మొదటి నుంచి ఆరోపిస్తున్నారు. ఈ ముఠాలతో వెనుజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోకు కూడా సంబంధాలున్నాయని ట్రంప్ కార్యవర్గం ఇప్పటికే తీవ్ర ఆరోపణలు చేసింది.ఏడాదిగా అజ్ఞాతంలోనే ఉంటున్నారని పేర్కొంది. తనను నోబెల్కు ఎంపిక చేయడంపై మరియా సోషల్ మీడియా వేదికగా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ పురస్కారాన్ని కష్టాల్లో ఉన్న వెనెజువెలా ప్రజలతోపాటు తమ పోరాటానికి నిర్ణయాత్మక మద్దతు ఇస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్నకు అంకితమిస్తున్నట్లు ప్రకటించారు.

# సీట్ల పంపకాలపై ఇండియా కూటమి ఫోకస్



చెన్నై : 2026 తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికల వేడి అప్పుడే మొదలైంది. ఇప్పటికే పార్టీల మధ్య పొత్తులపై చర్చలు మొదలయ్యాయి. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమితో దూకుడుగా ఉంది. అధికార డీఎంకేతో కలిసి పోటీ చేసేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది. డీఎంకేతో సీట్ల పంపకాలపై చర్చలు జరిపేందుకు హస్తం పార్టీ ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఇదే సమయంలో తమిళనాట విజయ్ తమిళగ వెట్రి కజగం(టీవీకే) పార్టీతో కాంగ్రెస్ పొత్తుపై వస్తున్న వార్తలకు కూడా చెక్ పెట్టింది.అధికార డీఎంకేతో చర్చలు జరపడానికి నియమించిన కమిటీలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సహా ఐదుగురు సభ్యులు ఉన్నారు. ఈ విషయాన్ని తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కే సెల్వపెరుంతగై తెలిపారు. ఈ బృందానికి తమిళనాడు, పుదుచ్చేరి పార్టీ ఇన్ఛార్జ్ నాయకత్వం వహిస్తారని చెప్పారు. మరోవైపు ఈ కమిటీ ఏర్పాటును కాంగ్రెస్ సీనియర్ నాయుకుడు పి చిదంబరం స్వాగతించారు. ఇది కూటమి ఐక్యతను బలపరుస్తుందని అన్నారు. అంతేకాకుండా పొత్తుపై వస్తున్న వార్తలకు చెక్ పెడుతుందని చెప్పారు. ఈ మేరకు ఎక్స్లో పోస్ట్ చేశారు.2026 అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాడులో డీఎంకే-కాంగ్రెస్ కూటమికి సంబంధించి గందరగోళం నెలకొంది. దళపతి విజయ్కు చెందిన టీవీకేతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకోవచ్చనే వదంతుల నేపథ్యంలో ఇండియా కూటమిలోని అధికార డీఎంకే వర్గాలు ఆందోళన వ్యక్తం చేశాయి.ఇదే సమయంలో డీఎంకేకు చెందిన కీలక నేత ఒకరు కాంగ్రెస్-టీవీకే పొత్తుపై వస్తున్న వార్తలను ఏఐసీసీ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఆ ఊహాగానాలకు చెక్ పెట్టేందుకు, కాంగ్రెస్- డీఎంకే కార్యకర్తల్లో ఉన్న గందరగోళాన్ని తొలగించేందుకు ఈ కమిటీని ఏర్పాటు చేసినట్లు స్పష్టమవుతోంది. ఈ కమిటీ ఏర్పాటు ద్వారా కూటమి లక్ష్యం చెక్కుచెదరకుండా ఉంటుందని కాంగ్రెస్ అభిప్రాయపడుతోంది.



"పాడుకొనే వేళ పాడుతాను - ప్రజల కోసమే పాడుతాను."
-శ్రీశ్రీ



"యుగయుగాల సత్యమిదిధర్మమే జీవన మార్గము."
-విశ్వనాథ సత్యనారాయణ



"మనిషి బంధనాల్లో కాదు - స్వేచ్ఛలోనే పుడతాడు."
-చలం





# బీసీలకు పచ్చి దగా

● జీవో నెం.46ను వెంటనే విరమించుకోవాలి ● 50శాతం సీలింగ్ తో ఎన్నికలు నిర్వహించాలనుకోవడం మోసం
● హై కోర్ట్ వాదనలు వినిపించడానికి గడువు ఉన్నప్పటికి ఆ దిశగా నిబర్ధదతో చర్యలకు ఉపక్రమించాలసిన ప్రభుత్వం ముందుగానే చేతులు ఎత్తేసింది ● క్యాబినెట్ లో నిర్ణయం తీసుకోవడం ప్రభుత్వ బి.సి వ్యతిరేక చర్యలకు నిదర్శనం
● తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లకు జీవో నెం. 46 విడుదల చేయడం బి.సి.లకు పచ్చి దగా చేసిందని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ జీవోను వెంటనే విరమించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జరిగిన బీసీ సంఘాల సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు. జీవో విడుదల చేసి, ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కలిపి 50 శాతం లోపు రిజర్వేషన్లు కొనసాగిస్తూ ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేయడం బీసీ లకు చేసిన పచ్చి దగా చేసిందన్నారు. ఒకవైపు హై కోర్ట్ వాదనలు వినిపించడానికి గడువు ఉన్నప్పటికి, ఆ దిశగా నిబర్ధదతో చర్యలకు ఉపక్రమిందాలసిన ప్రభుత్వం ముందుగానే చేతులు ఎత్తేసి జీవో ను విడుదల చేయడం మోసం చేయడమే అన్నారు. అంతకు ముందే క్యాబినెట్ లో నిర్ణయం తీసుకోవడం ప్రభుత్వ బి.సి వ్యతిరేక చర్యలకు నిదర్శనం. 42 శాతం చట్టబద్ధంగా రిజర్వేషన్లు అమలు చేస్తామని, అందుకు కట్టుబడి ఉన్నామని ప్రభుత్వం ఇన్నాలుగా చెప్పింది కేవలం మధ్యపెట్టం. ఇప్పటికే డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆదరంగా బిల్లు 3, బిల్లు 4 లను రూపొందించి రాష్ట్ర చట్టసభలలో ఆమోదించి రాష్ట్రపతికి పంపారు. ఆ బిల్లులు ఏ దశలో ఉన్నాయో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు పట్టించుకొన్న పాపాన పోలేదు. ఈ నెల 20వ తేదిన, డెడికేటేడ్ కమిషన్ నివేదిక ఇచింది అంటూ. ఆ నివేదిక ఆదరంగా జీవో 45ను విడుదల చేస్తునట్లు చెప్పడం హాస్యపదంగా ఉంది. గతంలో డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన నివేదికల ఆధరంగానే రిజర్వేషన్ల శాతంను స్వీకరించి బిల్లు 3, బిల్లు 4 లను రూపొందించచడం, రాష్ట్ర అసెంబ్లీ, మండలిలలో ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. అలాంటప్పుడు మళ్ళీ కొత్తగా ఈ నెల 20 వ తేదిన డెడికేటేడ్ కమిషన్ నివేదిక ఇచ్చింది అని పేర్కుంటూ కొత్తగా 50 శాతం లోపే అన్ని వర్గాల రిజర్వేషన్లను స్థానిక సంస్థలలో అమలు చేస్తామని చెప్పడం, ఈ ప్రభుత్వం యొక్క అనేకతను బట్టబయలు చేస్తున్నది. వర్తమాన స్థితి గతులకు అనుగుణంగా రాజకీయ వెనకబాటు తనమును సమగ్రంగా అధ్యయనం చేయాలనీ సుప్రీం కోర్టు సూచించింది. అయితే ఆ దిశగా డెడికేటేడ్ కమిషన్ కృషి చేసిన దాఖలు ఎక్కడ కనించడం లేదు. రూమ్ లలో కూర్చొని ఇష్టరీతిలో నివేదికలు తయారుచేసి బి.సి.ల జీవితాలను, ఉన్నత రాజకీయ అవకాశాలను ఈ ప్రభుత్వం కోల్పోయే లాగా కుట్ర చేసింది. ప్రభుత్వం చేసిన సీపెక్ సర్వే కుడా పూర్తిగా తప్పుల మాయం అందులో బి.సి. ల జనాభాను తక్కువ చేసి చూపించారు. ఈ సీపెక్ సర్వే చట్టబద్ధం న్యాయబద్ధం కాదు కోర్టులలో నిలబడదు. దీని ఆదరంగా తీసుకొని నిర్ణయాలు పూర్తి మోసపురితం మైనవి. జీవోనెం. 46 ని వెంటనే ఉపసంహరించుకోవాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు

## తెలంగాణ-నార్త్ ఈస్ట్ కనెక్ట్ స్పోర్ట్స్ ఫెస్టివల్‌లో "స్పిరిట్ ఆఫ్ ద గేమ్స్"కు ప్రాధాన్యత

● కనెక్టింగ్ తెలంగాణ అండ్ నార్త్ ఈస్ట్ చర్చాగోష్టిలో వక్తలు ● మిజోరం క్రీడల మంత్రి సహా పలువురు హాజరు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ-నార్త్ ఈస్ట్ కనెక్ట్ స్పోర్ట్స్ ఫెస్టివల్‌లో భాగంగా "స్పిరిట్ ఆఫ్ ద గేమ్స్ -కనెక్టింగ్ తెలంగాణ అండ్ నార్త్ ఈస్ట్" అనే అంశంపై శనివారం నాడు విశిష్ట చర్చాగోష్టి జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ, ఈశాన్య రాష్ట్రాల నుంచి ప్రముఖ క్రీడాకారులు, అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. మిజోరం రాష్ట్ర యువజన సేవల క్రీడల శాఖ మంత్రి లాల్లింగ్ లోవాహ్మర్ "మిజోరం -ఫ్యూచర్ స్పోర్ట్స్ పవర్ హౌస్" అంశంపై మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రాలలోని క్రీడా ప్రతిభను జాతీయ వేదికకు తీసుకెళ్లే అవకాశాలను వివరించారు. తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ తెలంగాణలో క్రీడల అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను సంక్షిప్తంగా వివరించారు. బ్యాడ్మింటన్ స్టార్ పుల్లెల గోపీచంద్ తన అకాడమీ నిర్వహణ, ప్రతిభావికాస విధానాలపై మాట్లాడారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఫుట్‌బాల్ స్టార్ బయ్ చింగ్ భూటియా క్రీడా సంఘాలు, ప్రజల భాగస్వామ్యంపై ప్రాధాన్యతను వివరించారు.

మణిపూర్ వెయిట్‌లిఫ్టింగ్ స్టార్, పద్మశ్రీ మీరాబాయి చాను క్రీడల్లో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లను అంచనా వేసి, వాటి పరిష్కార దిశలో సూచనలు చేశారు. అర్జున అవార్డు గ్రహీత బాక్సర్, ఎల్. సరితాదేవి క్రీడాకారుల తీర్చిదిద్దడంలో కోచ్‌ల కీలకపాత్రను విశదీకరించారు. త్రిపురకు చెందిన అర్జున అవార్డు గ్రహీత మంతు దేవనాద్ జిమ్నాస్టిక్స్ క్రీడాకారుల అభివృద్ధిలో అకాడమీల ప్రాధాన్యాన్ని వివరించారు. క్రీడా జర్నలిస్టు ఇంద్రనీల్ దాస్ ఈశాన్య రాష్ట్రాల్లో క్రీడల వల్ల సంభవించిన సామాజిక మార్పులను వివరించారు. మణిపూర్ వెటరన్ జర్నలిస్టు ప్రదీప్ ఫాంజోభం చర్చాగోష్టి సమన్వయకర్తగా వ్యవహరించారు. వక్తలు తెలంగాణ-ఈశాన్య రాష్ట్రాలకు క్రీడా రంగంలో ఉన్న విస్తృత అవకాశాలను గుర్తిస్తూ, ప్రభుత్వాలు, క్రీడా సంఘాలు,




ప్రజలు కలిసి పనిచేసే అవసరాన్ని హైలైట్ చేశారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ డా. సోనీ బాలాదేవి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మరియు ఈశాన్య రాష్ట్రాలకు చెందిన పలువురు అర్జున, ద్రోణాచార్య అవార్డు గ్రహీతలు, క్రీడా సంఘాలు, ఫెడరేషన్ ప్రతినిధులు, స్పోర్ట్స్ అథారిటీ కోచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్, బిజెపిలు బీసీలకు చేసిన మోసం జీవో 46

● బీసీలను నమ్మించి మోసగించిన బిజెపి,కాంగ్రెస్ లను చరిత్ర ● బీసీలను సర్పంచ్ లుగా కాకుండా ఆ రెండు పార్టీలు కుట్ర ఫలితమే జీవో 46 విడుదల ● కాంగ్రెస్ బిజెపిల మోసాలపై బీసీ సమాజం మేల్కొనాలి
● 23న రాష్ట్రవ్యాప్తంగా జీవో నెంబర్ 46 ప్రతులను దగ్ధం ● బీసీ జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే సర్పంచి ఎన్నికలలో బీసీ ఎస్సీ ఎస్టీ సామాజిక రిజర్వేషన్లు పరిమితి 50 శాతం మించకూడదనీ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 46 విడుదల చేయడానికి తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, కాంగ్రెస్ బిజెపిల మోసం ఫలితమే జీవో నెంబర్ 46 విడుదల అయిందని బిసి జేఏసీ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల జనాభా 60 శాతం ఉన్న,బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9ని మొన్నటికి మొన్న విడుదల చేసిందనీ, ఇప్పుడు తొమ్మిది జీవోను రద్దు చేసి 46 జీవో తీసుకొచ్చి బీసీల రాజకీయ అంచవేతకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో రెడ్లను ఎక్కువ మంది సర్పంచులుగా చేసి, సర్పంచ్ నుండి ముఖ్యమంత్రులుగా, కేంద్ర మంత్రులుగా ఉన్న వారి ప్రయోజనాల కోసమే జీవో నెంబర్ 46 ఉపయోగపడుతుందని ఈ జీవో బీసీలకు రాజకీయ కొలుతాడు లాంటిదని ఆయన మండిపడ్డారు. బిజెపి,కాంగ్రెస్ పార్టీలు రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల బిల్లుకు అసెంబ్లీలో మద్దతు పలికారని, రాష్ట్ర బంద్ లో భాగస్వామ్యం అయ్యారని, ఇదే స్పూర్తితో జాతీయ పార్టీలు అయిన వీరు పార్లమెంటులో 42 శాతం రిజర్వేషన్ల బిల్లును ఆమోదింప చేయడానికి ప్రయత్నం చేసి ఉంటే రాజ్యాంగ సవరణ ద్వారా బీసీలకు పెద్దవద్దమైన రిజర్వేషన్లు అమలు జరిగే అవకాశం ఉండేదని, కానీ ఏమి ప్రయత్నించకుండా రిజర్వేషన్ల విషయంలో రెండు పార్టీలు కలిసి బీసీలను బలి పశువు చేశాయని ఆయన ఆరోపించారు. జీవో నెంబర్ 46 ను తక్షణమే రద్దు చేయాలని, జీవో నెంబర్ 9 మాత్రమే అమలు చేయాలి ఆయన డిమాండ్ చేశారు జీవో నెంబర్ 44 విడుదలను వ్యతిరేకిస్తూ రేపు 23వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జీవో ప్రతులను దగ్ధం చేసి బీసీ సమాజం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తమ నిరసనను తెలపాలని శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

# రాజ్యాంగంపై రేవంత్ రెడ్డి బహిరంగ దాడి

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:: జీవో ఎంఎస్ నెంబర్ అంశంపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారంపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ డా. దాసోజు శ్రవణ్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఈ జీవో "కపటత్వం, గందరగోళం, మోసం మరియు పరిపాలనా అజ్ఞానానికి ప్రత్యక్ష నిదర్శనం" అని పేర్కొన్నారు. వార్డు సభ్యులకు స్లీప్ సర్వే డేటా, సర్పంచ్ స్థానాలకు 2011 జనగణన డేటా ఉపయోగించడం ఘోర విరోధాభాసమని పేర్కొన్నారు.

"ఒకే రిజర్వేషన్ ప్రక్రియలో రెండు వేర్వేరు డేటా మూలాలా? ఇది పాలన కాదు - అణగారిన వర్గాలను బహిరంగంగా మోసం చేయడమే" అని మండిపడ్డారు.. ఆర్టికల్ 243%ఉ% ప్రకారం స్థానిక సంస్థల రిజర్వేషన్లు చివరిగా ప్రచురితమైన జనగణన ఆధారంగానే జరగాలని గుర్తు చేస్తూ, స్లీప్ సర్వేకు రాజ్యాంగ ఆధారం ఏమిటి? దానికి చట్టబద్ధత ఎక్కడ? ఈ జీవో రాజ్యాంగంపై నేరుగా దాడి" అని వ్యాఖ్యానించారు. ఈ చర్య రిజర్వేషన్లను వక్రీకరించడానికో లేదా ఎన్నికలను వాయిదా వేయడానికో ఉద్దేశపూర్వక ప్రయత్నమని అనుమానం వ్యక్తం చేశారు. జి ఓ లో పేర్కొన్న 20 నవంబర్ 2025 నాటి 'డెడికేటెడ్ కమిషన్' నివేదికపై కూడా తీవ్ర సందేహం వ్యక్తం చేస్తూ, "ఆ కమిషన్ ఎది? చైర్మన్ ఎవరు? నివేదిక ఎక్కడ?

### స్థానిక ఎన్నికలను తప్పించేందుకు ప్రభుత్వ కుట్ర

ఇప్పటికే మార్చి 2025లో సమర్పించిన నివేదిక మాత్రమే తెలిసినది. ఇది కొత్త కుట్రకు నాంది కాదా?" అని ప్రశ్నించారు. ఇంతకాలం బీసీ సంక్షేమ శాఖ జారీ చేసిన రిజర్వేషన్ జీవోలను ఇప్పుడు పంచాయతీ రాజ్ శాఖ జారీ చేయడంపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తొందర ఎందుకు? ప్రజల నుంచి ఏమి దాచుతున్నారు?" అని నిలదీశారు. జీ ఓ 46లో రెండు డేటా మూలాలు, ఏకరీతి లేమి, చట్టబద్ధత లేకపోవడం, పారదర్శకత లేని విధానం స్పష్టంగా కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. జనాభా ఆధారమే తేల్చలేని ప్రభుత్వం న్యాయమైన ఎన్నికలు ఎలా నిర్వహిస్తుంది? ఇది పాలనా వ్యవస్థా? లేక రాజకీయ నాటకమా?" అని విమర్శించారు. 42% బీసీ రిజర్వేషన్‌ను తప్పించుకోవడానికే ఈ జీవో తీసుకొచ్చారని, బీసీ, ఎస్సీ, ఎస్టీలను మభ్యపెట్టి స్థానిక ఎన్నికల నుంచి తప్పించుకునే కుట్ర ఇది అని ఆరోపించారు..రేవంత్ రెడ్డి తన రాజకీయ ప్రయోజనాల కోసం అణగారిన వర్గాల భావోద్వేగాలతో ఆటలాడుతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే: జీ ఓ 46 చట్టబద్ధతపై స్పష్టత ఇవ్వాలని, ఉపయోగించిన డేటా



మూలాల వివరాలు వెల్లడించాలని, 20 నవంబర్ కమిషన్ నివేదికను ప్రజల ముందుంచాలని, బీసీ రిజర్వేషన్లలో రాజ్యాంగ పరిరక్షణ పాటిస్తూ వెంటనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సమాధానం ఇవ్వకపోతే జీ ఓ 46 ప్రజల దృష్టిలో మోసం, ద్రోహానికి ప్రతీకగా మారుతుంది. తెలంగాణ సాధించినది ఇలాంటి మోసపూరిత పాలనను భరించేందుకు కాదు" అని డా. శ్రవణ్ హెచ్చరించారు.



# మళ్లీ ఆట మొదలయ్యింది

● తెరపైకి దానం, కడియం కేసులు ● స్పీకర్ గడ్డం ప్రసాద్ మరోసారి జారీ చేసిన నోటీసులు
● నవంబర్ 23వ తేదీ లోపు అఫిడవిట్ రూపంలో సమాధానం ఇవ్వాలని ఆదేశం

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలంగాణ రాజకీయాల్లో ఫిరాయింపు ఆరోపణలు, అనర్హత నోటీసులు, ఉపఎన్నికల ఊసులు.. ఇవన్నీ కలిసి రాజకీయాన్ని మరింత వేడెక్కించాయి. ముఖ్యంగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ , స్టేషన్ గణపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మీద వచ్చిన తాజా పరిణామాలు రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. స్పీకర్ గడ్డం ప్రసాద్ మరోసారి జారీ చేసిన నోటీసులు, నవంబర్ 23వ తేదీ లోపు అఫిడవిట్ రూపంలో సమాధానం ఇవ్వాలనే ఆదేశం.. ఇవన్నీ రాజకీయ వాతావరణాన్ని మరింత వేగంగా కదిలిస్తున్నాయి. కడియం శ్రీహరి తాజా వ్యాఖ్యలు పెద్ద చర్చకు దారితీశాయి. తన రాజీనామా వ్యాఖ్యపై ప్రతిపక్షాలు అనవసర రభస చేస్తున్నాయని ఆయన విమర్శించారు.ఉప ఎన్నిక తప్పనిసరిగా వస్తే పోటీ చేసేది కూడా గెలిచేది కూడా తానేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఫిరాయింపు అంశంపై వివరణ ఇవ్వడానికి సమయం కావాలని స్పీకర్‌కి కోరినట్లు తెలిపారు. అభిమానులు, న్యాయనిపుణుల సలహాలు తీసుకుంటూ ముందుకు వెళ్లే వ్యూహం సిద్ధం చేస్తున్నట్టు సంకేతాలు పంపారు. శ్రీహరి ఈ ధైర్యం ఆయనకు ఉన్న బలమైన క్యాడర్, ప్రాంతీయ ప్రభావం, వ్యక్తిగత ఇమేజ్ పై ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అయితే, స్పీకర్ నిర్ణయం ఎలా ఉంటుందన్నది ఇక్కడ కీలకం. వ్యూహాత్మక ప్రయత్నాలు, సమయం కోరనున్న దానం దానం నాగేందర్ మాత్రం రాజకీయంగా చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. ఆయన చర్యలు వ్యూహాత్మకంగా కనిపిస్తున్నాయి. ముందుగా శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబును కలిసి తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. తరువాత స్పీకర్‌ను కూడా కలిసే అవకాశముంది. అనర్హత నోటీసుకు మరికొంత సమయం కోరాలని భావిస్తున్నట్లు సమాచారం. తాను రాజీనామా చేస్తే తిరిగి టికెట్ తనకే ఇవ్వాలని ఇప్పటికే ఏఐసీసీ పెద్దలతో చర్చించినట్లు తెలుస్తోంది. దానం తన రాజకీయ భవిష్యత్తును బలపర్చుకునేందుకు రెండు వైపులా లెక్కలు వేసుకుంటున్నట్లు అర్థం అవుతోంది. అనర్హత వేటు పడితే ఇబ్బందిగా మారవచ్చన్న నేపథ్యంలో "రాజీనామా ఆప్షన్" పై కూడా దృష్టి పెట్టినట్టు సమాచారం. స్పీకర్ వరుసగా జారీ చేస్తున్న నోటీసులు, సమాధానాల కోసం కఠినమైన గడువు పెట్టడం.. ఇవి ఆ పార్టీకి చెందిన ఇతర ఫిరాయింపు ఎమ్మెల్యేలలోనూ ఆందోళనను పెంచుతున్నట్లు చెబుతున్నారు. తెలంగాణలో ఇటీవల ఫిరాయింపులు పెరిగిన నేపథ్యంలో ఈ చర్యలు ఒక బలమైన మెసేజ్‌గా చూస్తున్నారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కఠినంగా వ్యవహరిస్తున్నారని విశ్లేషకుల అభిప్రాయం. అనర్హత వేటు పడే అవకాశం పెరుగుతుందన్న భయం కొందరిని వ్యూహాత్మకంగా కదలాడేలా చేస్తోంది. రాజకీయ సమీకరణాలు ఎలా మారుతాయి? ఈ కేసుల ప్రభావం రాష్ట్ర రాజకీయాలపై కీలకమైన మలుపు తిప్పే అవకాశం ఉంది. స్పీకర్ నిర్ణయం చట్టసభల నియమాలను ఎలా అమలు చేస్తారనే దానికి సూచికగా నిలుస్తుంది. అనర్హత వేటు పడితే ఉపఎన్నికలు తప్పవు. దీని ద్వారా పార్టీలు తమ బలాన్ని తిరిగి నిరూపించుకునే ప్రయత్నం చేస్తాయి. దానం, శ్రీహరి ఇద్దరూ తమ వ్యక్తిగత ఇమేజ్‌పై పూర్తిగా నమ్మకం ఉంచుతున్నారు, కాబట్టి ఉపఎన్నికలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది. కాంగ్రెస్ అధిష్ఠానం ఈ అంశాలపై ఎలా స్పందిస్తుందనేది కూడా కీలకం. మొత్తం మీద, తెలంగాణలో అనర్హత నోటీసులు, ఉపఎన్నిక అవకాశాలు, ఎమ్మెల్యేల వ్యూహాలు.. ఇవన్నీ రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి. దానం నాగేందర్, కడియం శ్రీహరిల కేసులు కేవలం వ్యక్తిగత సమస్యలు కాదు, రాబోయే నెలల్లో రాష్ట్ర రాజకీయ సమీకరణాల రూపాన్ని మార్చే అవకాశం ఉన్న అంశాలు. నవంబర్ 23వ తేదీ వరకు ఇచ్చిన గడువు ముగిసే సరికి అసలు ఆట మొదలవుతుంది

# కార్మిక కోడ్‌ల అమలును ఖండించిన టియుడబ్ల్యూజే

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: నాలుగు కార్మిక కోడ్‌లను ఏకపక్షంగా అమలు చేసిన కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి యు డబ్ల్యు జె) తీవ్రంగా ఖండిస్తోంది. ఈ చర్య భారతదేశంలో జర్నలిస్టులు, మీడియా కార్మికులు, అలాగే పత్రికా స్వేచ్ఛ పై దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావం చూపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ లు అభిప్రాయపడ్డారు. కొత్తగా అమల్లోకి వచ్చిన ఈ కోడ్‌లు 1955లోని వర్కింగ్ జర్నలిస్ట్ ఇతర న్యూస్‌పేపర్ ఎంప్లాయీస్ (కండిషన్స్ ఆఫ్ సర్వీస్) అండ్ మిసలేనియస్ ప్రొవిజన్స్ యాక్ట్ 1958లోని వర్కింగ్ జర్నలిస్ట్ (ఫిక్సేషన్ ఆఫ్ రేట్స్ ఆఫ్ వేజెస్) యాక్ట్ అనే రెండు చారిత్రక చట్టాలను మాయం చేశాయన్నారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులు దశాబ్దాల పాటు చేసిన పోరాటాల ద్వారా సాధించిన ఈ చట్టాలు, మీడియా యజమానులు, ప్రకటనదారులు, రాజకీయ ప్రభావ కేంద్రాల

**పత్రికా స్వేచ్ఛ మీడియా హక్కులకు తీవ్రమైన ముప్పు అని హెచ్చరిక**

నుండి జర్నలిజాన్ని స్వతంత్రంగా ఉంచే రక్షణాత్మక వ్యవస్థగా ఇంతకాలం పనిచేశాయని నేడు వాటిని ఏకపక్షంగా రద్దు చేయడం అన్యాయమన్నారు. ఎలక్ట్రానిక్ డిజిటల్ మీడియా కార్మికులను కూడా ఈ చట్టాల పరిధిలోకి తీసుకురావాల్సిందిగా జర్నలిస్టులు డిమాండ్ చేస్తున్న సమయంలో, ప్రభుత్వం రక్షణలను విస్తరించాల్సింది పోయి మరింత కుదించే ప్రక్రియను ఎంచుకోవడం 29 చట్టాల స్థానంలో నాలుగు కోడ్ లు తీసుకువచ్చి జర్నలిస్టులను కలపడం అన్యాయమన్నారు. ఇది పత్రికా స్వేచ్ఛపై నేరుగా దాడి చేసినట్లే. వర్కింగ్ జర్నలిస్ట్ యాక్ట్ ఒక సాధారణ కార్మిక చట్టం మాత్రమే కాదుమీడియా స్వతంత్రతకు రాజ్యాంగపరమైన హామీ అని దాన్ని కార్మిక కోడ్‌లలో విలీనం చేయడం జర్నలిస్టుల కష్టపడి సాధించిన హక్కులను హరించడమే కాక, ప్రజాస్వామ్యంలో మీడియా పోషించే కీలక పాత్రను బలహీనపరుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.



ఔట్ సోర్సింగ్ మీటర్ రీడర్స్

# ఉద్యోగాలకు భద్రత కల్పించండి

ప్రభుత్వానికి శాసన మండలి సభ్యులు ప్రో. కోదండరామ్ వినతి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయం లో ప్రతి డిపార్ట్మెంట్ లో ఏజెన్సీ ల ముసుగులో జరిగే అవినీతిని అరికట్టడానికి ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్ ని తీసుకువచ్చారని, అదే సమయంలో జలమండలి లో పని చేస్తున్నా 673 మంది ఔట్సోర్సింగ్ మీటర్ రీడర్స్ ఉద్యోగాలకు భద్రత కల్పించాలని ప్రభుత్వానికి శాసన మండలి సభ్యుడు ప్రొ . కోదండరాం డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల గురించి ప్రతిష్టాత్మకంగా తీసుకొని వచ్చిన ఐఎఫ్ఎంఐఎస్ (ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్) లో చేర్చాలని మెట్రో వాటర్‌వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డి కి సూచించారు. ఇటీవల ఎండీకి ప్రతిష్టాత్మక అవార్డు రావడంతో వారికి శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం మీటర్ రీడర్స్ యొక్క సమస్యల గురించి ఎండీతో ప్రొ. కోదండరామ్ చర్చించారు. ప్రతి ఔట్ సోర్సింగ్ ఉద్యోగికి ఉద్యోగ భద్రత ఉండాలని, ఆలస్యం చేయకుండా ప్రభుత్వానికి మరియు ఔట్సోర్సింగ్ మీటర్ రీడర్స్ సహకరించి వెంటనే వీరిని ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ప్రతి ఒక్క ఔట్ సోర్సింగ్ ఉద్యోగిని కూడా ఐఎఫ్ఎంఐఎస్ పోర్టల్ లో నమోదు చేయించేలా చూడాలని, ముఖ్యంగా వీరందరినీ జీఓ ఎంఎస్ నెంబర్ 60 ప్రకారం కేటగిరి 2 కిందకు చేర్చాలని కోరారు. కోండరామ్ వినతికి జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ వెంటనే మీటర్ రీడర్స్ డేటా ని సేకరించాలని అధికారులకు ఆదేశాలు ఇస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కోదండరామ్‌తో పాటు తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ నాయకులు ఆకుల శ్రీను, మందాల బాలకృష్ణ రెడ్డి , సభ్యులు రమేష్, సురేష్, మనోజ్, సోమి రెడ్డి,రవి,శ్రీకాంత్ రెడ్డి,శేఖర్,విక్రమ్,వెంకటేష్,శ్రీకాంత్,గిరి పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలకు క్రిమిలేయర్ రాజ్యంగ విరుద్ధం

**సుప్రీం కోర్టు అడ్వకేట్.. ఆల్ ఇండియా ఎస్సీ. ఎస్టీ అడ్వకేట్స్ ఫోరం చైర్మన్ వడ్లమూరి కృష్ణ స్వరూప్**



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః ఎస్సీ. ఎస్టీ రిజర్వేషన్ లకు క్రిమిలేయర్ విధానం రాజ్యాంగ విరుద్ధం అని సుప్రీం కోర్టు అడ్వకేట్.. ఆల్ ఇండియా ఎస్సీ. ఎస్టీ అడ్వకేట్స్ ఫోరం చైర్మన్ వడ్లమూరి. కృష్ణ స్వరూప్ తెలిపారు. విశాఖపట్నం జిల్లా కలెక్టర్.. ఇతర రెవిన్యూ అధికారులపైన హై కోర్టు లో ఫైల్ చేసిన కోర్టు దిక్కరణ కేసు పైన వాదనలు నిమిత్తం హై కోర్టు కు వచ్చిన సందర్బంగా మీడియా కు ప్రెస్ నోట్ విడుదల చేయడం జరిగింది. క్రిమిలేయర్ అంశం పైన సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ బి. ఆర్. గవాయ్ ఆలోచన రాజ్యాంగ స్పూర్తి కి వ్యతిరేకం అన్నారు. క్రిమిలేయర్ అంశం మనువాద దోపిడీ పాలకులు లేవనేత్తిన సామాజిక కుట్రలు అన్నారు. ఇక ఎస్సీ ఉప వర్గీకరణ పైన గత చీఫ్ జస్టిస్ చందర్చుడ్.. బి. ఆర్. గవాయ్ ఆరుగురు జడ్జి ల బెంచ్ ఇచ్చిన తీర్పు వెనుక ఆర్ఎస్ఎస్. బీజేపీ. మోడీషా మాఫియా పాలకుల హస్తం ఉన్నదన్నారు.. ఇటీవల అమరావతి లోని మంగళ్గిరి లో జరిగిన 75 వసంతాల భారత రాజ్యాంగం అంశం పైన చీఫ్ జస్టిస్ బి. ఆర్. గవాయ్ ప్రసంగం లో బాబాసాహెబ్ డాక్టర్. అంబేద్కర్ పోరాట స్పూర్తి కొరవడిందని అన్నారు. సీఎం మనువాద నాయకుడు రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు మోడీ, షా భజన చేయ డానికి సరిపోయిందన్నారు. 75 వసంతాల కాలం లో భారత రాజ్యాంగం ను మను వాద పాలకులు సక్రమంగా అమలు చేయలేదని.. అంబేద్కర్ గారు రూపొందించిన సమతా రాజ్యాంగం ను ధ్వంసం చేయడానికి మోడిషా పాలకులు కుట్రలు చేసారన్నారు. ప్రస్తుత రాజ్యాంగం స్థానం లో అసమానతలు. అమానవీయా దోపిడీ మనువాదుల రాజ్యాంగం ను తీసుకొస్తున్నారని.. ఇది అత్యంత ప్రమాదం అన్నారు. దళిత బహుజన ప్రజల మానవ హక్కులను తొలగించడానికి ప్రజాస్వామ్యం. లౌకిక. రిపబ్లిక్ వ్యవస్థ లను ధ్వంసం చేయడమే అజెండా గా బీజేపీ ఎన్డిఏ పాలకులు ఉన్నారని ఆరోపణలు చేసారు. నవంబర్ 26 న భారత రాజ్యాంగం దినోత్సవం సందర్బంగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించాలని.. పౌర సమాజానికి పిలుపు ఇచ్చారు.. ఈ సందర్బంగా మనువాద పాలకుల నుండి డాక్టర్. అంబేద్కర్ రాజ్యాంగం ను రక్షించికుందాం : దేశాన్ని కాపాడుకుందాం అంటూ.. మరో స్వాతంత్ర పోరాటానికి దళిత బహుజన సమాజం కేంద్ర. రాష్ట్ర పాలకుల పైన పోరాటం.. తిరుగుబాటు చేయాలని కృష్ణ స్వరూప్ ప్రకటించారు. భారత రాజ్యాంగం రక్షణ కోసం పౌర సమాజం ఆందోళన చేయకపోతే.. దళిత బహుజన సమాజానికి సామాజిక బానిసత్వం తప్పదని కృష్ణ స్వరూప్ పిలుపు ఇచ్చారు.

# బీసీ నేతకి డాక్టరేట్

**న్యాయశాస్త్ర విభాగంలో పట్టా అందుకున్న బీసీ నేత గుండగాని కిరణ్ గౌడ్**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాయ శాస్త్ర విభాగంలో సీనియర్ ప్రొఫెసర్ డా: జి. బి. రెడ్డి పర్యవేక్షణలో "డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ లెజిస్లేటివ్ పవర్స్ అండర్ సెవెంత్ షెడ్యూల్ ఆఫ్ ఇండియన్ కాన్స్టిట్యూషన్-ఏ క్రిటికల్ స్టడీ" అనే అంశం పై విశ్లేషణాత్మక పరిశోధనకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం న్యాయ శాస్త్ర విభాగం లో గుండగాని కిరణ్ గౌడ్ కి గౌరవ డాక్టరేట్ ని ప్రధానం చేసింది. సామాజిక, విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూనే ఉన్నత విద్యలో ప్రతిభను చూపిన కిరణ్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో ఐక్య విద్యార్థి సంఘాల వ్యవస్థాపక సభ్యుడిగా, డా."ఆంజనేయ గౌడ్ నేతృత్వంలోని టి.ఎస్.-ఓయూ జె.ఎ.సికి కన్వీనర్ గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో టీడీపీ విద్యార్థి విభాగం (టీఎన్ఎస్ఎఫ్) కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, తెలంగాణ యూనివర్సిటీల తో పాటు ఉమ్మడి నల్గొండ ,రంగారెడ్డి జిల్లాల ఇంచార్జి గా, తెలంగాణ బి. సి.ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు గా ప్రస్తుతం బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా కొనసాగుతూ అనేక సామాజిక ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర పోషించిన కిరణ్ గౌడ్ స్వస్థలం సూర్యాపేట జిల్లా,తుంగతుర్తి మండలంలోని గానుగుబండ గ్రామం,తల్లి తండ్రులు దుర్గయ్య- సుశీల కు రెండవ సంతానం..రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబ నుంచి వచ్చిన కిరణ్ గౌడ్ దశాబ్ధంన్నరకు పైగా విద్యార్థి రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు, న్యాయ శాస్త్రంలో డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా కిరణ్ గౌడ్ మాట్లాడుతూ పి హెచ్.డి అంటే కేవలం అత్యున్నత డిగ్రీనే కాదు అది ఒక వ్యక్తి యొక్క పరిశోధన సామర్థ్యానికి, అంకితభావానికి మరియు జ్ఞానానికి చేసే మౌలికమైన సహకారానికి నిదర్శనమని, భారత రాజ్యాంగంలోని ఏకీకృత చట్టపరమైన శక్తి పంపిణీ వ్యవస్థ, కేంద్ర%-%రాష్ట్ర సంబంధాలు మరియు రాజ్యాంగిక సమతౌల్యంపై సవివర విశ్లేషణ చేశానని తన పరిశోధన భారత శాసన వ్యవస్థలో సమతౌల్య, పారదర్శకత, సమాఖ్య విలువలను బలపరచడం పైనే కేంద్రీకృతమైంది. ఇకపై కూడా న్యాయరంగ అభివృద్ధికి సేవలందించడం తన లక్ష్యం" అని తెలిపారు. ఈ పరిశోధన ప్రయోజనం దేశంలోని శాసనాధికార పంపిణీ, రాజ్యాంగిక వివాదాలు, అధికార పరిధి, సమాఖ్య వ్యవస్థ బలపరచడంలో పాలసీ రూపకల్పనకు ఉపయోగపడే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిశోధన లో విలువైన సలహాలు,సూచనలు ఇస్తూ మార్గదర్శకం చేసిన తన గురువర్యులు ప్రో. జి.బి.రెడ్డి తో పాటు తన పరిశోధన కు సంపూర్ణ సహకారం అందించిన న్యాయ కళాశాల అధ్యాపకులకి, సిబ్బందికి, ధన్యవాదాలు తెలిపారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందిన కిరణ్ గౌడ్ ని యూనివర్సిటీ అధ్యాపకులు,రాజకీయ రంగ ప్రముఖులు, విద్యార్థి సంఘాల నాయకులు, మిత్రులు,శ్రేయోభిలాషులు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు.



# బీసీల పోరాటం
# ఎన్నాళ్లు? ఎందాక?

**రిజర్వేషన్ల సాధనకు ప్రతిష్టాకరంగా జేఏసీ ఏర్పాటు**
**కలిసినట్లే కలిసి విడిపోతున్న బలహీన వర్గాల నేతలు**
**మీడియా సమావేశాలలో సైతం ఎవరికి వారే యమునా తీరే**
**అందరినీ కలుపుకోలేకపోతున్న నేతల నడుమ ఐక్యత అనుమానమే**

**ఉద్యమాలకు పురిటిగడ్డ అయిన తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమం జరుగుతుంది కానీ నేతల మధ్య అనైక్యత కొట్టొచ్చినట్లు కనబడుతోంది. బీసీ ఉద్యమం కు ఉద్యమం కోసం మేమంతా ఒక్కటే అంటూనే ఎవరికి వారు యమునా తీరు అన్న విధంగా తయారైంది. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న బీసీ రిజర్వేషన్ల పోరాటం గల్లీ నుండి ఢిల్లీ స్థాయి వరకు కొనసాగింది కానీ నేతలందరినీ ఏకం చేసే వారే కరవడంతో ఒకరోజు మేమంతా ఒకటేనంటూ మరొక రోజు ఎవరి పోరాటం వారిది అన్నట్లు కొనసాగుతోంది. దీంతో తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న బీసీ రిజర్వేషన్లు పోరాట ఉద్యమం పైకి ధీరత్వంగా లోలోన ఎవరికి వారే హీరోలమన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఫలితంగా బీసీలకు రావాల్సిన రిజర్వేషన్లు రాకపోగా వీరితో అసలు ఏమవుతుందన్నట్లు అగ్ర కులాల్లో చర్చ జరగడం విశేషం. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు రాష్ట్రంలో ఉన్న అన్ని కుల సంఘాలు ఏకమై బిసి రిజర్వేషన్లు సాధిస్తామని ప్రకటించి నెల రోజులు గడవక ముందే బీసీ కుల సంఘాల నేతలు ఎవరికి వారు విడిపోయి ప్రత్యేకంగా కమిటీలు వేసుకోవడంతో రిజర్వేషన్లు ఇస్తామన్న అధికార పార్టీ కి అలుసుగా మారిందని చెప్పక తప్పదు. మరిన్ని వివరాలలోకివెళితే....**

## నీతోనే బీసీ ఉద్యమం



ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న బీసీ రిజర్వేషన్ల పోరాట ఉద్యమం తాను 40 ఏళ్ల క్రితం బీసీ ఉద్యమ చేపట్టడంతోనే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల పోరాటం కొనసాగుతుంది. దశాబ్దాల కాలంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే బీసీలు అత్యధికంగా చదువుకోవడం కానీ వారికి కళాశాలలు హాస్టల్స్ లాంటి సౌకర్యాలు కల్పించడానికి అధికార పక్షంతో పోరాటం చేసి సాధించుకోవడం జరిగింది. తాను బీసీ ఉద్యమాన్ని ప్రారంభిస్తే ఎన్నో సంఘాలు విస్తరించాయని వారంతా నా శిష్యరికంలోనే పనిచేశారు. తాను ఏ పదవిలో ఉన్నప్పటికీ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించేంతవరకు నిరంతర పోరాటం చేస్తాను.

**- ఆర్ కృష్ణయ్య, రాజ్యసభ సభ్యులు , బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు**

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కొనసాగుతున్న బీసీ ఉద్యమం ప్రజెంట్ ప్రజల్లో చైతన్యం నిండినప్పటికీ రాజకీయ పార్టీల్లో మాత్రం కేవలం ప్రకటనలే చేస్తూ పూర్తి స్వేచ్ఛతో ఉద్యమంలో పాల్గొనడం లేదు. అధికార కాంగ్రెస్ పార్టీ తాము 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని అసెంబ్లీలో బిల్లు పెట్టి, గవర్నర్ కు నివేదిక సమర్పించి కేంద్ర ప్రభుత్వం ఏమి పట్టించుకోవడం లేదంటూ చేతులు దులుపుకుంది. సీఎం టీపీసీసీ అధ్యక్షుడు తాము బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని కేంద్రం స్పందించకపోతే 42 శాతం పార్టీ పరంగానే స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు బీసీ అభ్యర్థులను రంగంలోకి దింపుతామని చెబుతోంది. ఇక భారతీయ జనతా పార్టీ తమకు పట్టనట్లు వ్యవహరిస్తూ నాయకులు మాత్రం బీసీ ఉద్యమంలో అక్కడక్కడ పాల్గొంటున్నారు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి కొందరు బిసి నాయకులే ఎక్కడ సమావేశం జరిగిన పాల్గొంటున్నారు కానీ పార్టీని మాత్రం నిలదీయడంలో ఎందుకు వెనకాడుతున్నారో అర్థం కావడం లేదు. ఇక కమ్యూనిస్టు నాయకుల సైతం బిసి నిరసన కార్యక్రమంలో పాల్గొంటున్నారు కానీ వారి అగ్ర నేతల వ్యవహార శైలి ఎవరికి అర్థం కావడం లేదు. ఈ విధంగా రాజకీయ పార్టీల ప్రధాన నేతలు నిర్దిష్టమైన, ఖచ్చితమైన నిర్ణయం ఎందుకు తీసుకోవడం లేదనేది ప్రశ్నార్థంగా మారింది.

### ఏళ్ల తరబడి పోరాటం - ఫలితం శూన్యం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సహాయం లోనే సుమారు 40 సంవత్సరాల పైబడి బిసి ఉద్యమాలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే తెలంగాణ ప్రాంతంలో ప్రత్యేకించి బీసీలలో అక్షరాస్యత శాతం తక్కువగా ఉండడంతో ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో బీసీ సంక్షేమ సంఘం స్థాపించారు. అయితే బీసీ రిజర్వేషన్లతో పాటు ఆర్థికంగా సామాజికంగా ఎదగాలంటే తప్పనిసరిగా బీసీలు సైతం అక్షరాసులుగా కావాల్సిన అవసరం ఉందని ఆయన నిరంతరం పోరాటం చేస్తూ ఇటు పాలక పక్షం అటు ప్రతిపక్షాలతో మమేకమవుతూ వేలాది హాస్టల్స్ ఏర్పాటుకు కారణమయ్యారు. అయితే చదువుకున్న వారు వ్యాపార పరంగా ఉద్యోగ పరంగా అవకాశాలు దొరకగానే తమ సమస్య పరిష్కారమైందన్నట్లు వ్యవహరించడంతో ఆ తదుపరి తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించడంతో ఇక బీసీ ఉద్యమం అటకెక్కింది. ఆర్ కృష్ణయ్య దశాబ్దాల పాటు బీసీ ఉద్యమంలో ఉండడంతో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా అవకాశం కల్పించింది. ఆ తదుపరి వైఎస్ఆర్ సీపీ రాజ్యసభ సభ్యునిగా అవకాశం కల్పించింది. దానికి రాజీనామా చేసిన అనత కాలంలోనే భారతీయ జనతా పార్టీ ఆయనకు రాజ్యసభ ఎంపీగా అవకాశం కల్పించారు. అయినప్పటికీ బీసీ ఉద్యమాన్ని కొనసాగిస్తూనే బీసీలకు స్కాలర్షిప్ లు ఇవ్వాలని అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ఇక ఆర్ కృష్ణయ్య దగ్గర బిసి ఉద్యమంలో పని చేసిన జాజుల శ్రీనివాస్ గౌడ్, దాసు సురేష్, మేకపోతుల నరేందర్ గౌడ్, జక్కని సంజయ్ లాంటి వారితో పాటు ఎంతోమంది బయటకు వచ్చి బీసీ సంఘాలు స్థాపించి పోరాటాలు చేస్తున్నారు.




### కలిసినట్టే కలిసి విడిపోయిన బీసీ నేతలు

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమం ఉధృతం అవడంతో ఎన్ని బీసీ సంఘాలు ఉన్నప్పటికీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షునిగా కొనసాగుతూ బీసీ పోరాటంలో కొనసాగుతున్న ఆర్ కృష్ణయ్య ను 42 శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో పోరాటం చేయడానికి బీసీ జేఏసీ చైర్మన్ గా నియమించేందుకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ తో పాటు ఇతర బీసీ సంఘాలకు చెందిన నేతలందరూ ఒకటవుతున్నట్లు మీడియా సమావేశం ఏర్పాటు చేసి కమిటీని ప్రకటించారు. కో చైర్మన్ గా జాజుల శ్రీనివాస్ గౌడ్ ను ఇతర సంఘాల నేతలకు సైతం పదవులు కేటాయించారు. ఈ జెఏసి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేస్తూ బీసీ రిజర్వేషన్లను అమలు చేయడంలో విఫలమైందని రాష్ట్రవ్యాప్త బందుకు పిలుపునిచ్చారు. అయితే ఆ బంద్ విజయవంతం కావడంతో తదుపరి జరిగిన పరిణామాల నేపథ్యంలో రెండు రోజుల క్రితం జాజుల శ్రీనివాస్ గౌడ్ బయటకు వచ్చి ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి తన వద్ద 130 కులాల ప్రతినిధులు ఉన్నారని తానే బీసీ జేఏసీ చైర్మన్ గా పనిచేస్తానని ప్రకటించుకున్నారు.

### బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఏర్పాటు

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లను నైన్త్ షెడ్యూల్లో పెట్టి ప్రకటించాలని డిమాండ్ చేస్తూ రిటైర్డ్ అయ్యే అధికారి టి చిరంజీవులు బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఏర్పాటు చేసి పోరాటం చేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీలతో పాటు ఇతర సమావేశాలు ఏర్పాటు చేస్తూ మేధావులతో మాట్లాడిస్తున్నారు. ఐఏఎస్ అధికారి గా పనిచేసిన అనుభవం ఉన్న చిరంజీవులు ఇటీవల జస్టిస్ ఈశ్వరయ్య తో పాటు దళిత ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న ..... లతో కలిపి రాజకీయ పార్టీలకు అతీతంగా, అన్ని సంస్థలను కలుపుకొని ధర్నా చౌక్ లో మహాధర్నా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆ కార్యక్రమంలో బీసీ కులాలకు చెందిన అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో పాటు మేధావులు, కుల సంఘాల ప్రతినిధులు, హాజరయ్యారు. ఆ తదుపరి కామారెడ్డి వేదికగా బిసి 30 కులాలకు చెందిన వారిని ఏకం చేసి మర్కల్ భూమన్న నాయకత్వంలో సమావేశం ఏర్పాటు చేయగా అది విజయవంతమైంది.

### మన ఆలోచన సాధన సమితి (మాస్) ఏర్పాటు

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 1978లో ఆర్ఎస్ఎస్ లో బాల స్వయం సేవక్ గా పనిచేస్తూ భారతీయ జన సంగ్, భారతీయ జనతా పార్టీలో పలు పదవుల్లో పనిచేసి ఆలోచన సాధన సమితి (మాస్) బీసీల చైతన్యం కోసం అంటూ ఏడాది క్రితం స్థాపించి పలు శిక్షణ తరగతులు బహిరంగ సభలు సమావేశాలు ఏర్పాటు చేసి గ్రామ గ్రామాన మాస్ జెండాను ఎగురవేసేందుకు శ్రీకారం చుట్టారు. ఇందులో రాజకీయాలకతీతంగా బీసీ కుల సంఘాలకు చెందిన వారు స్వచ్ఛందంగా కలిసి రావడం విశేషం. యాదగిరిగుట్టలో రెండు రోజులపాటు శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి మేధావులచే మాట్లాడించడం బీసీ పోరాటానికి అందరూ ఏకమై కదలాలని సూచించారు. ఈ సూచనలకు తగ్గట్టు బీసీల్లో చైతన్యం వస్తున్నప్పటికీ అసలు ఏ సంఘం బీసీల పక్షాన పోరాడుతుందో అర్థం కాని పరిస్థితిలో కొందరు బిసి వర్గాలకు చెందిన వారు ఉండడం గమనార్హం.

**విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో 9391618181**






## బీసీలలో చైతన్య నింపేందుకే ఇంటలెక్చువల్ ఫోరం



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకే తాను బీసీ ఇంటలెక్చు వల్ ఫోరం స్థాపించాను. బీసీలకు రావాల్సిన రాజకీయవాటతో పాటు ఆర్థికంగా సామాజికంగా వారి ఎదుగుదల ఎదుగుదలకు అన్ని సంస్థలతో కలిసి తాను పనిచేసేందుకు సిద్ధం. అందులో భాగంగానే ధర్నా చౌక్ లో భారీ ధర్నా, కామారెడ్డి కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాము. రాష్ట్ర ప్రభుత్వం కేవలం 42 శాతం రిజర్వేషన్ల పేరుతో ప్రకటనలు చేస్తూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడమే పనిగా పెట్టుకుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు నైన్త్ షెడ్యూల్ లో పెట్టకుండా రాజకీయ చేస్తున్నదే తప్ప అమలు చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేయడం లేదు.

**- టి చిరంజీవులు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి**

### తీన్మార్ మల్లన్న ప్రశ్నించే గొంతుకనంటూ
## రాజకీయ పార్టీ ఏర్పాటు



గత ప్రభుత్వ పనితీరును వ్యతిరేకిస్తూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజ్యాధికారం వస్తేనే న్యాయం జరుగుతుందని ప్రశ్నిస్తూ కొంత కాలం బిసి ఉద్యమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీ రాజ్యాధికార పార్టీని స్థాపించారు. అప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వ తీరును అధికారంలో ఉన్న ప్రత్యేకించి రెడ్డి సామాజిక వర్గాన్ని విమర్శిస్తూనే ఉన్నారు. గతంలో బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం చేసిన ఎంతోమంది తీన్మార్ మల్లన్న వెంట ఉన్నప్పటికీ ఆయన రాజకీయ పార్టీ స్థాపించడంతో ఆయన వైపు ఎవరు వెళ్లడం లేదు. అయినప్పటికీ తన రాజకీయ పార్టీలో కలిసే వచ్చే వారిని తీసుకొని ప్రశ్నిస్తూ జిల్లాల పర్యటనలు చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు.

## నిరంతర పోరాటంతోనే 42% రిజర్వేషన్లు సాధిస్తాం



తెలంగాణ రాష్ట్రంలో నిరంతర పోరాటంతోనే రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్లు సాధిస్తాం. గల్లీ నుండి ఢిల్లీ స్థాయి వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం. బీసీలకు మోసం చేసే రాజకీయ పార్టీలను ఎండగడతాం. 27 సంవత్సరాలుగా తనకున్న బీసీ ఉద్యమ అనుభవంతో భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో అగ్గిపుట్టించైన బీసీలకు రావలసిన 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు పనిచేస్తాం. ఇప్పటికే తన వెంబడి 130 కులాలకు చెందిన బీసీ కులాలు వారు ఉన్నారు. వారందరితో మమేకం అవుతూ బీసీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి రిజర్వేషన్లు సాధిస్తాం

**జాజుల శ్రీనివాస్ గౌడ్,**
**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు**

# సౌతాఫ్రికాతో రెండో టెస్టు- ముగిసిన తొలి రోజు ఆట



గువాహటి వేదికగా సౌతాఫ్రికాతో జరుగుతున్న రెండో టెస్టులో తొలి రోజు ఆట ముగిసింది. ఆట ముగిసే సమయానికి సౌతాఫ్రితా తొలి ఇన్నింగ్స్లో 247-6 స్కోర్తో ఉంది. క్రీజులో ముత్తుస్వామి (25), కైల్ వేరీన్ (1) ఉన్నారు. టీమ్ఇండియా బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 3 వికెట్లు దక్కించుకోగా, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, రవీంద్ర జడేజా తలో 1 వికెట్ దక్కించుకున్నారు.

టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న సఫారీ జట్టుకు మంచి ఆరంభం లభించింది. ఓపెనర్లు మార్క్రమ్ (38 పరుగులు), ర్యాన్ రికెల్టన్ (35 పరుగులు) ఫర్వాలేదనిపించారు. ఈ ఇద్దరూ తొలి వికెట్కు 82 పరుగులు జోడించారు. ఆ తర్వాత స్వల్ప వ్యవధిలో ఈ ఇద్దరూ ఔటయ్యారు. 26.5 ఓవర్ వద్ద మార్క్రమ్ను బుమ్రా వెనక్కిపంపగా, రికెల్టన్ను కుల్దీప్ ఔట్ చేశాడు.

ఆ తర్వాత ట్రిస్టన్ స్టబ్స్ (49 పరుగులు), టెంబ బవుమా (41 పరుగులు) కూడా మంచి పార్ట్నర్షిప్ నెలకొల్పారు. 58 ఓవలో రెండో బంతికి 166 పరుగుల వద్ద మూడో వికెట్ పడింది. బవుమాను జడేజా పెవిలియన్ పంపాడు. ఆ తర్వాత స్టబ్స్ను కుల్దీప్ ఔట్ చేశాడు. దీంతో 1 పరుగు తేడాతో స్టబ్ హాఫ్ సెంచరీ మిస్ అయ్యాడు. 67.2 ఓవర్ వద్ద వియాన్ ముల్డార్ (13) ఔట్ అయ్యాడు. ఇక ఆట చివర్లో 82 ఓవర్లో టోనీ డి జోర్జి (28 పరుగులు)ను సిరాజ్ వెనక్కిపంపాడు. దీంతో సౌతాఫ్రికా ఆరో వికెట్ కోల్పోయింది.

**148 ఏళ్ల చరిత్రలో ఇదే తొలిసారి** కాగా, ఈ తొలి ఇన్నింగ్స్లో సౌతాఫ్రికా టాప్ 4 బ్యాటర్లు 35ం రన్స్ స్కోర్ చేశారు. కానీ ఏ ఒక్కరు కూడా అర్ధ శతకం సాధించలేకపోయారు. అయితే ఒక జట్టు ఇన్నింగ్స్లో టాప్- 4 బ్యాటర్లు 35 కంటే ఎక్కువ పరుగులు చేసినప్పటికీ, అందులో ఒక్కరూ హాఫ్ సెంచరీ చేయకపోవడం టెస్టు క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి.

**30 నిమిషాలు ముందుగానే ..** ఈ మ్యాచ్కు ఆతిథ్యం ఇస్తున్న గువాహటిలో వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఉదయం 30 నిమిషాలు ముందుగానే మ్యాచ్ ప్రారంభమైంది. అందుకే 30 నిమిషాలు ముందుగానే మ్యాచ్ ముగిసింది. అలాగే ఈ మ్యాచ్లో తొలుత టీ ఆ తర్వాత లంచ్ బ్రేక్లు ఉన్నాయి. మిగిలిన నాలుగు రోజులు కూడా ఈ విధంగానే ఉండనుంది.

భారత్ - కేఎల్ రాహుల్, యశస్వీ జైస్వాల్, సాయి సుదర్శన్, ధ్రువ్ జురేల్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్, కెప్టెన్), రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, నితీశ్ కుమార్ రెడ్డి, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్

సౌతాఫ్రికా - ఐడెన్ మార్క్రమ్, ర్యాన్ రికెల్టన్, వియాన్ ముల్డర్, టెంబా బవుమా (కెప్టెన్), టోనీ డి జోర్జి, ట్రిస్టాన్ స్టబ్స్, కైల్ వేరీన్ (వికెట్ కీపర్), మార్కో యాన్సెన్, సేనురన్ ముత్తుసామి, కేశవ్ మహారాజ్, సైమన్ హార్మర్

# శ్రేయస్ అయ్యర్ పునరాగమనం లేనట్లేనా?



భారత బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ మార్చి 2026 వరకు ఆటకు దూరంగా ఉండే అవకాశం ఉందని బీసీసీఐ వర్గాలు తెలిపాయి. గత నెల చివరలో ఆస్ట్రేలియాతో జరిగిన మూడో వన్డేలో క్యాచ్ అందుకునే క్రమంలో శ్రేయస్ తీవ్రంగా గాయపడ్డాడు. క్యాచ్ అందుకొనే క్రమంలో బలంగా నేలను తాకాడు. దీంతో అతడి ప్లీహానికి తీవ్ర గాయమైంది. ప్రస్తుతం కోలుకుంటున్న అతడు ఇప్పట్లో బ్యాట్ పట్టే అవకాశాలు లేవని తెలుస్తోంది. అయ్యర్ ఐపీఎల్ 2026 ప్రారంభం నాటికి పూర్తిగా కోలుకుని తిరిగి మైదానంలో అడుగుపెట్టే అవకాశముందని బీసీసీఐ వర్గాల సమాచారం. దీన్ని బట్టి త్వరలో సౌతాఫ్రికా, జనవరిలో న్యూజిలాండ్తో జరిగే పరిమిత ఓవర్ల సిరీస్లు, ఫిబ్రవరి, మార్చిలో జరగనున్న టీ20 ప్రపంచ కప్నకు శ్రేయస్ దూరమవడం ఖాయం. ఐపీఎల్ 2026లోనూ ఆరంభంలో కొన్ని మ్యాచ్ల్లో ఇతను ఆడకపోవచ్చు. శ్రేయస్ ఇటీవల అల్ట్రాసోనోగ్రఫీ పరీక్ష చేయించుకున్నారు. ఆ రిపోర్టులను పరిశీలించిన డాక్టర్ దిన్షా పార్దివాలా అయ్యర్ పరిస్థితిలో మెరుగుదల కనిపిస్తున్నట్లు చెప్పారు. అయితే కడుపుపై ఒత్తిడిని కలిగించే కార్యకలాపాలకు దూరంగా ఉండాలని శ్రేయస్కు సూచించారు. మరికొన్ని రోజుల తర్వాత అతను మరోసారి అల్ట్రాసోనోగ్రఫీ చేయించుకున్న తర్వాత బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్లో ఎప్పుడు చేరాలనేది తెలుతుంది.

# సెంచరీతో హెడ్ అదరహో

## రెండు రోజుల్లోనే ముగిసిన 'యాషెస్?' టెస్టు

## యాషెస్లో ఆసీస్ శుభారంభం

## చిత్తుగా ఓడిన ఇంగ్లాండ్



2025 యాషెస్?లో ఆస్ట్రేలియా శుభారంభం చేసింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టు మ్యాచ్?లో ఇంగ్లాండ్?పై ఘన విజయం సాధించింది. 205 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ 2 వికెట్లు కోల్పోయి 28.2 ఓవర్లలోనే ఛేదించడం విశేషం. ఓపెనర్ ట్రావిస్ హెడ్ (123 పరుగులు) సెంచరీతో కదంతొక్కగా, మార్నస్ లబుషేన్ (51*) హాఫ్ సెంచరీతో రాణించాడు. దీంతో ఆసీస్ అలవోకగా విజయం అందుకుంది. ఇంగ్లాండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్ 2 వికెట్లు పడగొట్టాడు. ఇక రెండు ఇన్నింగ్స్?ల్లో కలిపి 10 వికెట్లతో సత్తా చాటిన ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్?కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డ్ లభించింది.

**రెండు రోజుల్లోనే కంప్లీట్!**

అంతకుముందు తొలి ఇన్నింగ్స్?లో మొదటి రోజే ఇంగ్లాండ్ 179 పరుగులకే ఆలౌట్ అయ్యింది. అనంతరం బ్యాటింగ్?కు వచ్చిన ఆసీస్? కూడా తొలి రోజే 9 వికెట్లు కోల్పోయింది. ఇక ఓవర్?నైట్ స్కోర్ 123-9తో రెండో రోజు ఆట ప్రారంభించిన ఆసీస్ 132 పరుగులకు ఆలౌటైంది. దీంతో ఇంగ్లాండ్?కు 47 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది.

రెండో ఇన్నింగ్స్?లోనూ ఇంగ్లాండ్ బ్యాటింగ్ తేలిపోయింది. ఆసీస్ బౌలర్ల ధాటికి 164 పరుగులకే కుప్పకూలిపోయింది. దీంతో 205 రన్స్? టార్గెట్?తో ఆసీస్ బరిలోకి దిగి 28 ఓవర్లలోనే పూర్తి చేసింది. దీంతో రెండు రోజుల్లోనే టెస్టు మ్యాచ్ ముగిసింది. ఇక ఇరుజట్ల మధ్య రెండో టెస్టు మ్యాచ్ డిసెంబర్ 04న ప్రారంభం కానుంది.

**ఈ మ్యాచ్?లో నమోదైన పలు రికార్డులు**

యాషెస్?లో రెండు రోజుల్లోనే ముగిసిన ఆరో మ్యాచ్?గా తాజా టెస్టు రికార్డు కొట్టింది. దాదాపు 104ఏళ్ల తర్వాత ఇలా రెండు రోజుల్లోనే మ్యాచ్ ముగిసింది. అలాగే పెర్త్? వేదికగా ఇప్పటిదాకా ఆరు టెస్టు మ్యాచ్?లు జరగ్గా, అందులో సెకండ్ బ్యాటింగ్ చేసిన జట్టు నెగ్గడం ఇదే తొలిసారి కావడం విశేషం ఈ మ్యాచ్?లో రెండు జట్లు కలిపి 847 బంతులు ఆడాయి. బంతుల పరంగా యాషెస్?లో ఇది రెండో అతి చిన్న టెస్టు మ్యాచ్?గా రికార్డ్ కొట్టింది. 1888లో 788 బంతుల్లోనే మ్యాచ్ ముగిసింది. యాషెస్ చరిత్రలో ఇదే అతి తక్కువ బంతులు ఆడిన టెస్టు మ్యాచ్?ఈ మ్యాచ్?లో ఇంగ్లాండ్ ఓపెనర్ జాక్ క్రాలీ రెండు ఇన్నింగ్స్?ల్లోనూ డకౌట్ అవ్వగా, ఆస్ట్రేలియా ఓపెనర్ జేక్ వెదరాల్డ్ తొలి ఇన్నింగ్స్?లో పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్?కు చేరాడు. ఇలా ఇరుజట్లలో రెండు ఇన్నింగ్స్?ల్లో కలిపి వరుసగా మూడుసార్లు ఓపెనర్లు డకౌట్ అవ్వడం ఇదే తొలిసారి

ఛేజింగ్?లో ఆసీస్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ 69 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఈ ఇన్నింగ్స్?లో 16 ఫోర్లు, 4 సిక్స్?లు ఉన్నాయి. దీంతో యాషెస్?లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన రెండో బ్యాటర్?గా రికార్డ్ సాధించాడు. అలాగే ఓవరాల్?గా టెస్టుల్లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన ఓపెనింగ్ బ్యాటర్?గా నిలిచాడు

**సంక్షిప్త స్కోర్లు**

ఇంగ్లాండ్ - 172 & 164

ఆస్ట్రేలియా - 132 & 205/2

# సెమీస్లో ఆసీస్ చిత్తు..

## ఫైనల్కు దూసుకెళ్లిన భారత్



ఐసీసీ అంధుల మహిళల టీ20 ప్రపంచకప్ 2025లో భారత జట్టు ఫైనల్కు దూసుకెళ్లింది. శనివారం కొలంబో వేదికగా జరిగిన సెమీ-ఫైనల్లో ఆస్ట్రేలియాను 9 వికెట్ల తేడాతో చిత్తు చేసిన టీమిండియా.. సగర్వంగా ఫైనల్లో అడుగుపెట్టింది. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 109 పరుగులు చేసింది. ఆసీస్ ఇన్నింగ్స్లో చనకన్ బువాఖావో (34) టాప్ స్కోరర్గా నిలిచింది. ఈ సెమీస్ పోరులో ఆరుగురు ఆస్ట్రేలియా బ్యాటర్లు రనౌట్ అయ్యారు. భారత బౌలర్లలో సిమ్రన్జీత్ కౌర్, జమునా రాణి, అను కుమారి తలా వికెట్ సాధించారు.అనంతరం 110 పరుగుల లక్ష్యాన్ని భారత్ కేవలం ఒక్క వికెట్ మాత్రమే కోల్పోయి ఛేదించింది. భారత బ్యాటర్లలో బసంతి హన్సా 45 పరుగులతో టాప్ స్కోరర్గా నిలవగా.. గంగా కదమ్ (41 నాటౌట్), కె. కరుణ (16 నాటౌట్) రాణించారు. ఇక ఆదివారం జరగనున్న ఫైనల్ పోరులో నేపాల్తో భారత్ తలపడనుంది. రెండో సెమీఫైనల్లో పాకిస్తాన్ ఓడించి నేపాల్ ఫైనల్కు అర్హత సాధించింది.

# ఎలైట్ లిస్ట్లో రిషభ్ పంత్

## ధోనీ తర్వాత ఆ ఘనత సాధించిన ప్లేయర్ గా రికార్డ్!

## భారత్- సౌతాఫ్రికా రెండో టెస్టు- పంత్ అరుదైన ఘనత



గువాహటి వేదికగా భారత్- సౌతాఫ్రికా మధ్య రెండో టెస్టు ప్రారంభమైంది. ఈ మ్యాచ్లో టాస్ నెగ్గిన సౌతాఫ్రికా బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే రెగ్యులర్ కెప్టెన్ శుభ్మన్ గిల్ గాయం కారణంగా ఈ టెస్టుకు దూరం కావడం వల్ల, రిషభ్ పంత్ పగ్గాలు అందుకున్నాడు. ఈ క్రమంలో పంత్ అరుదైన ఘనత సాధించాడు. భారత్ టెస్టుల్లో సారథ్యం వహించిన 38వ కెప్టెన్గా నిలిచాడు.

ఈ టెస్టుకు కెప్టెన్గా ఎంపిక అవ్వడంపై పంత్ మాట్లాడాడు. ఇది తనకు ఓ గౌరవం అని చెప్పాడు. 'కెప్టెన్గా ఒకే టెస్టుకు సారథ్యం వహించడం బాగా అనిపించదు. కానీ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు బీసీసీఐకి కృతజ్ఞతలు. ఏ పరిస్థితుల్లో అయినా సరే జట్టును నడిపించడం గర్వకారణమే. కొన్నిసార్లు సంప్రదాయబద్ధంగా నిర్ణయాలు తీసుకోవడం బాగుంటుంది. మరికొన్నిసార్లు కొత్తగా ట్రై చేస్తే మంచి ఫలితాలు అందుకోవచ్చు. కానీ ఈ రెండింటినీ బ్యాలెన్స్ చేయడం తెలిసి ఉండాలి. అతను అస్యాదిస్తూ జట్టు కోసం నేను చేయాల్సింది వంద శాతం చేస్తా' అని పంత్ మ్యాచ్కు ముందు ప్రెస్ కాన్ఫరెన్స్లో పేర్కొన్నాడు.

**రెండో ప్లేయర్గా రికార్డ్**

ఈ టెస్టుకు కెప్టెన్గా వ్యవహరించడంతో పంత్ అరుదైన రికార్డు సాధించాడు. టెస్టుల్లో భారత్ జట్టుకు సారథ్యం వహించిన రెండో వికెట్ కీపర్, బ్యాటర్గా నిలిచాడు. పంత్ కంటే ముందు మహేంద్రసింగ్ ధోనీ మాత్రమే (వికెట్ కీపర్, బ్యాటర్) టీమ్ఇండియాను టెస్టుల్లో నడిపించాడు. 100ఏళ్ల చరిత్ర ఉన్న భారత టెస్టు జట్టుకు ఈ ఇద్దరు వికెట్ కీపర్లే కెప్టెన్సీ వహించిన ఘనత అందుకున్నారు.

**నాలుగో జట్టుగా భారత్**

టెస్టుల్లో అత్యధిక ప్లేయర్లు కెప్టెన్గా ఉన్న నాలుగో జట్టుగా భారత్ కొనసాగుతోంది. 1928లో భారత్ ఆడిన తొలి టెస్టు నుంచి ఇప్పటిదాకా జట్టుకు 38 మంది ఆటగాళ్లు కెప్టెన్లుగా వ్యవహరించారు. ఈ లిస్ట్లో ఇంగ్లాండ్ 82 మంది కెప్టెన్లతో టాప్లో ఉంది.

**టెస్ట్ ఫార్మాట్లో అత్యధిక కెప్టెన్లు ఉన్న జట్లు**

ఇంగ్లాండ్- 1877 - 2025 - 82 మంది కెప్టెన్లు

ఆస్ట్రేలియా- 1877- 2025 - 47 మంది కెప్టెన్లు

వెస్టిండీస్- 1928 - 2025 - 38 మంది కెప్టెన్లు

భారత్ - 1928 - 2025 - 38 మంది కెప్టెన్లు (పంత్తో సహ)

**తుది జట్లు**

భారత్ - కేఎల్ రాహుల్, యశస్వీ జైస్వాల్, సాయి సుదర్శన్, ధ్రువ్ జురేల్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్, కెప్టెన్), రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, నితీశ్ కుమార్ రెడ్డి, కుల్దీప్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్

సౌతాఫ్రికా - ఐడెన్ మార్క్రమ్, ర్యాన్ రికెల్టన్, వియాన్ ముల్డర్, టెంబా బవుమా (కెప్టెన్), టోనీ డి జోర్జి, ట్రిస్టాన్ స్టబ్స్, కైల్ వేరీన్ (వికెట్ కీపర్), మార్కో యాన్సెన్, సేనురన్ ముత్తుసామి, కేశవ్ మహారాజ్, సైమన్ హార్మర్

# మహిళా క్రికెటర్ ఫిట్నెస్ అదుర్స్



టీమిండియా క్రికెట్ లో ఫిట్ నెస్ అనగానే మేల్ క్రికెటర్ల గురించే మాట్లాడుతారు. ముఖ్యంగా వాళ్లు జిమ్ చేసే ఫొటోలు, వీడియోలు వైరల్ అవుతుంటాయి. ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్ షేర్ చేసిన భారత మహిళా క్రికెటర్ ఫొటో చూశాక చాలామంది అభిప్రాయం మారినట్టు కనిపిస్తోంది. ఆమె మరెవ్వరో కాదండోయ్.. అండర్ 19 టీ 20 వరల్డ్ 2025 విన్నింగ్ కెప్టెన్ నికీ ప్రసాద్. ఆమె ఫిట్ నెస్ చూసి అంతా ఆశ్చర్యపోవడం విశేషం. అభిమానుల దృష్టిని మహిళా క్రికెట్ల వైపు గట్టిగా తిప్పేసింది.

**మహిళలు కూడా జిమ్లో రాకింగ్ లుక్ ఇవ్వగలరు**

కేవలం వర్కౌట్ ఫొటో మాత్రమే అయినా.. దాంట్లో కనిపించిన ఆమె శరీర స్థైర్యం, టోనింగ్, కండరాల డెఫినిషన్ చూస్తే.. ఇదేంటి లెవల్.. అనిపించేలా ఉంది. ఇప్పటివరకు పురుష క్రికెటర్లకు మాత్రమే ఫిట్ నెస్ ఐకాన్లుగా చూసిన అభిమానులు, నికీ ఫొటో చూసిన తరువాత మహిళా శరీర శక్తి, క్రమశిక్షణ పై పెద్ద చర్చనే మొదలైంది. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో మహిళా క్రికెటర్ల ఫిట్ నెస్ విషయంలో ఎలాంటి తగ్గుదల లేకుండా పురుషుల కంటే తక్కువ ఏమీ లేదని నిరూపిస్తున్నారు. బీసీసీఐ అమలు చేస్తున్న కఠినమైన ఫిట్ నెస్ టెస్టులు, రిహాబ్ ప్రోసెస్ లు, డైట్ ప్లాన్లు, ఇవి మహిళా క్రికెటర్ల పవర్ పెంచడంతో పాటు కీలక పాత్ర పోషిస్తున్నాయి. నికీ ప్రసాద్ ఒకవైపు వరల్డ్ కప్ విజేతగా తన సామర్థ్యాన్ని చూపిస్తుండగా, మరోవైపు తన ఫిట్నెస్తో కొత్త తరం మహిళా క్రికెటర్లకు రోల్ మోడల్గా మారుతోంది. యువత కూడా "మహిళలు కూడా జిమ్లో రాకింగ్ లుక్ ఇవ్వగలరు" అని చెప్పేలా ఈ ఫొటో ప్రభావం చూపుతోంది. మహిళా క్రికెట్కు పెరుగుతున్న గుర్తింపు, సోషల్ మీడియాలో పెరిగిన ఆదరణతో ఈ వైరల్ నికీ ఫొటో మరింత వేగం పుంజుకున్నాయి. ఆమె ఫిట్నెస్ డిసిప్లిన్ రాబోయే సంవత్సరాల్లో మహిళా క్రికెట్ను ఇంకో స్థాయికి తీసుకెళ్లే ఆశలు పెంచుతోంది.

**ఫిట్ నెస్ తో ఆశ్చర్యపరిచిన నికి ప్రసాద్**

యు-19 టీ20 వరల్డ్ కప్-2025 విజయ కెప్టెన్ నికీ ప్రసాద్ తన ఫిట్నెస్తో అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఆమె జిమ్లో చేసిన కష్టాన్ని, కసరత్తులను చూసి అభిమానులు, క్రికెట్ ప్రేమికులు ఫిట్ నెస్ విషయంలో మహిళలూ పురుషులకు ఏమాత్రం తగ్గరు అని ప్రశంసిస్తున్నారు. నికీ ప్రసాద్ ఫొటో వైరలవడంతో భారత మహిళా క్రికెటర్ల ఫిట్నెస్, ఫిజికల్ ప్రిపరేషన్పై కొత్త చర్చ మొదలైంది. టీమ్ ఇండియాకు రాబోయే కాలంలో ఆమెలాంటి యంగ్ టాలెంట్ మరింత బలం చేకూర్చనుంది అన్న అభిప్రాయం స్పోర్ట్స్ వర్గాల్లో కనిపిస్తోంది. నికీ తన స్పాట్ చూపిన విశ్వాసాన్ని ప్రతిభలంగా ఇచ్చి.. భారతదేశాన్ని %19 మహిళల %20 ప్రపంచ కప్ కీర్తికి నడిపించింది . హర్మన్ప్రీత్ కౌర్ ప్రేరణతో.. నికీ తన అద్భుతమైన నాయకత్వ లక్షణాలను వివరించింది. గత సంవత్సరం మలేషియాలో జరిగిన ప్రారంభ ఆసియా కప్ నుంచి భారతదేశం ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోలేదు. వ్యక్తిగతంగా మెరుగైన ప్రదర్శనలు ఇవ్వాలని ఆమె ఆశించినప్పటికీ, ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ 2025లో స్టార్-స్టడెడ్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో చోటు సంపాదించుకునేంతగా ఆమె వెలుగులోకి వచ్చింది. ఇక నుంచి ఈ కర్ణాటక క్రికెటర్ ప్రయాణం మరింత కఠినంగా ఉంటుందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు

# మరోసారి పాకిస్తాన్ వర్సెస్ ఇండియా మ్యాచ్



% టీ20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్ షెడ్యూల్, గ్రూపుల గురించి కీలక అప్డేట్ వచ్చేసింది. ఎప్పటినుంచి మ్యాచ్ లు జరుగుతాయి ? ఏ గ్రూప్ లో ఏ జట్టు ఉంది అనే దానిపైన జాతీయ మీడియాలో రకరకాల కథనాలు వస్తున్నాయి. ఈ కథనాల ప్రకారం టీమ్ ఇండియా అలాగే పాకిస్తాన్ మరోసారి ఒకే గ్రూపులో ఉండబోతున్నాయి. ఇండియా, పాకిస్తాన్, నమీబియా, నెదర్లాండ్స్, యూఏఈ ఈ ఐదు జట్లు గ్రూప్ %ా% లో ఉన్నట్లు నేషనల్ మీడియాలో కథనాలు వస్తున్నాయి.

**టీ20 వరల్డ్ కప్ 2026 ఏ గ్రూపులో ఏ జట్టు ఉంటాయంటే?**

గ్రూప్ ఏలో టీమిండియా అలాగే పాకిస్తాన్ లాంటి జట్లు ఉండగా, గ్రూపు బీలో శ్రీలంక, ఆస్ట్రేలియా, జింబాబ్వే, బంగ్లాదేశ్ జట్లు ఉన్నాయి. గ్రూప్ సిలో ఇంగ్లాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, నేపాల్, ఇటలీ లాంటి టీమ్స్ ఉండనున్నాయి. గ్రూప్ డి లో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్, యూఏఈ, కెనడా లాంటి టీమ్స్ ఉండనున్నట్లు కథనాలు వస్తున్నాయి. ఇలా మొత్తం 20 జట్లను 4 గ్రూపులగా విభజించనున్నారట. ఒక్కో గ్రూప్ లో 5 జట్ల చొప్పున ఉంటాయి అన్న మాట.

**టీ20 ప్రపంచ కప్ 2026 గ్రూపులు**

గ్రూప్ 1: టీమిండియా, పాకిస్తాన్, నెదర్లాండ్స్, నమీబియా, యుఎస్ఏ

గ్రూప్ 2: ఇంగ్లాండ్, వెస్టిండీస్ , బంగ్లాదేశ్, నేపాల్, ఇటలీ

గ్రూప్ 3: దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, ఆఫ్ఘనిస్తాన్, యుఎఈ, కెనడా

గ్రూప్ 4: ఆస్ట్రేలియా, శ్రీలంక, జింబాబ్వే, ఒమన్, ఐర్లాండ్

**ఫిబ్రవరి 15వ తేదీన టీమిండియా వర్సెస్ పాకిస్తాన్ మధ్య మ్యాచ్**

టీ20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్ లో భాగంగా మరోసారి పాకిస్తాన్ అలాగే భారత రెండు తలపడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ మ్యాచ్ ఫిబ్రవరి 15వ తేదీన కొలంబో వేదికగా జరగనుంది. ఇండియాలో పాకిస్తాన్ పర్యటించబోదు కాబట్టి, కొలంబో వేదికగా ఈ మ్యాచ్ జరిగే ఛాన్స్ ఉంది. ఇక టీమిండియా, పాకిస్తాన్ సెమీ ఫైనల్, ఫైనల్స్ కు దూసుకు వెళ్తే కచ్చితంగా కొలంబో వేదికగానే ఈ రెండు మ్యాచ్ లు జరుగుతాయి. పాకిస్తాన్ సెమీస్, ఫైనల్ కు వెళ్లకపోతే అహ్మదాబాద్ లో ఫైనల్, సెమీ ఫైనల్ ముంబై వాంఖడే స్టేడియంలో ఉంటుంది. ఇక టీ20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్ ఫిబ్రవరి 7వ తేదీన ప్రారంభం కానుంది. మార్చి 8వ తేదీన ఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఫైనల్ మ్యాచ్ కు అహ్మదాబాద్ వేదిక కానుంది. పాకిస్తాన్ ఫైనల్ కు వస్తే మాత్రం కొలంబోలో మ్యాచ్ ఉంటుంది. ముంబై, ఢిల్లీ, చెన్నై, కొల్కతా, అహ్మదాబాద్, కొలంబో వేదికలుగా టీ20 వరల్డ్ కప్ లీగ్ దశ మ్యాచ్ లు జరిగే ఛాన్సు ఉంది.

# "మోహన రాగ" మ్యూజిక్ లేబుల్ ప్రారంభం




రాకింగ్ స్టార్ మంచు మనోజ్ తన కొత్త మ్యూజిక్ లేబుల్ "మోహన రాగ" ప్రారంభించారు. లోకల్ హార్ట్స్, గ్లోబల్ బీట్ అనే క్యాప్షన్ తో మన సంగీతాన్ని వరల్డ్ వైడ్ రీచ్ చేసేందుకు మోహన రాగ మ్యూజిక్ లేబుల్ తో తనదైన ప్రయత్నం చేయబోతున్నారు మంచు మనోజ్. ఈ రోజు సోషల్ మీడియా ద్వారా మంచు మనోజ్ ఈ ప్రకటన చేశారు. సంగీతం మీద తనకున్న ప్రేమే మోహన రాగ మ్యూజిక్ లేబుల్ స్థాపించేలా స్ఫూర్తినిచ్చిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఫ్రెష్ సౌండ్స్, బోల్డ్ టాలెంట్, ఫియర్ లెస్ క్రియేటివిటీ తమ మ్యూజిక్ లేబుల్ ద్వారా సంగీత ప్రపంచానికి పరిచయం చేస్తామని మంచు మనోజ్ తెలిపారు. ఈ సందర్భంగా మంచు మనోజ్ ను అభినందిస్తూ సోషల్ మీడియాలో ఆయన అభిమానులు, నెటిజన్స్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# పైరసీ వల్ల చిన్న నిర్మాతలు నష్టపోతున్నారు

నిర్మాతగా, డిస్ట్రిబ్యూటర్ గా సక్సెస్ ఫుల్ మూవీస్ చేస్తున్నారు బన్నీ వాస్. ఆయన తాజాగా "రాజు వెడ్స్ రాంబాయి" సినిమాను డిస్ట్రిబ్యూట్ చేసి విజయాన్ని దక్కించుకున్నారు. ఈ సందర్భంగా టికెట్ రేట్స్ పెంపు, పైరసీపై ఆయన మాట్లాడారు. ఐ బొమ్మ రవిని కొందరు ప్రేక్షకులు సపోర్ట్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ లు చేస్తున్న విషయంపై బన్నీ వాస్ స్పందించారు. ఆయన మాట్లాడుతూ - పైరసీ తప్పు. అలాంటి తప్పును తమకు లాభం కలిగిందని సమర్థించడం ఎంతవరకు కరెక్ట్. ఏడాదిలో పదో పదిహేనే సినిమాలకే టికెట్ రేట్స్ పెంచుతున్నారు. కానీ ఆ సినిమాలకే కాకుండా మిగతా అన్ని చిత్రాలు పైరసీకి గురవుతున్నాయి. ఆస్తులు అమ్మి సినిమాలు చేస్తున్న ఎంతోమంది చిన్న నిర్మాతలు నష్టపోతున్నారు. పైకి నిర్మాతలు బాగానే కనిపిస్తున్నా, వెనక వారికి బాధలెన్నో ఉంటాయి. అన్నారు.



# రమణ గోగుల మ్యూజిక్ జాతర



విశ్వ వేదికలపై తెలుగు పాటల జెండాను ఎగరేసేందుకు, ఏళ్ల నాటి మన స్మృతులను మళ్ళీ మీటేందుకు సిద్ధమయ్యారు రమణ గోగుల మెల్‌బోర్న్. మామా క్రియేటివ్ స్పేస్, టాప్ నాచ్ ఎంటర్‌టైన్‌మెంట్ ఆస్ట్రేలియా "ఇన్ కాన్వర్సేషన్స్ విత్ ది ట్రావెలింగ్ సోల్జర్ – రమణ గోగుల ఆస్ట్రేలియా టూర్ ఫిబ్రవరి 2026" పేరిట ఒక భారీ సంగీత యాత్రను ప్రకటించాయి. హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో జరిగిన మీడియా సమావేశంలో రమణ గోగులతో పాటు, ఎక్సెల్ గ్లోబల్ సర్వీసెస్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రామ్ కట్టాల, మెల్‌బోర్న్ మామా క్రియేటివ్ స్పేస్ వ్యవస్థాపకుడు సతీష్ వర్మ.. ఈ వరల్డ్ టూర్ వివరాలను వెల్లడించారు. రమణ గోగుల తన సంగీత ప్రస్థానంలో తొలిసారిగా పూర్తి స్థాయి గ్లోబల్ కాన్సర్ట్ టూర్ చేపడుతుండటం తెలుగు సంగీత చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుందని వారు అభిప్రాయ పడ్డారు. ఈ టూర్ కేవలం సంగీత కచేరీలకు మాత్రమే పరిమితం కాదు. రమణ గోగుల ఐకానిక్ పాటలు, వాటి వెనుక ఉన్న జ్ఞాపకాలు, తెర వెనక ఉన్న కథలతో కూడిన ఒక భావోద్వేగభరితమైన అన్వేషణ అని వారు తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా మెల్‌బోర్న్ మామా క్రియేటివ్ స్పేస్ ఒక వినూత్నమైన 'డాక్యు-మ్యూజికల్ సిరీస్'ను రూపొందిస్తోంది.

# హార్రర్ త్రిల్లర్ విచిత్ర

రవి శ్రేయ తివారి హీరో హీరోయిన్‌గా సిస్ ఫిలిమ్స్ బ్యానర్ పై సైఫుద్దీన్ మాలిక్ నిర్మాణ దర్శకత్వం లో విడుదలకు సిద్ధంగాఉన్న చిత్రం 'విచిత్ర' పేక్షకుల హృదయాలను హత్తుకునే అద్భుతమైన ఫ్యామిలీ ఎంటర్టైనర్ "విచిత్ర" సెన్సర్ పనులు పూర్తి చేసుకొని ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమైంది.

ఈ సందర్భంగా ఈ చిత్రం దర్శక నిర్మాత సైఫుద్దీన్ మాలిక్ మాట్లాడుతూ...ఈ సినిమాలోని హీరోగా రవి, హీరోయిన్ శ్రేయ తివారి, జ్యోతి అపూర్వ, 'బేబీ' శ్రీ హర్షిణి యసిక, రవి ప్రకాష్, సూర్య, ఛత్రపతికి శేఖర్, మీనా వాసన్ ముఖ్య పాత్రలుగా నటించారు "విచిత్ర" ఒక ఆత్మీయమైన అమ్మ సెంటిమెంట్ నేపథ్యంతో రూపొందిన సినిమా. ప్రతి కుటుంబం తల్లి ప్రేమ, త్యాగం, బంధం గురించి ఆలోచించేలా చేసే హృదయాన్ని తాకే కథ ఇది. ఈ చిత్రాన్ని కుటుంబంతో కలిసి సంతోషంగా ఎంజాయ్ చేస్తూ చూసే ఫ్యామిలీ డ్రామాగా "విచిత్ర" నిలుస్తుందనే నమ్మకంతో మా టీమ్ పనిచేసింది. కథ విషయానికి వస్తే అమ్మ ప్రేమను, భావోద్వేగాన్ని, కుటుంబ విలువలను కొత్త దృక్కోణంలో చూపించబోతున్నము.



# అఖండ 2: తాండవం అద్భుతంగా వచ్చింది



గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్ లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2: తాండవం'. రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఎస్ థమన్ సంగీతం అందించారు. టీజర్ సాంగ్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. ఈరోజు మేకర్స్ కర్నాటకలో జరిగిన భారీ ఈవెంట్ లో ట్రైలర్ లాంచ్ చేశారు. కన్నడ సూపర్ స్టార్ డాక్టర్ శివరాజ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ట్రైలర్ ని లాంచ్ చేశారు.

నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ.. కన్నడ ప్రజలకు నమస్కారం. వర్షానికి లెక్కచేయకుండా గట్టులను దాటి పడి లేచే ఇక్కడికి విచ్చేసిన తమ్ముడు శివన్న, అలాగే నా అభిమానులందరికీ నా హృదయపూర్వక కళాభివందనాలు తెలియజేసుకుంటున్నాను. నాకు ధన్యమైన జన్మనిచ్చి మీ అందరిని గుండెల్లో నిలిపిన కారణజన్ముడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ మా నాన్నగారు శ్రీ నందమూరి తారక రామారావు గారికి నమస్కరిస్తున్నాను. మా నాన్నగారు ఇటు కన్నడకు రాజ్ కుమార్ గారు.. వాళ్లు చేయని పాత్ర లేదు. శివరాజ్ కుమార్ గారి వారసత్వాన్ని ముందుకు తీసుకెళుతున్న శివన్నకు ఆశీర్వాదం అందిస్తున్నాను. ఉదయం వర్ష సూచన లేదు. మేము హోటల్ నుంచి వచ్చేటప్పటికి కుంభవృష్టి కురిసింది. మళ్లీ వేదికపైకి వచ్చేసరికి వర్షం లేదు. ఇదంతా ప్రకృతి శివుని ఆజ్ఞ. అఖండ కేవలం తెలుగు సినిమా కాదు కన్నడ సినిమా కాదు ఇది పాన్ ఇండియా సినిమా. కరోనాలో అందరూ భయపడుతున్న సమయంలో మొట్టమొదటి భారతీయ చిత్రంగా ఆ సమయంలో అఖండ చిత్రాన్ని విడుదల చేశాం. ఆ తర్వాత మిగతా సినిమాలన్నీ రిలీజ్ అయ్యాయి. ఆ సినిమాలో పిల్లలు ప్రకృతి ధర్మం జోలికి వస్తే భగవంతుడు మనుషులకి ఆవహిస్తాడు చూపించడం జరిగింది. యువత మీరందరూ మంచిదారిలో నడవడానికి నా ప్రతి సినిమాలో ఏదో ఒక సందేశం ఉంటుంది. ఈ సినిమా ఎంత అద్భుతంగా ఉండబోతుందో మీరు చూస్తారు. బోయపాటి గారితో నాకు ఇది నాలుగో సినిమా. అఖండ తాండవం సినిమాలో ఉన్న ప్రతి ఒక్కరు ఆ పాత్రల్లో జీవించారు. నేను ఏ పాత్ర చేసినా కూడా ఆ పాత్ర నన్ను ఆవహిస్తుంది. ధర్మం కోసం జీవించాలి సత్యం కోసం పోరాడాలి అన్యాయం ముందు తలవంచకూడదు అని మన సనాతన హైందవ ధర్మం చెప్పింది. ఈ సినిమాలో సనాతన ధర్మం పరాక్రమం చూస్తారు. నిర్మాత గోపి గారు ఎక్కడ రాజీ పడకుండా సినిమాని నిర్మించారు. ఆయనకు నా అభినందనలు తెలియజేస్తున్నాను. తమన్ థియేటర్లో బాక్సులు పేలిపోయే మ్యూజిక్ ఇచ్చారు. ఆయనకి శివుడు పూనాడు. ఈ సినిమా సక్సెస్ మీట్ ని మళ్ళీ ఇక్కడే జరుపుతాం. ఇక్కడ స్థానిక ఎమ్మెల్యే సుధాకర్ రెడ్డి గారికి నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అలాగే పోలీస్ శాఖ కి నా కృతజ్ఞతలు. సినిమా చాలా అద్భుతంగా ఉంది. హిట్ కొడుతున్నాం' అని చెప్తున్నా. మీ అందరి అభిరుచులు నాకు తెలుసు. ఇలాంటి మరెన్నో మంచి సినిమాలు ఇవ్వాలని ప్రోత్సహిస్తున్న కళాభిమానులందరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

# వెంకన్న క్యారెక్టర్‌కు ప్రేక్షకులు బాగా కనెక్ట్ అవుతున్నారు - చైతన్య జొన్నలగడ్డ



అఖిల్ రాజ్, తేజస్విని జంటగా నటించిన "రాజు వెడ్స్ రాంబాయి" సినిమా ప్రేక్షకుల ముందుకొచ్చి ఘన విజయాన్ని దక్కించుకుంది. హార్ట్ టచింగ్ లవ్ స్టోరీ అంటూ ప్రేక్షకులు, క్రిటిక్స్ ఈ సినిమాకు ప్రశంసలు అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని డా.నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాముఖి సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్ పై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మించారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహించారు. వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొచ్చారు. "రాజు వెడ్స్ రాంబాయి" సినిమా రెండు తెలుగు రాష్ట్రాల్లో మంచి ఓపెనింగ్స్ తో బాక్సాఫీస్ జర్నీ మొదలుపెట్టింది. "రాజు వెడ్స్ రాంబాయి" సినిమాలో వెంకన్న పాత్రలో నటించి ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నారు నటుడు చైతన్య జొన్నలగడ్డ. ఈ సినిమా విజయంతో పాటు తన క్యారెక్టర్ కు వస్తున్న రెస్పాన్స్ గురించి ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మాట్లాడారు చైతన్య జొన్నలగడ్డ.

– "రాజు వెడ్స్ రాంబాయి" సినిమాకు వస్తున్న రెస్పాన్స్ మేము ఊహించిందే. ఈ మూవీ ప్రేక్షకుల ఆదరణ పొందుతుందని నమ్మకంతో ఉన్నాం. నేను చేసిన వెంకన్న క్యారెక్టర్ కు ఆడియెన్స్ బాగా కనెక్ట్ అవుతున్నారు. నాకు చాలా ఫోన్ కాల్స్ వస్తున్నాయి. సోషల్ మీడియాలో నాకు అక్కౌంట్ లేదు. ఇప్పుడు క్రియేట్ చేసుకోవాల్సివచ్చింది. నేను గతంలో బబుల్ గమ్, హిట్ 3 మూవీస్ చేశాను. ఆ సినిమాల్లో నేను ఉన్నానని కూడా ఎవరికీ తెలియదు. వెంకన్న క్యారెక్టర్ తో మాత్రం అందరిలో గుర్తింపు తెచ్చుకున్నా. ఈ వెంకన్న క్యారెక్టర్ కోసం మేకోవర్ పరంగా ప్రత్యేకంగా సిద్ధమయ్యాను. సెపరేట్ గా కాస్ట్యూమ్స్ సెలెక్షన్ చేసుకున్నాం. గడ్డం పెంచి, నెత్తికి ఆయిల్ తో చూడగానే భయపెట్టేలా ఆ పాత్రను మార్చాం. ఈ విషయంలో దర్శకుడు నేను డిస్కస్ చేసుకున్నాం.

– పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో నేను లీడ్ రోల్ లో ఒక సినిమా చేయాల్సింది. అప్పుడు ఈ వెంకన్న పాత్ర నా దగ్గరకు వచ్చింది. ఈ పాత్ర కోసం చాలా కష్టపడాల్సిఉంటుంది. మరోవైపు నా సినిమాకు వర్క్ జరుగుతోంది. ఈ టైమ్ లో నేను వెంకన్న పాత్రను చేయగలనా అని చెప్పి నిర్మాత రాహుల్ కు నో చెప్పాను. కానీ ఈటీవీ విన్, దర్శకుడు సాయిలు మీరే కావాలని అడుగుతున్నారని రాహుల్ పట్టుపట్టడంతో ఓకే చెప్పా. నేను ఏ సినిమా చేసినా వెనక ఒక తెలిసిన ప్రొడక్షన్ లేదా వ్యక్తి ఉండాలని డిసైడ్ అయ్యా. ఎందుకంటే గతంలో నేను చేసిన మూవీ ఒకటి రిలీజ్ కు కూడా రాలేదు. ఈటీవీ విన్, వంశీ నందిపాటి, బన్నీవాస్, వేణు ఊడుగుల..ఇలా వీళ్లంతా ఉన్నారు కాబట్టి ధైర్యంగా ఈ మూవీకి అంగీకరించా.

# 'దాషమకాన్' టైటిల్ ప్రోమో



వైవిధ్యమైన సినిమాలో ఆకట్టుకుంటోన్న యంగ్ హీరో హరీష్ కళ్యాణ్ కథానాయకుడుగా నటిస్తోన్న లేటెస్ట్ మూవీ 'దాషమకాన్'. ఐడీఏఏ ప్రొడక్షన్స్, థింక్ స్టూడియోస్ బ్యానర్స్‌పై ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను వినీత్ వరప్రసాద్ స్వీయ దర్శక నిర్మాణంలో రూపొందిస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో రాబోతున్న ఈ సినిమా టైటిల్ ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు.

టైటిల్ ప్రోమోను గమనిస్తే.. ఊర్లో పేరు మోసిన రౌడీకి చెందిన కిరాయి మనుషులు హీరోని వెతుక్కుంటూ..ఎలాగైనా చంపాలని ఆయుధాలతో వెంబడిస్తుంటారు. హీరో బాత్రూమ్‌లోకి వెళతాడు. వాళ్లు కూడా ఫాలో అవుతూ వెళతారు. హీరో బాత్రూమ్‌లో ఒకడ్ని వేసేసి తాపీగా బయటకు నడుచుకుని వస్తాడు. హీరో చంపాలనుకున్న విలన్ మనుషులు బిక్క చచ్చిపోతారు. ఈ సీన్స్‌తో టైటిల్ ప్రోమో ఇంట్రెస్టింగ్‌గా ఉంది. హరీష్ కళ్యాణ్ ఇప్పటి వరకు చేసిన పాత్రలకు పూర్తి భిన్నమైన రోల్ ఇది. పక్కా మాస్ యాక్షన్ మూవీగా కనిపిస్తోంది. టైటిల్ ప్రోమోలో చేతిలో చురకత్తి తిప్పుతాడు హీరో. అది చేతిలో పాటలు పాడే మైక్‌లా మారిపోతుంది. అంటే ఈ సినిమాలో హీరో పాత్రలో రెండు షేడ్స్ ఉంటాయనేది తెలుస్తోంది. ఓ షేడ్‌లో పాటలు పాడితే.. మరో షేడ్‌లో మాస్ అవతార్‌లో యాక్షన్‌తో దుమ్మురేపుతుంటాడు. మరి ఈ రెండు షేడ్స్ వెనుకున్న అసలు కథ తెలుసుకోవాలనే ఆసక్తి అందరిలోనూ కలుగుతోంది. హరీష్ కళ్యాణ్ సరసన ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తోన్న ఈ సినిమాలో సత్యరాజ్,సునీల్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. బ్రిట్టో మైకేల్ సంగీతాన్నిఅందిస్తుండగా కార్తీక్ అశోకన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. జి.మదన్ ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు.

# 'ఛాంపియన్' చంద్రకళ



యంగ్ హీరో రోషన్ పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా'ఛాంపియన్'తో అలరించబోతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. కథల ఎంపికలో, ప్రతిసారీ బ్లాక్‌బస్టర్‌లను అందించడంలో స్వప్న సినిమాస్ వెరీ స్పెషల్. ఫస్ట్-లుక్ పోస్టర్లు, టీజర్‌తో సంచలనం సృష్టించిన తర్వాత, మేకర్స్ ఇప్పుడు క్యారెక్టర్ బేస్డ్ గ్లింప్స్ ద్వారా సినిమా ప్రపంచాన్ని పరిచయం చేస్తున్నారు. టీజర్ ప్రేక్షకులను మైఖేల్ సి విలియమ్స్ వరల్డ్ ని పరిచయం చేయగా, ఫస్ట్ సింగిల్- గిర గిర గింగిరాగిరే ప్రోమో అనస్వర రాజన్ పోషించిన చంద్రకళని అద్భుతంగా ప్రజెంట్ చేసింది. గ్లింప్స్‌లో చంద్రకళని ఓ ధైర్యసాహసాలున్న పల్లెటూరి అమ్మాయిగా పరిచయం చేశారు. తన చుట్టూ ఉన్న చిన్న ప్రపంచం కంటే పెద్ద కలలు కంటూ, మంచి నాటక కళాకారిణిగా ఎదిగి, ఒక రోజు తనకంటూ స్వంత నాటక బృందాన్ని స్థాపించాలనే ఆశతో ముందుకు సాగే అమ్మాయి చంద్రకళ.

# "త్రీ రోజెస్" సీజన్ 1ను మించిన ఎంటర్ టైన్ మెంట్ సీజన్ 2లో



ఈషా రెబ్బా, సత్య, హర్ష చెముడు, ప్రిన్స్ సిసిల్, హేమ, సత్యం రాజేశ్, కుషిత కల్లపు ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ "త్రీ రోజెస్". ఆహా ఓటీటీలో సూపర్ హిట్టయిన ఈ సిరీస్ సీజన్ 2 డిసెంబర్ 12వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. ఈ సిరీస్ ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి షో రన్నర్ గా వ్యవహరిస్తున్నారు. రవి నంబూరి, సందీప్ బొల్ల రచన చేయగా..కిరణ్ కె కరవల్ల దర్శకత్వం వహించారు. ఈ రోజు హైదరాబాద్ లో జరిగిన ఈవెంట్ లో "త్రీ రోజెస్" సీజన్ 2 టీజర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ మాట్లాడుతూ – "త్రీ రోజెస్" కాన్సెప్ట్ తో ఎన్ని సిరీస్ లు అయినా చేయొచ్చు. అలాంటి యూనిక్ కాన్సెప్ట్ మారుతి గారు ఇచ్చారు. ఆయన రాజా సాబ్ సాంగ్ రిలీజ్ పనుల్లో ఉండి రాలేకపోయారు. టాక్సీవాలా మూవీ చేశాక ఓటీటీలో ఏదైనా కంటెంట్ ప్రొడ్యూస్ చేసేందుకు కావాల్సినంత కాన్ఫిడెన్స్ ఇచ్చింది "త్రీ రోజెస్". సీజన్ 1ను మించిన ఎంటర్ టైన్ మెంట్ ఈ సీజన్ 2 లో చూస్తారు. ఫస్ట్ సీజన్ రవి నంబూరి డైరెక్ట్ చేశాడు. ఇప్పుడు తను మా చెన్నై లవ్ స్టోరీ మూవీ రూపొందిస్తున్నాడు. ఆయన సజెషన్ మీదే కిరణ్ ను డైరెక్టర్ గా , సందీప్ ను రైటర్ గా తీసుకున్నాం. ఈ సిరీస్ లో డిఫరెంట్ క్యారెక్టర్స్ ను సందీప్ క్రియేట్ చేశాడు. డైరెక్టర్ గా కిరణ్ క్రియేటివిటీలో "త్రీ రోజెస్" సీజన్ 2 10శాతం మాత్రమే. తన ప్రతిభను ఫ్యూచర్ లో చూస్తారు. ఈషా మన తెలుగు హీరోయిన్స్ లో ఓజీ అనుకోవచ్చు. రాశీ సింగ్ తెలుగు నేర్చుకుని నటిస్తోంది. కుషిత టాలెంట్ ఉన్న తెలుగు అమ్మాయి. నా సినిమాల్లో తెలుగు అమ్మాయిలను ఎంకరేజ్ చేస్తూ వెళ్తున్నాను.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, **TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**